



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 3 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 23 సెప్టెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




స్వదేశీ ఉత్పత్తులే కొనాలి..

## విక్రయించాలి


- జీఎస్టీ సంస్కరణలపై దేశ ప్రజలను ప్రధాని మోదీ లేఖ
- దేశవ్యాప్తంగా 'జీఎస్టీ పొదుపు ఉత్సవం' మొదలైంది
- "తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు ప్రజల్లో పొదుపును పెంచుతాయి
- రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, ఎంఎస్ఎంఈ తదితర అన్ని వర్గాలకు నేరుగా లబ్ధి చేకూరుతుంది.
- ఈశాన్య రాష్ట్రాలపై కాంగ్రెస్ నిర్లక్ష్యం: మోదీ
- ప్రతి అభివృద్ధి పనినీ గాలికి వదిలేయడం కాంగ్రెస్‌కు అలవాటు

6

నెలకోసారి

# పొలంబాట

త్వరలో తాను కూడా కొన్ని కార్యక్రమాలు రూపొందించుకుని రైతుల్ని కలుస్తా



- ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి సూచన
- వచ్చే నెల నుంచే కార్యాచరణ అమలు
- రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలి
- ఉపగ్రహ ఆధారిత భూసార పరీక్ష చేసి ఉచిత సూక్ష్మపోషకాలిస్తాం
- త్వరలో నేనూ అన్నదాతల్ని కలుస్తా : శాసనసభలో చంద్రబాబు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ప్రతి శాసనసభ్యుడు వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని.. అక్టోబరు నుంచి కనీసం నెలకో రోజు పొలాలకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. పొలాల్లో రైతులతో మాట్లాడటంతో పాటు వారి సమస్యలు వినాలని.. పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. త్వరలో తాను కూడా కొన్ని కార్యక్రమాలు రూపొందించుకుని రైతుల్ని కలుస్తానని పేర్కొన్నారు. శాసనసభలో సోమవారం 'వ్యవసాయం'పై లఘు చర్చలో భాగంగా అనుబంధ శాఖలపై ఆయన ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, రైతు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ప్రతి ఎమ్మెల్యే అన్నదాతలను కలిసి వివరించాలి' అని సూచించారు. 'అన్నదాతా సుఖీభవ–పీఎం కిసాన్ కింద ఏడాదికి రూ.20,000 ఇస్తున్నాం. తొలివిడతగా రూ.7,000 జమ చేశాం. మిగిలిన మొత్తాన్ని విడతల వారీగా ఇస్తాం. ఉపగ్రహ ఆధారిత భూసార పరీక్షలు చేసి.. ఉచితంగా సూక్ష్మపోషకాలు - మిగతా2లో

## రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ సంబరాలు

- సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యాచరణ ప్రకటించిన సీఎం
- దసరా నుంచి దీపావళి వరకు 4 వారాలు.. 65 సమావేశాలు

2

ఏఐతో ప్రజా సమస్యల

# పరిష్కారం



- రెండేళ్లలో ఏపీ బ్రాండ్ క్వాంటమ్ కంప్యూటర్
- క్వాంటమ్ వ్యాలీగా రాష్ట్రం
- టెక్నాలజీ అంటే నాకెంతో ఇష్టం
- సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో
- నాతో పోటీ పడే సీఎం దేశంలో లేరు
- ఈ మాట ఎస్ఎం కృష్ణ కూడా చెప్పేవారు
- క్వాంటమ్ వ్యాలీతో ఏపీకి పేరొస్తుంది
- సెమీ కండక్టర్స్‌లోకీ అడుగుపెడుతున్నాం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రెండేళ్లలో రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటర్‌ను తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతం ప్రపంచంలో ఆరేడు దేశాలు మాత్రమే క్వాంటమ్ కంప్యూటింగ్‌లో ఉన్నాయని అన్నారు. భవిష్యత్తులో క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఐటీ, సమాచార శాఖ విశాఖపట్నంలోని - మిగతా2లో



రష్యా 'ఎస్-400'..

## వచ్చే ఏడాదికి డెలివరీ పూర్తి!

- "భారత్‌కు అయిదు ఎస్-400 ట్రయంఫ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను సరఫరా చేసే ఒప్పందాన్ని రష్యా 2026లో పూర్తి
- ఈ సంఖ్యపై భారత్ స్పష్టత ఇవ్వాల్సి ఉంది
- రష్యా నుంచి ఎస్-400 కొనుగోలుపై అగ్రరాజ్యం నుంచి ఒత్తిడి ఎదురైనా భారత్ వెనకడుగేయలేదు.
- రక్షణ వర్గాలను ఉటంకిస్తూ రష్యన్ మీడియాలో ఈమేరకు కథనం

6

## వస్త్రం.. వ్యర్థం కారాదు



6

- దేశంలో ఏటా 7,800 కిలో టన్నుల వ్యర్థాలు
- భారతీయుల తలసరి వస్త్ర వ్యర్థాలు 5 కిలోలు
- రీసైక్లింగ్, పునర్వినియోగం వాటా చాలా తక్కువ
- వృథా అరికడితేనే కాలుష్య నియంత్రణ సాధ్యం

## జీఎస్టీలో కొత్త సంస్కరణలు విప్లవాత్మక అడుగు



- సాధారణ ప్రజలకు మేలు
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్
- జీఎస్టీ సంస్కరణలు సరళమైన పారదర్శకమైన పన్ను వ్యవస్థ దిశగా వేసిన విప్లవాత్మక అడుగు
- వస్తువులు, సేవలను ప్రతి పౌరుడికి మరింత సరళంగా సరసమైనదిగా మార్చడానికి ఈ చర్యలు దోహదపడతాయి

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

దేశంలో జీఎస్టీ (వస్తు సేవల పన్ను) కొత్త శ్లాబులు సోమవారం నుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు. జీఎస్టీ సంస్కరణలు సరళమైన, పారదర్శకమైన పన్ను వ్యవస్థ దిశగా వేసిన విప్లవాత్మక అడుగుగా అభివర్ణించారు. దీనివల్ల సాధారణ ప్రజలకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్'లోని తన ఖాతాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోస్టు చేశారు. 'జీఎస్టీ సంస్కరణలు సరళమైన పారదర్శకమైన పన్ను వ్యవస్థ దిశగా వేసిన విప్లవాత్మక అడుగు. వస్తువులు, సేవలను ప్రతి పౌరుడికి మరింత సరళంగా సరసమైనదిగా మార్చడానికి ఈ చర్యలు దోహదపడతాయి. ప్రాథమికంగా కొన్ని ఫిర్యాదుల నిర్వహణలో లోపాలు ఉండవచ్చు. కానీ ఇది ఒక ప్రక్రియ. దీని ప్రయోజనాలు తుది వినియోగదారులకు చేరుకుంటాయని ఆశిస్తున్నాను. ఇది కచ్చితంగా ఆర్థిక వ్యవస్థలో వినియోగానికి.. మరింత పెట్టుబడులకు అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది' అంటూ పేర్కొన్నారు.

## పీసీబీని అడ్డుపెట్టుకుని లబ్ధి పొందాలనుకునే వారితో జాగ్రత్త



- సంస్థపై సమగ్ర వివరాలతో నివేదిక ఇవ్వండి
- అటవీశాఖ ముఖ్య కార్యదర్శికి పవన్ కల్యాణ్ ఆదేశం
- గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలే జరిగాయని గుర్తు చేశారు

# నెలకోసారి పొలంబాట

-మొదటిపేజీ తరువాయి

అందిస్తాం. తద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గిస్తాం. రైతు బజార్లలో సహజసేద్యం స్టాల్స్ ఏర్పాటు చేస్తాం. మొబైల్ రైతుబజార్లకు ప్రాధాన్యం ఇస్తాం' అని వివరించారు. ఆయన చెప్పిన మరికొన్ని అంశాలివి..

**అవసరమైతే పొలం వద్దకే యూరియా సరఫరా**

పరిమితికి మించి యూరియా వాడకంతో నేల ఆరోగ్యం దెబ్బతింటోంది.

పశువుల మేతకూ యూరియా ఎక్కువ వేస్తున్నారు. దానివల్ల పాలు కలుషితమవుతున్నాయి.

ఆధార్ ద్వారా పైరుకు ఎంత అవసరమో అంతే పొలం వద్ద అందిస్తాం.

యూరియా వాడకం తగ్గిస్తే బస్తాకు రూ.800 వరకు ఇస్తాం.

ధర తగ్గితే పంటలు కొని ఆదుకుంటున్నాం

ఎన్నడూ లేని విధంగా ఉల్లికి హెక్టారుకు రూ.50,000 పరిహారమిస్తున్నాం.

కోకో రైతుకు కిలోకు రూ.50 చొప్పున రూ.12 కోట్ల సాయం అందించాం.

రూ.194 కోట్లతో మామిడి కొనుగోలు చేశాం. కిలోకు రూ.4 చొప్పున రైతుకిచ్చాం.

ధాన్యం రైతులకు వైకాపా ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1,670 కోట్లు చెల్లించాం.

రూ.1.43 కోట్లతో టమాటా కొని రైతుబజార్లలో విక్రయించాం.

రూ.12,857 కోట్లతో ధాన్యం కొనుగోలు చేశాం.

25,187 మందికి రూ.60 కోట్లతో రాయితీపై యంత్రపరికరాలిచ్చాం.

875 కిసాన్ డ్రోన్లు అందించాం.

ఉద్యాన సాగులో 20% వృద్ధికి కార్యాచరణ

ఉద్యాన పంటల సాగులో 20% వృద్ధి లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాం. సూక్ష్మ, తుంపర సేద్యంలో రూ.800 కోట్లు ఖర్చు పెడితే.. రూ.8,000 కోట్ల లాభం వచ్చింది.

కూటమి ప్రభుత్వం వచ్చాక రాయలసీమలో రైతులందరికీ 90% రాయితీపై ఇస్తున్నాం.

ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% రాయితీపై పరికరాలిస్తున్నాం.

రిజిస్టర్ చేసుకుంటే జోన్‌తో సంబంధం లేకుండా విద్యుత్తు రాయితీ

ట్రంప్ దెబ్బకు మన రొయ్య విలవిల్లాడుతోంది.

టారిఫ్ (59.71%) ప్రభావం తీవ్రంగా ఉంది.

రూ.25,000 కోట్ల మార్కెట్‌ను దెబ్బతీసింది.

రిజిస్టర్ చేసుకున్న రైతులందరికీ జోన్‌తో సంబంధం లేకుండా యూనిట్ విద్యుత్తు రూ.1.50కే ఇస్తాం.

ఏడాదికి రూ.1,000 కోట్ల భారం ప్రభుత్వంపై పడుతుంది.

దాణా ధర కిలోకు రూ.6 తగ్గించాం. విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లకూ రాయితీలిస్తున్నాం.

ఆక్వాలో స్థానిక వినియోగం పెంచాలి. సీవీడ్‌ను పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం.

రైతులు సన్న రకాల వరి సాగుపై దృష్టి పెట్టాలి.

ప్రజలు వినియోగించని ధాన్యం ఆల్కహాల్ తయారీకి వెళ్తోంది.

నేను రోజూ ఒక పూట తప్పనిసరిగా చేపలు/రొయ్య తింటున్నా. మీరూ వాటిని తింటే ఎక్కువ ప్రొటీన్ లభిస్తుంది. కోడి మాంసం కంటే వీటిలో ఎక్కువ ప్రొటీన్ ఉంటుంది. దేశం, రాష్ట్రంలో ఆక్వా ఉత్పత్తుల వినియోగం పెంచేలా చర్యలు తీసుకుంటాం. వారంలో ఒకసారి కళాశాలలు, పాఠశాలల్లో ఒకరోజు అందించే ఆలోచన చేస్తున్నాం. నేను తరచూ ఐటీ గురించి మాట్లాడుతున్నానని అందరూ అనుకుంటారు.. కానీ నేను చేసిన పనులన్నీ రైతులకు ఉపయోగపడేవే. నీరు–మీరు, నీరు–చెట్టు, కాంటూరు తవ్వకాలు, నీటిసంరక్షణ పనులు, సాగునీటి సంఘాలు, కాల్వల నిర్మాణంపై ఎంతో శ్రద్ధ పెట్టా. నా రాజకీయ జీవితంలో ఎక్కువ సమయం పెట్టింది వ్యవసాయానికి సంబంధించిన సాగునీటి రంగం పైనే.. వ్యవసాయాన్ని లాభసాటిగా తయారు చేయడమే లక్ష్యంగా అక్టోబరు నుంచి మరిన్ని ప్రణాళికలు అమలు చేస్తాం.

వైకాపా నేతలు నోరుందని ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు.. ఎరువులివ్వడం లేదంటూ బాధ్యత లేకుండా రైతులను రెచ్చగొడుతున్నారు. అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు.

# ఏఐతో ప్రజా సమస్యల పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి

ఓ హోటల్‌లో సోమవారం ప్రారంభించిన రెండు రోజుల 28వ జాతీయ ఈ–గవర్నెన్స్ సదస్సుకు ఆయన హాజరై ప్రసంగించారు. 'సివిల్ సర్వీసెస–డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో ప్రసంగించారు. భారతదేశంలో టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకోవడంలో తనతో పోటీ పడే ముఖ్యమంత్రి ఎవరూ లేరన్నారు. ఇదే మాట మాజీ సీఎం దివంగత ఎస్ఎం కృష్ణ కూడా అనేవారు. "ప్రజలకు సేవలు అందించడంలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ చాలా కీలకమైన పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ శాఖల ద్వారా పౌర సేవలు అందించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాలా బాగా ఉపయోగపడుతుంది. సమాచార సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన పార్టీగా తెలుగుదేశం చరిత్ర పుటల్లో నిలిచిపోతుంది. తొలుత ఈ–సేవ, ఆ తరువాత మీ–సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు సేవలు అందించాం. ఇప్పుడు మన మిత్ర ద్వారా 751 సేవలు వాట్సాప్ ద్వారానేఅందించడానికి ఏర్పాట్లు చేశాం. ప్రధాని మోదీ 'ఆత్మనిర్భర్ భారత్' అంటూ స్వదేశీ తయారీని ప్రోత్సహిస్తున్నారు. దీనిని అన్ని రంగాలకు విస్తరిస్తాం. పెద్దఎత్తున స్వదేశీ బ్రాండ్లు తయారుచేసి ప్రపంచ దేశాలకు అందించాలని పిలుపునిస్తున్నాను. ఏపీ ప్రభుత్వం 'సంజీవని' పేరుతో ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తోంది. దీన్ని మొదట ఏపీలో అమలు చేసి, ఆపై ఇతర రాష్ట్రాలకూ అందిస్తాం. 'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త నినాదం'తో ముందుకు వెళుతున్నాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ల ద్వారా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం ఇస్తాం" అని వెల్లడించారు.

**సంస్కరణలతో భారీ రాబడి: కేంద్ర మంత్రి**

ప్రభుత్వ కార్యాలయాల పనితీరును మార్చడానికి 2022లో ప్రారంభించిన పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (డీఏఆర్‌పీజీ) ద్వారా ఇప్పటి వరకు రూ. 33 వేల కోట్ల ఆదాయం (ఎలక్ట్రానిక్స్ తుక్కు విక్రయం) వచ్చిందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి జితేంద్రసింగ్ చెప్పారు. ఆ ఆదాయం మూడు స్పేస్ మిషన్ల బడ్జెట్‌కు సమానమన్నారు. జాతీయ ఈ–గవర్నెన్స్–2025 సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ–గవర్నెన్స్‌లో ఉత్తమ విధానాలు అనుసరించిన కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయి సంస్థలు, గ్రామ పంచాయతీలు, విద్య, పరిశోధన సంస్థలకు ఆయన అవార్డులు ప్రదానం చేశారు. ఆరు విభాగాల్లో 10 స్వర్ణ, 6 రజత పతకాలు, మూడు జ్యూరీ అవార్డులు అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ.. "ప్రభుత్వ కార్యాలయాల్లో చెత్తను తరలించడం వల్ల ఏడు లక్షల చ.మీ. స్థలం వినియోగంలోకి వచ్చింది. రాత్రిపూట పారిశుధ్య పనులు నిర్వహించడానికి అవుట్ సోర్సింగ్ విధానాన్ని చంద్రబాబే ప్రారంభించారు. 25 ఏళ్లుగా విశాఖతో నాకు అనుబంధం ఉంది. అప్పటికీ ఇప్పటికీ ఎంతో అభివృద్ధి కనిపిస్తోంది. భోగాపురం కేవలం అంతర్జాతీయ విమానాశ్రయంగానే కాకుండా ప్రపంచంలోనే ఉత్తమమైనదిగా ఉండాలని చంద్రబాబు కోరుకుంటున్నారు. శ్రీహరికోటలో అదనపు లాంచ్ ప్యాడ్‌కు ఏర్పాట్లు చేయడం గర్వకారణం"అని చెప్పారు. విశాఖ ఐటీ హబ్‌గా మారడానికి వేగంగా అడుగులు పడుతున్నాయని రాష్ట్ర ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ చెప్పారు. సదస్సులో ఆయన 'ఐటీ హబ్‌గా విశాఖ' అనే అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు.

**ఏఐ, క్వాంటమ్ అద్భుత కాంబినేషన్**

అమెరికాకు సిలికాన్ వ్యాలీలా.. ఏపీకి క్వాంటమ్ వ్యాలీ పేరు తెస్తుంది. క్వాంటమ్ కంప్యూటింగ్‌కు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను అనుసంధానం చేస్తున్నాం. ఇది అపూర్వమైన కాంబినేషన్. రాబోయే పదేళ్లు చాలా కీలకమైన దశ. ఆ తరువాత ప్రపంచమే మారిపోతుంది. త్వరలో సెమీ కండక్టర్ రంగంలోకి కూడా ఏపీ అడుగు పెడుతుంది. దీనికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుంది. ఏపీలో ప్రస్తుతం శ్రీహరికోటలో స్పేస్ సిటీ, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్ పార్క్, విజయవాడలో క్వాంటమ్ వ్యాలీ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం కమ్యూనికేషన్‌లో 5జీ సేవలు అందుతున్నాయి. త్వరలోనే 6జీకి ఆపై 7జీకి కూడా వెళతాం.

## పీసీబీని అడ్డుపెట్టుకుని లబ్ధి పొందాలనుకునే వారితో జాగ్రత్త

అమరావతి

కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ)ని అడ్డుపెట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించేవారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే కాలుష్య నియంత్రణ నిబంధనలు అమలు చేయాలని, అయితే ఆ పేరిట పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయే పరిస్థితి తీసుకురావొద్దని సూచించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలే జరిగాయని గుర్తు చేశారు. పీసీబీ విధులు, బాధ్యతలు తదితర సమగ్ర సమాచారంతో వెంటనే నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఇటీవల కాలుష్య నియంత్రణ మండలి, అధికారులపై ఆరోపణలు చేసిన నేపథ్యంలో.. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సోమవారం అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజలతో సమావేశమయ్యారు. 'పీసీబీ చట్టబద్ధ సంస్థ. దాని నిర్ణయాలు, విధుల నిర్వహణలో ప్రభుత్వ పర్యవేక్షణకు కొన్ని పరిమితులుంటాయి. పీసీబీని ప్రభుత్వం పాక్షికంగానే పర్యవేక్షించగలదు' అని అధికారులు పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన పలు ఆదేశాలిచ్చారు.

**యువత, విద్యార్థులను భాగస్వాములను చేయాలి**

విశాఖలోని ఫార్మా సంస్థల్లో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. దీని కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి.

కాలుష్య నియంత్రణ, పర్యావరణ కార్యక్రమాల్లో యువత, విద్యార్థులను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలి.

పరిశ్రమల నిర్వాహకులను విద్యా రంగంతో అనుసంధానిస్తే కాలుష్య నియంత్రణలో పరిశోధన, అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.

మనకు పెద్దలు అందించిన స్వచ్ఛమైన గాలి, నీరు సహా ఇతర ప్రకృతి వనరులను అంతే స్వచ్ఛంగా భావితరాలకు అందించే లక్ష్యంతో పనిచేయాలి.

గోదావరి పరీవాహక ప్రాంతంలో సైతం నీటిని కొనుక్కొని తాగాల్సి వస్తోంది. అక్కడి నీరు కలుషితమవటానికి ఆక్వా రంగం, పేపర్ మిల్లులే కారణం.

గత ప్రభుత్వంలో ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థల్లో చోటుచేసుకున్న ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. అలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి.

పీసీబీలో మొత్తం ఎంత మంది సిబ్బంది ఉండాలి, ఎంత మంది ఉన్నారు? పీసీబీకి తగిన మౌలిక వసతులున్నాయా? పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ) కింద ఇప్పటి వరకు పీసీబీ ఏయే కార్యక్రమాలు చేపట్టింది? వాటి ఫలితాలేమిటి? జల, వాయు, శబ్ద కాలుష్యాల సమాచారం వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తున్నారా? తదితర వివరాలన్నీ నివేదికలో పొందుపరచాలి.

## జొన్నగిరికి పసిడి సిరి

కరువుసీమలో పసిడికాంతులు విరియనున్నాయి. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతానికి బంగారం శుద్ధి కర్మాగారం రానుంది. ఆస్ట్రేలియాకు చెందిన జియోమైసూర్ కంపెనీ తన భాగస్వాములైన డెక్కన్, త్రివేణి కంపెనీలతో కలిసి జొన్నగిరి, పరిసర గ్రామాల్లో ఇప్పటికే పరీక్షలు పూర్తి చేసింది. రైతుల నుంచి భూముల సేకరణ.. కేంద్రం అనుమతులు.. గ్రామసభ తీర్మానాలు.. కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు.. అన్నీ పూర్తిచేసుకుని ఈ ఏడాది చివరకు కర్మాగారంలో పనులు మొదలుపెట్టేందుకు జియోమైసూర్ సిద్ధమవుతోంది. హంద్రీనీవా నుంచి నీరు తీసుకునేందుకు అనుమతులు ఇవ్వడం ద్వారా ఇక్కడ పరిశ్రమ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన ప్రోత్సాహం అందిస్తోంది. రూ.200 కోట్లతో ఏర్పాటయ్యే ఈ కర్మాగారంలో 550మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభించనుంది.

**మూడు దశాబ్దాల కిందటే..**

జొన్నగిరి ప్రాంతంలో మూడు దశాబ్దాల క్రితమే కేంద్ర ప్రభుత్వం పసిడి అన్వేషణ మొదలుపెట్టింది. ఇందుకోసం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎసఐ) జొన్నగిరి, పగడిరాయి గ్రామాల్లో పరిశోధనలు చేసింది. ఇక్కడ బంగారు నిక్షేపాలు ఉన్నట్లు తేల్చింది. అయితే వాటి వెలికితీతకు చాలా ఖర్చవుతుందని తేలడంతో ఆ ఆలోచనను విరమించుకుంది. ఆతర్వాత 2005లో జియోమైసూర్ రంగంలోకి దిగింది. ఇక్కడ పసిడి పరిశోధనల కోసం అనుమతులు పొందింది. దొన ప్రాంతంలో తవ్వకాలు చేసి పసిడి నిక్షేపాలను అంచనావేసే దిశగా పరిశోధనలు చేసింది. ఈ క్రమంలో జొన్నగిరి, పగడిరాయి, బొల్లబానిపల్లె, ఎర్రగుడి గ్రామాలపరిధిలో సుమారు 1,500 ఎకరాల విస్తీర్ణంలో బంగారు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించింది. ఈ భూములను రైతుల నుంచి లీజుకు తీసుకుంది. ఏడాదికి ఎకరాకు రూ.14 వేలు లీజు చెల్లించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత లీజును రూ.18 వేలకు పెంచింది. ఏడాదికి 750 కిలోల పసిడి ఉత్పత్తి లక్ష్యంగా ఏర్పాటయ్యే ఈ పరిశ్రమకు 2023లోనే కేంద్ర ప్రభుత్వం అనుమతులు లభించాయి. ఈ ఏడాది పనులు ప్రారంభిస్తామని జియోమైసూర్ భాగస్వామ్య కంపెనీ 'డెక్కన్' ముఖ్య ప్రతినిధి ఢిల్లీలో ప్రకటించారు.

**మండలాలుగా విభజన**

లీజులకు తీసుకున్న భూముల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి 20 మీటర్లకు ఒకచోట డ్రిల్లింగ్ జరిపారు. అక్కడ బంగారు గని నాణ్యత, లాభనష్టాలపై జరిపిన పరిశోధన సత్ఫలితాలను ఇచ్చింది. దీంతో పూర్తిస్థాయి గోల్డ్ మైనింగ్, ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు జియోమైసూర్ శ్రీకారం చుట్టింది. రోజుకు వెయ్యి టన్నుల మట్టిని యంత్రాలద్వారా జల్లెడ పట్టనుంది. బంగారు గనిలో 1.5 టన్నుల మట్టి నుంచి ఒక గ్రాము బంగారాన్ని ఉత్పత్తి చేయవచ్చునని అంచనా వేస్తున్నారు. కాగా, జొన్నగిరి, పగడిరాయి, ఎర్రగుడి, బొల్లవానిపల్లె గ్రామాల పరిధిలో లీజుకు తీసుకున్న భూములను ఉత్తర, దక్షణ, తూర్పు, పడమట మండలాలుగా జియోమైసూర్ కంపెనీ విభజించింది. ఇందులో తూర్పు మండలంలో కార్మాగారం ఏర్పాటు పనులు దాదాపు పూర్తయ్యాయి. అమెరికా, చైనా దేశాల నుంచి యంత్రాలను దిగుమతి చేసుకుంది. రాష్ట్రప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చిన వెంటనే కర్మాగారాన్ని ప్రారంభిస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ సంబరాలు

అమరావతి

'సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్' రాబోయే రోజుల్లో ఇది మన ఆర్థిక వ్యవస్థలో ఒక గేమ్ ఛేంజర్ అవుతుందని.. ఈ నిర్ణయం వెనుక సదుద్దేశాన్ని, దీంతో ప్రజలకు ఒరిగే ప్రయోజనాలను వివరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు నిర్వహించబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం అసెంబ్లీలో ప్రకటించారు. 'దసరా నుంచి దీపావళి వరకు కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. 4 వారాల పాటు 65 వేల చిన్న, పెద్ద సమావేశాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించబోతున్నాం' అని తెలిపారు. జీఎస్టీ సంస్కరణ రాబోయే రోజుల్లో మేక్ ఇన్ ఇండియాకు ఎంతో దోహదం చేస్తుంది. మన స్వదేశీ వస్తువులు గ్లోబల్ బ్రాండ్లుగా మారే పరిస్థితి వస్తుంది. విశ్వవిపణిలతో భారత బ్రాండ్లు పోటీ పడతాయి' అని అన్నారు. 'స్వదేశీ సంస్థలు బలోపేతమవుతాయి. స్వయం ఆధారిత ఆర్థిక వ్యవస్థ (సెల్ఫ్ రిలయంట్ ఎకానమీ)కి ఇది ఇంధనమవుతుంది' అని పేర్కొన్నారు. 'ప్రజలు ఏ సంవత్సరమూ దసరా, దీపావళిని ఇంత ఆనందంగా చేసుకుని ఉండరు.. అటు కేంద్రం సూపర్ జీఎస్టీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వ సూపర్–6 ఈ రెండూ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయి' అని వ్యాఖ్యానించారు. 'ఈరోజు తీసుకువచ్చిన సంస్కరణలు భవిష్యత్ తరాలను మార్చబోయేవి. 2047కి భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. దేశంలో రాష్ట్రం నంబర్–1గా నిలవడానికి అన్నీ వర్గాల్లో చైతన్యం తీసుకురావాలి. జీఎస్టీ సంస్కరణలతో కలిగే పొదుపును పెట్టుబడిగా పెట్టి 'ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త' అనే మన నినాదాన్ని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేద్దాం' అని అన్నారు.

**నాలుగు వారాలు.. నాలుగు విభాగాలుగా...**

సూపర్ జీఎస్టీ –సూపర్ సేవింగ్స్' కార్యక్రమాన్ని నాలుగు వారాలు, నాలుగు విభాగాలుగా నిర్వహించబోతున్నాం.

మొదటి వారం: హౌస్ హోల్డ్ సేవింగ్స్ ఎలా పెరిగాయనేదానిపై ఇంటింటికీ జీఎస్టీ సంస్కరణ కరపత్రాలను తీసుకువెళ్లి ప్రజలను చైతన్యం చేయడం.

రెండో వారం: వ్యవసాయ, ఇతర వృత్తుల వారికి ఎలా ప్రయోజనం చేకూరిందో ఆయా వర్గాలవారికి అర్థమయ్యేలా వివరించడం.

మూడో వారం: మానవవనరుల అభివృద్ధి, డిజిటల్ సాధికారత, ఉపాధి అవకాశాలు, డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్‌కు దోహదం చేసేలా జీఎస్టీ సంస్కరణ ఉంది కాబట్టి, వాటిలో అందరినీ భాగస్వాములను చేయడం.

నాలుగో వారం: ఈ సంస్కరణతో అభివృద్ధి, సంపద సృష్టి ఈ రెండూ జరుగుతాయి. దీనివల్ల ప్రతి ఒక్కరికీ లాభం కలుగుతుంది. 2047 వికసిత్ భారత్, స్వర్ణాంధ్రకు దోహదం చేస్తుందని వివరించడం.

**దేశాభివృద్ధిలో ప్రజలంతా నేరుగా భాగస్వాములవ్వండి**

ప్రజలకు నేనిచ్చే సందేశం ఒకటే.. భారతీయ ఉత్పత్తులను కొనడం ద్వారా మన దేశాభివృద్ధిలో నేరుగా భాగస్వాములవుతారు. మీ ఎంపికకు అపారమైన శక్తి ఉంది. మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తిని ఎంచుకోవడం కేవలం ఒక లావాదేవీ మాత్రమే కాదు. అది మన ఉత్పత్తిదారుల ప్రతిభకు వందనం, స్థానిక వ్యాపారవేత్తలకు బలం చేకూర్చడం, మన సమాజ జీవనోపాధికి ఒక హామీ. ప్రతి ఒక్కరూ దేశభక్తితో ఈ నినాదాన్ని ముందుకు తీసుకువెళితే దేశాన్ని బలోపేతం చేయగలం.

**ఈ మూడూ ఇంధనాలు**

ప్రగతిశీల విధానాల ద్వారా పేదలు, మధ్య తరగతి వారి జీవితాలను మార్చడమే మా లక్ష్యం. భారత స్వాతంత్ర్య శత వార్షికోత్సవం నాటికి ఆర్థిక అసమానతలు తగ్గించి, బలమైన సమతుల్యమైన సమాజాన్ని నిర్మించడమే మా ఆకాంక్ష. ఈ లక్ష్యానికి సూపర్ జీఎస్టీ, సూపర్–6, పీ4 కార్యక్రమాలు శక్తిమంతమైన ఇంధనంగా నిలుస్తాయి. ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి.

**ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు..**

ప్రభుత్వ కార్యాలయాల్లో జీఎస్టీ డెస్కులు.
రద్దీ ప్రాంతాల్లో కరపత్రాల పంపిణీ.
ఐవీఆర్ఎస్ కాల్స్.
సామాజిక మాధ్యమాల వినియోగం.
ఇన్‌ఫ్ల్యూయెన్సర్స్ పోటీలు.
ప్రముఖులను ఎంగేజ్ చేసుకుని వారి ద్వారా చెప్పించం.
ఇన్‌ఫ్ల్యూయన్సర్స్‌తో జీఎస్టీ ప్రయోజనాలపై చెప్పించడం.
రీల్స్ సిరీస్‌లు.
సేవింగ్స్ కాలుక్యులేటర్ వెబ్‌సైట్ తేవడం.
సెల్ఫీ కంటెస్ట్.
డిజిటల్ ప్రకటనలు.
రాష్ట్రంలోనీ బీచ్‌లలో ఇసుక కళాఖండాలు.
జీఎస్టీ సైక్లథాన్.
కళాశాలల్లో జీఎస్టీ సెమినార్లు.
పాఠశాలలు, కళాశాలల్లో క్విజ్ పోటీలు.. వాటిలో నెగ్గినవారు సీఎంను కలిసే ఏర్పాటు. ప్రజల సంతోషాన్ని తెలుసుకునేందుకు మంత్రులు/ఎమ్మెల్యేలు, ఇన్‌ఫ్లూయన్సర్స్‌తో పర్యటనలు. ఎలక్ట్రానిక్ మీడియాలో ఇంటర్వ్యూలు ఇవ్వడం, ఎమ్మెల్యేలు, సెలబ్రిటీలతో మాట్లాడించడం. సూపర్ జీఎస్టీ పర్యవేక్షణకు మంత్రుల కమిటీ సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అనిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్‌లతో ప్రత్యేక కమిటీ.

## మండలి ఛైర్మన్‌పై అవిశ్వాసం?

అమరావతి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అతిపెద్ద షాక్ తప్పదా? శాసనమండలి కూటమి హస్తగతం కానుందా? మండలి ఛైర్మన్ పై వేటు తప్పదా? కోర్టులో ప్రతికూల తీర్పు రాబోతుందా? ఛైర్మన్ పై కూటమి అవిశ్వాస తీర్మానం పెట్టనుందా? అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద నష్టం తప్పదా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలిలో స్పష్టమైన బలం ఉంది. అయితే చాలామంది ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటికే రాజీనామా చేసిన వారికి ఆమోదం లభించలేదు. ఛైర్మన్ మోసేన్ రాజు పెండింగ్లో పెట్టారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు.. ఛైర్మన్ ఫార్మేట్లో రాజీనామా లేఖలు పంపించినా ఆమోదానికి మాత్రం నోచుకోలేదు. ఛైర్మన్ మోసేన్ రాజు ఉద్దేశపూర్వకంగానే వాటిని తొక్కి పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అందుకే ఎమ్మెల్సీల రాజీనామా విషయంలో కూటమి వ్యూహం మార్చినట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయం చవిచూసింది. దీంతో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలుపోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జయ మంగళం వెంకటరమణ, మర్రి రాజశేఖర్, జాకియ ఖానం తదితర ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. మరికొందరు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ మండలి ఛైర్మన్ మోసేన్ రాజు రాజీనామాలకు ఆమోదం తెలపడం లేదు. అలా ఆమోదం తెలిపిన మరుక్షణం వారి రాజీనామాలు అమల్లోకి వస్తాయి. మళ్లీ ఎన్నికలు జరిగి ఆ ఎమ్మెల్సీ స్థానాలు కూటమి ఖాతాల్లో పడతాయి. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గి కూటమి బలం పెరుగుతుంది. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాలతోనే ఛైర్మన్ మోసేన్ రాజు అలా వ్యవహరిస్తున్నట్లు ప్రచారంలో ఉంది.అయితే ఇటీవల జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణకోర్టును ఆశ్రయించారు. తన రాజీనామా వ్యవహారంలో కోర్టు ఆదేశాలు పాటించడం లేదని.. వాయిదాల మీద వాయిదాలు కోరుతున్నారని.. తనకు అనవసరంగా ఖర్చు అవుతుందని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ విషయంలో ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని ఆగ్రహించిన కోర్టు పదివేల రూపాయల జరిమానా విధించడం సంచలనంగా మారింది. దీంతో ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారంలో కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# జీఎస్టీ తగ్గింపు పేద,మధ్య తరగతి ప్రజలకు వరం


- జీఎస్టీ సంస్కరణలపై ఎంపీ పురందేశ్వరి హర్షం
- ప్రధాని మోదీకి, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కి కృతజ్ఞతలు





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** జీఎస్టీ సంస్కరణలు పేద మధ్య తరగతి ప్రజలకు నిజంగా ఒక వరమని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. స్థానిక దేవీచౌక్ లో శ్రీశ్రీశ్రీ బాల త్రిపుర సుందరీ దేవి 92వ దేవీ నవరాత్రి మహోత్సవాల ప్రారంభం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఒకపక్క దేవీ శరన్నవరాత్రులు ప్రారంభమైన వేళ, మరోపక్క ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలు తీసుకు రావడం ఆనంద దాయకమన్నారు. శరన్నవరాత్రుల సమయంలో జీఎస్టీ తగ్గించి మంచి చేసిన ప్రధాని మోదీ నిండు నూరేళ్లు అయోరారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. -ప్రజల తరపున ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కో విధంగా పన్ను విధానం ఉండేదని ఎంపీ పురందేశ్వరి గుర్తుచేసారు. అయితే దీనివలన పెట్టుబడులు పెట్టేవారు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం గమనించి, ఒకే దేశం, ఒకే పన్ను విధానం కింద జిఎస్టీని 2017లో జులై 1న ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. దీనివలన ఎంతో ప్రయాజనం చేకూరిందన్నారు. ఇప్పుడు జీఎస్టీ 2.0 ద్వారా నాలుగు స్లాబులున్న జిఎస్టీని రెండు స్లాబుల్లోకి తెచ్చారని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. 5శాతం, 12శాతం, 18శాతం, 28శాతం గా జిఎస్టీని దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని 5శాతం, 18శాతంగా రెండు స్లాబుల్లో పెట్టారని ఆమె తెలిపారు. దీనివలన ధరల పెరుగుదలను నియంత్రించుకునే అవకాశం కలిగిందని ఆమె పేర్కొన్నారు. వ్యవసాయం కోసం వాడే పరికరాలు జీఎస్టీ సరళీకృతం వలన ధరలు తగ్గి రైతులకు రాబడి పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే పురుగు మందులు, ఎరువుల ధరలు తగ్గే అవకాశం ఉందన్నారు. ఆరోజు నందమూరి తారకరామారావు మిల్లు ధరలకే నూలుని చేనేత వర్గాలకు అందించి, జనతా వస్త్రాలను ప్రవేశపెడితే, ప్రస్తుతం ప్రధాని మోదీ నూలుపై 18శాతం పన్నుని 5శాతానికి తగ్గించి, చేనేత రంగానికి సానుకూల ఫలాలు అందేలా చేశారని ఎంపీ పురందేశ్వరి అన్నారు. తినుబండారాలపై చాలావరకు జీఎస్టీ ఎత్తివేయడం వలన ఆహారం పేదలందరికీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఇప్పటికే జనఔషధి కేంద్రాలను ప్రవేశ పెట్టి మందులను పేదలకు అందుబాటులోకి తెచ్చారని, ఇప్పుడు కొన్ని మందులపై జీఎస్టీ ఎత్తివేసి మరింత చేరువ చేసారని ఆమె పేర్కొన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన చర్యల వలన 11వ ఆర్ధిక శక్తిగా ఉన్న భారత్ 4వ స్థానానికి వచ్చిందని, ఇప్పుడు మూడవ స్థానానికి రావడానికి ఈ సంస్కరణలు దోహదం చేస్తాయని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. ఆటోమొబైల్ రంగంలో కూడా జీఎస్టీ తగ్గించారని, దీనివలన చిన్న కార్లు తగ్గే అవకాశం ఉందన్నారు. పెద్ద కార్లకు 40శాతం డ్యూటీ తగ్గించడం వలన అవి కూడా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు ప్రధాని మోదీకి,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఫ్లెక్సీతో ప్రదర్శన చేసారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు ఫిక్కి నాగేంద్ర,రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, పార్టీ నాయకులు ఎపిఆర్ చౌదరి,క్షత్రియ బాలసుబ్రహ్మణ్య సింగ్, హీరాచంద్ జైన్,యానపు ఏసు,కాలెపు సత్యసాయి రామ్, తగరం సురేష్, పడాల శివ నాగరాజు,వీర వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భౌతిక మరియు రసాయన శాస్త్రవేత్తమైఖేల్ ఫారడే 235 వ జన్మదిన వేడుకలు




**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** ప్రముఖ భౌతిక మరియు రసాయన శాస్త్ర వేత్త మైఖేల్ ఫారడే 235 వ జన్మదినాన్ని పురస్కరించు కొని కొవ్వూరు ఏబీఎన్ అండ్ పి ఆర్ ఆర్ కాలేజీ నందు ఫిజిక్స్, కెమిస్ట్రీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రామ్మోహన్ మాట్లాడుతూ మైఖల్ ఫారడే గొప్పదనాన్ని ప్రస్తావించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఎల్లాప్రగడ రమేష్ మాట్లాడుతూ రసాయనశాస్త్ర మందు ఫారడే యొక్క కాంట్రిబ్యూషన్ గురించి చెప్పారు. రసాయన శాస్త్రం లో విద్యుత్ విశ్లేషణ అయిన ఆవిష్కరణ అని అన్నారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఫిజిక్స్ డిపార్ట్ మెంట్ అజ్జరపు శ్రీనివాసు మాట్లాడుతూ ఫారడేని ఎలక్ట్రిసిటికి పితామహుడుగా పేర్కొన్నారు. ఫారడే జీవిత చరిత్రను, భౌతిక రసాయన శాస్త్రాలలో అతని ఆవిష్కరణలను, నిజజీవితంలో వాటి ఉపయోగాలను చక్కగా వివరించారు. డిగ్రీ ఫిజిక్స్ స్టూడెంట్స్ ఈసందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్స్ ఇచ్చారు. ఈ సం దర్భంగా ఫిజిక్స్ అధ్యాపకులు %దీ%. సత్యనారాయణ, జ్యోతి మరియు ఇత డిపార్ట్ మెంటులకు సంబం ధించిన అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాల త్రిపురసుందరి దేవిని దర్శించుకున్న బత్తుల.



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** కోరుకొండ కాపవరం సెంటర్ లో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో సోమవారం ఉదయం 6:18 నిమిషాలకు నీరుకొండ వర్ధన విజయ భాస్కరరావు(బాబ్జి) దంపతులు శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి కలశ స్థాపన, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు. సోమవారం శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష చేపట్టిన భక్తులు, పలు గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరుకొండ సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ గణేష్, కాపవరం సర్పంచ్ జాజుల రాము తదితరులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో బత్తుల వెంకటలక్ష్మి, జనసేన పార్టీ నాయకులు అడ్డాల శ్రీను, కర్రి లక్ష్మిసరోజ గణేష్ లకు పూలమాలవేసి సాల్వో ఘనంగా సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు నీరుకొండ బాబ్జి, తన్నీరు తాతాజీ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీతానగరం మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరంలో నల్ల సతీష్,ఉడంపతి సత్యనారాయణ, ఇటీవల స్వర్గస్తులను విషయం తీసుకొని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయచంద్ర సామాజిక సేవా దృక్పథం..అభినందనీయం

- గుత్తుల జయచంద్ర పుట్టిన రోజు వేడుకలో కుడుపూడి సత్తిబాబు
- విద్యార్థికి చదువు నిమిత్తం ఆర్థిక సహాయం
- శుభాకాంక్షలు తెలిపిన సత్కరించిన కుడుపూడి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకులు గుత్తుల జయచంద్ర పుట్టిన రోజు వేడుక స్థానిక వెంకటేశ్వర నగర్ లోని ఏపీ శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ కార్యాలయంలో స్నేహ పూరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు.. జయచంద్రకు పుష్పగుచ్చం అందజేసి, దుశ్శావలతో సత్కరించి, శుభాభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ జయ చంద్ర నేడు తన పుట్టిన రోజును పురస్కరించుకుని పేద విద్యార్థి చదువు నిమిత్తం ఎంతో ఉదారంగా స్పందించి,చీకట్ల మణికంఠ అనే విద్యార్థికి రూ 25 వేలు ఆర్థిక సహాయం అందించడం అభినంద నీయమని సత్తిబాబు పేర్కొన్నారు. జయచంద్ర సామాజిక సేవా దృక్పథం అనుసరణీయ మని చెప్పారు. ఈ కార్యక్రమంలో పితాని భాను చందర్, గుత్తుల ఫణి,గుత్తిర్తి పాండురంగ, పిల్లి శ్రీను,అలంకార్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బేడ, బుడగ, జంగాల సమస్యలపై ఎంపీ పురందేశ్వరికి వినతి

- ఢిల్లీ ఎంపీ బాంసురి స్వరాజ్ కి కూడా వినతి పత్రం అందజేత



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** బిజెపి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరికి బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వీర్లపల్లి ఏసు,సంఘ సభ్యులు బేడ బుడగ జంగాల సమస్యలపై వినతి పత్రం అందజేసారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ కార్యక్రమానికి విచ్చేసిన ఢిల్లీ ఎంపీ కుమారి బాంసురి స్వరాజ్ కి కూడా వినతి పత్రం జిల్లా అధ్యక్షులు వీర్లపల్లి ఏసు అందించారు. వారు సానుకూలంగా స్పందించి మీ సమస్యలన్నీ పార్లమెంటు సమావేశాల్లో కచ్చితంగా ప్రవేశపడతానని ఈలోగా చదువుకునే పిల్లలకు ఆటంకాలు రాకుండా ఉండేందుకు ప్రత్యేక ప్రత్యమ్నాయాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీర్నాల కృష్ణ,బిజెపి నాయకులు తగరం సురేష్ బాబు, మట్ట వెంకటరమణ, బేడ బుడగ జంగాల మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కంబాలచెరువు పార్కులో నవదుర్గల విగ్రహాల ఎగ్జిబిషన్ ప్రదర్శన




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి స్థానిక కంబాల చెరువు పార్కులో దసరా సందర్భంగా నవదుర్గల విగ్రహాల ప్రదర్శన ప్రక్షకులను ఆకర్షించనున్నయి అని నిర్వాహకులు కీలపర్తి శ్రీను తెలిపారు.ఈ నవదుర్గ ఎగ్జిబిషన్ ను చిన్నారి, నిర్వాహకులు చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ఘనంగా ప్రారంభించారు. శ్రీను మాట్లాడుతూ రాజమండ్రిలో ఎన్నో ప్రదర్శనలు ఉన్నా మన సంప్రదాయాలకు అనుగుణంగా ప్రజలు ఎక్కువగా ఎగ్జిబిషన్ ప్రదర్శనలు ఇష్టపడతారు అని,మేము ఏర్పాటు చేసిన ఈ నవదుర్గా విగ్రహాలు దసరా సందర్భంగా ఏర్పాటు చేసాము,అలాగే ఈ ప్రదర్శన చాలా ఆకట్టుకుంది,365 రోజులు గా ఈ విగ్రహాల ఏర్పాటుకు చిత్రకళాకారులు శ్రమ పడ్డారు,ఈప్రదర్శన కొనసాగిస్తాము, అమ్మవారు, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం ఏర్పాటు చేసాము,ప్రజలందరు వచ్చి ఈప్రదర్శన ను తిలకించాలని వారు కోరారు.

## కళా నందిశ్వర అవార్డు అందుకున్న నాగబాబు..



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** రావులపాలెం మండలం రావులపాడు గ్రామానికి చెందిన సంగీత వాయిద్య కళాకారుడు ఐనటువంటి కాగితపల్లి నాగబాబుకు అరుదైన గౌరవం దక్కింది. శ్రీ వాగ్దేవి వాధ్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ లో నిర్వహించిన స్వర సప్త సంగీత సమ్మేళనం లో నాగబాబు కనబర్చిన ప్రతిబను గుర్తించి తసా విద్వాన్సులు అయినటువంటి కాగితపల్లి నాగబాబుకు కళా నందిశ్వర అవార్డు ను గురువులు అందించారు. ఈ సందర్బంగా నాగబాబు మాట్లాడుతా వేల మంది పాల్గొన్న ఈ కార్యక్రమం లో తనకు దక్కిన గౌరవానికి సంతోషం వ్యక్తం చేస్తూ తను నమ్ముకున్న వృత్తి కళే ఈ రోజు ఈ స్థాయిలో ఉంచింది అని తెలిపారు. అవార్డు అందుకున్న నాగబాబు ని పలువురు అభినందించారు..ఈ కార్యక్రమం లో సత్యనారాయణ, తిరుపతి,మునిరత్నం, యాదలూరి సినయ్య, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## 12 రోజులుగా కనబడుటలేదు, కనిపిస్తే ఆచూకి తెలపండి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామం అంబేద్కర్ నగర్ కి చెందిన పరమట హరీష్ వయస్సు 28 సంవత్సరాలు. ఇతను సుమారు 12 రోజులుగా కనపడంలేదు.అన్ని ప్రాంతాలలో కుటుంబ సభ్యులు వెతికుతున్నారు. ఇంటినుండి వెళ్ళిపోయనప్పుడు తను సిమెంట్ కలర్ షర్ట్,లైట్ బ్లూ కలర్ ఫ్యాంట్ ధరించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. తను ఆచూకీ తెలియకపోవడం తో అమలాపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఆశ్రయించగా, రూరల్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దయచేసి ఎక్కడైనా కనిపిస్తే 9676724414,9133744953,9652330933 ఈ నెంబర్లకు సమాచారం తెలియజేయాలనీ కోరుతున్న కుటుంబ సభ్యులు.

## వీఆర్వో లంచాల బారి నుండి కాపాడండి అంటూ పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసిన రైతన్న



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీకి చెందిన వీఆర్వో నందీశ్వరరావు,వీఆర్ఏ నాగేంద్రలు కౌలు కార్డులు చేయమంటే వెయ్యి రూపాయలకు పైగా అడుగుతున్నారంటూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన నల్లూరి హరిబాబు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నల్లూరి హరిబాబు విలేకరులకు తెలియజేస్తూ వీఆర్వో నందీశ్వర రావు మరియు వీఆర్ఏ నని చెబుతున్న ఉద్దగిరి నాగేంద్ర (నాని) అను వారు లంచం ఇవ్వకపోతే గ్రామ పంచాయతీలో ఏ పని చేయడం లేదని అన్నారు. పురుషోత్తపట్నం రైతులకు కౌలు కార్డులు చేయించుకోవాలంటే గత సంవత్సరం నుండి నేటి వరకు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు. ఎందుకు మేము మీకు లంచాలు ఇవ్వాలని అడిగితే మాకు ప్రభుత్వం నుండి జీతాలు రావడం లేదని అంటున్నారని తెలిపారు. మా సమస్యలను స్థానిక ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ దృష్టికి తీసుకొని వెళ్ళగా వీఆర్వో పని ఎమ్మార్వో ఎలా చేస్తారో నేనూ చూస్తానని నన్ను,మా గ్రామ రైతులను బెదిరిస్తున్నారని అన్నారు. విఆర్వో నందీశ్వరావు రామచంద్రపురం,పురుషోత్తపట్నం గ్రామల్లో ఏటిగట్టుపై,గ్రామ కంఠంతో నిరాశ్రయులు ఇళ్ళు లేక జీవనోపాధి కోసం చిన్న చిన్న కొట్లు నిర్మించుకున్న వారి వద్ద నుండి 15000 వేల రూపాయల పైబడి లంచాలు డిమాండ్ చేసి అందిన కాడికి దోచుకున్నారని ఆరోపించారు. అనుమతి లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుక,గ్రావెల్ తవ్వకాలు జరగాలంటే ఈయన ఆశీస్సులు ఉంటే చాలని అన్నారు. నేటి కూటమి ప్రభుత్వంలో రైతులకు పారదర్శకమైన పాలన దొరుకుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెబుతూ ఉంటే ఇలాంటి విఆర్ఓ వలన రైతులకు ఇక్కట్లు తప్పడం లేదని అన్నారు. మా గ్రామంలో విఆర్వో,విఆర్ఏ ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నా యని స్థానిక రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వీఆర్వో మాపై చూపించే ఆంక్షల నుండి కాపాడాలని పిజిఆర్ఎస్ నందు జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగిందని నల్లూరి హరిబాబు అన్నారు. ఇలాంటి అవినీతి వీఆర్వోలను,వీఆర్ఏలను మండలం నుంచి తొలగించక పోతే నిరసన దీక్షలు చేయడానికి వెనుకాడబోమని అన్నారు. వీఆర్వో అడిగినంత డబ్బులు ఇవ్వలేదని 20 మందికి పైగా కౌలు కార్డులు ఆయన ఆపివేశారని దీనిపై పరిశీలన చేపట్టాలని కోరుతున్నానని అన్నారు. పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ ప్రజలకు, రైతులకు మేలు జరిగే విధంగా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతున్నానని తెలియజేశారు.

## ఎడిటర్ వాయిస్

# గేమ్ ఛేంజర్‌గా జీఎస్టీ సంస్కరణ

పెద్ద నోట్ల రద్దు, కరోనా పీడ దినాలు.. ఇలా అనేక సందర్భాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన అలా ప్రసంగించిన ప్రతి సందర్భంలోనూ సంచలన విషయాలను పంచుకున్నారు. ఆ విషయాలన్నీ జాతిని జాగృతం చేసే దిశగా నడిచాయి. విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయి. తాజాగా నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసారి కూడా సంచలన విషయాలను పంచుకున్నారు.అమెరికా హెచ్ వన్ బీ వీసాల మీద తీసుకున్న నిర్ణయం.. ఓట్ చోరీ.. నేపాల్ దేశంలో ఆందోళనలు.. ఇన్ని పరిణామల మధ్య నరేంద్ర మోడీ ఏదో ఒక కీలక విషయాన్ని వెల్లడిస్తారని.. సంచలన విషయాలను ప్రకటిస్తారని ప్రచారం జరిగింది. దానికి తగ్గట్టుగానే నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. సంచలన విషయాలను వెల్లడించారు.. ఇటీవల కాలంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారతదేశంలో కూడా నేపాల్ మాదిరిగానే జెడ్ జనరేషన్ ఉద్యమం వస్తుందని వ్యాఖ్యానించారు . ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని.. ఏ క్షణమైనా సరే మనదేశంలో పెను ప్రకంపనలు చోటు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ మాటలు ఏ రాజకీయ నాయకుడు అన్నా పెద్దగా పట్టింపు ఉండేది కాదు. రాహుల్ గాంధీ ఈమాటలు అనడంతో సాధారణంగానే చర్చ మొదలైంది. దీనిపై బీజేపీ కూడా ఘాటుగానే స్పందించినప్పటికీ.. మోడీ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దేశంలో నవరాత్రి ఉత్సవాలు మొదలవుతున్నాయి. దాంతోపాటు జీఎస్టీ బచత్ ఉత్సవం కూడా మొదలవుతుంది. ఐదు శాతం, 18% జివిస్టి స్లాబులు మాత్రమే అమల్లోకి వస్తాయి. దీంతో ప్రతి ఇంట్లో సంతోషం వెల్లి విరుస్తుంది. ఈ సంస్కరణ భారతదేశ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంది. ఆత్మనిర్భర్ దిశగా ఇది కీలకమైన ముందడుగు. గతంలో ప్రతి చోట రకరకాల పన్నులు విధించేవారు. ప్రజలను ఇబ్బందులు పెట్టేవారు. ప్రజలను గందరగోళం నుంచి బయటపడడానికి జీఎస్టీ అమల్లోకి వచ్చింది. వన్ నేషన్ వన్ టాక్స్ స్వప్నం సాకారం అయింది. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు ఈ సంస్కరణలు తోడ్పడతాయి. ఫలితంగా పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని నెక్స్ట్ జెన్ జీఎస్టీ ఉత్సవం ప్రారంభమవుతుందని" నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో రాహుల్ గాంధీ సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ జనరేషన్ జెడ్ తరాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. వారిలో నేపాల్ తరహాలో ఉద్రేకాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రధాని మాత్రం అలాంటివి చేయకుండా ఈ జనరేషన్ కు జీఎస్టీ మార్పుల వల్ల లాభం జరుగుతుందని పేర్కొన్నారు. యువత వల్లే దేశం ఈ స్థాయిలో ఉందని.. వారి కోసం ఏమైనా చేస్తామని ప్రకటించారు. తద్వారా రాహుల్ గాంధీ ఆశలపై నీళ్లు చల్లారు నరేంద్ర మోడీ.జీఎస్టీ స్వరూపంలో కేంద్రం కీలక మార్పులు తీసుకొచ్చింది. ఇకపై స్టాండర్డ్ , మెరిట్ పేరుతో జీఎస్టీలో రెండే శ్లాబులు ఉంటాయి. వాటిలో ఒకటి 5% కాగా రెండోది 18%.గుట్కా, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లపై మినహా మిగిలిన ఉత్పత్తులపై పన్ను మార్పులు అమల్లోకి వచ్చాయి. తలనూనెలు, కార్న్‌ఫ్లేక్స్, టీవీలు, వ్యక్తిగత ఆరోగ్య ఉత్పతులు వంటివాటిపై పన్ను తగ్గనుంది. రోటీ, పరోటాలపై జీఎస్‌టీ సున్నా. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. ఖరీదైన కార్లు, పొగాకు ఉత్పత్తులు-సిగరెట్లపై ప్రత్యేకంగా 40 శాతం స్లాబును ప్రతిపాదించారు. దాదాపుగా వ్యక్తిగత వస్తువులన్నింటికీ పన్ను తగ్గించడం ద్వారా దేశీయ వినిమయాన్ని పెంచి.. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్‌టీ మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత, ఆరోగ్య బీమా పథకాలపై జీఎస్‌టీ రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. అన్ని నిర్ణయాలనూ ఏకాభిప్రాయంతో తీసుకున్నామని, ఏ ఒక్క రాష్ట్రం వీటిని వ్యతిరేకించలేదని నిర్మలా సీతారామన్ తెలిపారు.సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. జీఎస్టీ రేట్లలో కొత్త మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు జరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా ఇన్సూరెన్స్ రంగానికి జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అన్ని రకాల హెల్త్, లైఫ్, టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ క్రమంలో ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గుతుంది బీమా రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ తగ్గింపు పూర్తిస్థాయిలో అమలు కాకపోవచ్చనే అంచనాలూ లేకపోలేదు. రాష్ట్రాల ఆదాయాన్ని 14 శాతం పెంచి, రక్షించాలని జీఎస్‌టీ విధానాన్ని రూపొందించగా.. గత అయిదేళ్లలో రాష్ట్రాలు రూ.63,265 కోట్లు అదనంగా పొందాయని తెలిపింది. జీఎస్‌టీ ఆదాయం పెంచుకోవడం ద్వారా ప్రతి రూ.100 జీఎస్‌టీలో రాష్ట్రాలకు దాదాపు రూ.70.5 వస్తున్నట్లు వివరించింది. జీఎస్‌టీ ప్రవేశ పెట్టినప్పుడు రాష్ట్రాలకు అయిదేళ్ల వ్యవధిలో 14 శాతం వార్షిక ఆదాయ పెరుగుదలకు హామీ ఇచ్చారు. విలాస వస్తువులు, హానికర ఉత్పత్తులపై సెస్ వసూలు చేసి, ఆదాయ లోటును భర్తీ చేస్తామనీ పేర్కొన్నారు. కానీ, కరోనా మహమ్మారి కారణంగా ఆదాయ లోటు పెరిగింది. కేంద్రం రూ.2.69 లక్షల కోట్ల రుణాలు తీసుకుని, ఆ మొత్తాన్ని రాష్ట్రాలకు అందించింది. మొత్తంగా రాష్ట్రాలు రూ.9.14 లక్షల కోట్ల పరిహారం పొందాయి. ఇది హామీ ఇచ్చిన మొత్తంతో పోలిస్తే రూ.63,265 కోట్లు అధికమని ఎస్‌బీఐ రీసెర్చ్ పేర్కొంది.2025-26 ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రాలు జీఎస్‌టీ పేరంగా నికర ఆదాయంతోనే ఉంటాయని ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. 9.5 శాతం నికర జీఎస్‌టీ రేటుతో అదనంగా రూ.52,000 కోట్ల ఆదాయం వస్తుందని, దీంట్లో రాష్ట్రాలకు, కేంద్రానికి రూ.26,000 కోట్ల చొప్పున వస్తుందని వివరించింది. రాష్ట్రాల వారీగా అంచనాలు కూడా నివేదికలో పేర్కొంది. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్‌టీ అంచనా ఆదాయం రూ.35,863 కోట్లుగా ఉండగా, జీఎస్‌టీ సవరణ అనంతరం రూ.52,622 కోట్ల వరకూ ఆదాయం లభిస్తుందని ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. అంటే, రూ.16,759 కోట్ల వరకూ ఆదాయం పెరగనుందని పేర్కొంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్



# మాధవ సేవ పేరుతో మరో దోవ

(పార్ట్ 2)

ఉచిత కుట్టు మిషన్ శిక్షణా లో ఉత్తుత్తి సేవా
కాదేదీ దోచుకోవడానికి అనర్హం
స్వచ్ఛంధ సేవ పేరున స్వార్థ పరుల ఆగడాలు
మరిన్ని వివరాలతో త్వరలో "మాధవ సేవ పేరుతో మరో దోవ"... (పార్ట్ 3)



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:**
మండలంలో సేవా కార్యక్రమాల పేరున విదేశీ నిధులను స్వాహా చేసేవారికి కొదువ లేకుండా పోయింది. "దండుకునేందుకు కాదేదీ అనర్హం" అన్నట్టుగా మారింది పరిస్థితి. మండలంలో మహిళలకు, వితంతువులకు ఉచితంగా కుట్టు మిషన్ నేర్పించి, వారికి ప్రతీ నెల గౌరవ వేతనం అందిస్తూ, కుట్టుమిషన్ నేర్చుకోవడానికి అవసరమైన అన్ని వనరులు సమకూర్చుతున్నామని విదేశీయుల ను నమ్మించి, వారి నుండి నిధులను సేకరించి ఆ నిధులతో స్వార్ధపరులు తమ జేబులు నింపుకుంటున్నారని మండలంలోని పలువురు ఆరోపిస్తున్నారు. విదేశీయులకు కేవలం ఫోటోలు చూపిస్తూ, పత్రికలలో తమకు అనుకూలంగా ప్రకటనలు చేయించి, ఆ ప్రకటనలు వారికి చూపి మరింత దండుకుంటున్నారని చర్చించుకుంటున్నారు. వితంతు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ద్వారా అన్ని వనరులు అందిస్తూ మహిళలు, వితంతువుల భవితకు పూల బాటలు వేస్తున్నామని విదేశీయులను నమ్మిస్తున్న నిర్వాహకులు వాస్తవంలో మాత్రం ఆ డబ్బులతో తమ జేబులు నింపుకుంటున్నారు. శిక్షణ పొందుతున్న మహిళలకు ప్రతినెల గౌరవ వేతనం అని చెప్పినా ఏ ఒక్కరికీ ఏనాడు ఆ గౌరవం వేతనం అందలేదనేది నగ్న సత్యం. శిక్షణకు అవసరమైన సామాగ్రిని మహిళలు, వితంతువులకు ఉచితంగా అందిస్తున్నామని చెప్తూ, విదేశీయులనుండి సహాయం పొంది, ప్రతీ వస్తువు వారే సొంతంగా సమకూర్చుకోవాలని శిక్షణ పొందుతున్న వారితో చెప్పి కొనిపించడం కొసమెరుపు. ఇక ట్రైనింగ్ పొందుతున్న వారికి టీ,స్నాక్స్ వంటివి అందిస్తున్నామని విదేశీయులకు చూపుతూ, కనీసం అవసరమైన త్రాగునీరు సైతం శిక్షణ లో ఉన్న తమకు అందించలేదని మహిళలు వాపోవడం గమనార్హం. ఇక ట్రైనింగ్ పూర్తయిన వారికే మరలా,మరలా మార్పులు చేసి ఫోటోలు తీయించి పలు బ్యాచ్ లకు వారు తర్ఫీదు ఇస్తున్నామని విదేశీయులకు చెప్పుకోవడం విడ్డూరం. ఇక తర్ఫీదు పూర్తయిన మహిళలు, వితంతువులకు ఉచితంగానే కుట్టు మిషన్ లు సరఫరా చేస్తున్నామని విదేశీయులకు గొప్పలు చెప్పి, శిక్షణ పొందిన వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేసి వారి కుటిల బుద్ధిని బయట పెట్టుకున్నారు. ట్రైనింగ్ పూర్తయిన సంవత్సరం తరువాత మహిళలు ఆశతో నిర్వాహకులు అడిగినంత సొమ్ము చెల్లించి, పంపిణీ సమయంలో కుట్టు మిషన్ లను చూసి నిర్ఘాంతపోతూ, ఇవి ఎందుకు పనికి వస్తాయని మహిళలు నిర్వహకులను ప్రశ్నించగా. "ఇస్తామని చెప్పాము, ఇచ్చాము అంతే ఇక మాట్లాడకండి అని వారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు శిక్షణ పొందిన మహిళలు వాపోయారు. దీంతో వారి ప్రవర్తన, పద్ధతి పై విరక్తి చెందిన పలువురు ఈ పనికిరాని నాసిరకం కుట్టు మిషన్ లు తమకు అవసరం లేదని తిరిగి ఇచ్చేసారు. ఉచితంగానే చేస్తున్నామని చెప్పుకుంటూ, అటు విదేశీయుల మంచితనం ను అడ్డు పెట్టుకొని, ఖరీదైన పరిస్థితి లు వారికి చూపించి, ఇటు మహిళలకు ఏ సదుపాయం కల్పించకుండా వారి వద్ద నుండి సొమ్ము వసూలు చేసి, నాసిరకం మిషన్ లను వారికిచ్చి మోసగించడమే కాక, వారి అవసరాలతో సొమ్ము చేసుకుంటున్న ఇలాంటి స్వార్ధపరులు ఏర్పాటు చేసిన స్వచ్ఛంధ సేవా సంస్థలపై ప్రభుత్వం తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. కాగా పూర్తి వివరాలతో సేవ సంస్థల డొల్లతనం పై ప్రత్యేక కథనం గా మరింత పూర్తి సమాచారం,

**స్వార్ధపరుల కోరిక మేరకు పేరులతో కూడిన వివరణ త్వరలో మన విశ్వం వాయిస్ దినపత్రికలో "మాధవ సేవ పేరుతో మరో దోవ" (పార్ట్-3)..**

# దయనీయుడు కాకూడదు!

'మానవుడే మహనీయుడు, శక్తియుతుడు, యుక్తిపరుడు, మానవుడే మాననీయు'డంటాడు కవి ఆరుద్ర ఒక సినీ గీతంలో! సందేహమేముంది? ఆయనే అన్నట్టు, మంచిని తలపెడితే మనిషికి అడ్డే లేదు, దివిజ గంగ భువి దించిన భగీరథుడు మానవుడే, సృష్టికి ప్రతిసృష్టి చేయు విశ్వామిత్రుడు నరుడేబీ చంద్రలోకమైన, దేవేంద్రలోకమైన బొందితో జయించి భువికి తిరిగి రాగలిగినవాడూ మానవుడే! కానీ, అంతటి మహనీయుడు కూడా ఒక్కోసారి దయనీయుడై పోతాడు. ఎంతో ముందుకు చూడగలిగి కూడా తరచూ హ్రస్వ దృష్టికి లోనవుతాడు. పదిమందికీ మంచిని తలపెట్టేవాడు కూడా స్వప్రయోజనాన్ని మరిగి చివరికి సొంతానికే చేటు తెచ్చుకుంటాడు. సర్వతోముఖ వికాసం మనిషికి వరమే కానీ, తనకు తనే చెరుపు చేసుకునే బహుముఖ వైఫల్యం పెనుశాపం. అసాధారణ వర్షాల కారణంగా హిమాలయ ప్రాంత రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. హఠాత్తుగా అతివృష్టి, మెరుపు వరదలు, మట్టిపెళ్ళలు విరిగిపడటం వగైరా ఉత్పాతాల కారణంగా ఈ సంవత్సరం ఇప్పటికి దాదాపు మూడు వేల మంది మరణించారు, లక్షల కోట్ల విలువైన ఆస్తినష్టం సంభవించింది. అడ్డూ అదుపూ లేని పట్టణాభివృద్ధి, అడవుల నిర్మూలన, రోడ్ల నిర్మాణం, విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన మొదలైన అభివృద్ధి చర్యలను ఇందుకు కారణంగా పర్యావరణ వాదులు ఎత్తిచూపుతున్నారు. ఇటువంటివి లేని రోజుల్లో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగిన సంగతిని కొందరు ఉదాహరిస్తున్నారు. కారణమేమైనా ప్రాణనష్టం, ఆస్తినష్టం కళ్లముందు కటిక నిజాలు. పటిష్ఠమైన ముందస్తు హెచ్చరిక యంత్రాంగాన్ని ఇప్పటికీ ఏర్పరచుకోలేక పోవడం %-% దీనంతటి వెనుకా మహనీయుడైన మానవుడి పరంగా చెప్పుకోవలసిన ఒకానొక వైఫల్యం. దీనికితోడు, దేశంలో ప్రకృతి విపత్తులకు గురికాగల ప్రాంతాల గురించిన గణాంకాలు గుండె గుభేలుమనిపిస్తాయి. ఏకంగా 27 రాష్ట్రాలూ, కేంద్ర పాలిత ప్రాంతాలూ ఇందులోకి వస్తాయి. వ్యవసాయ యోగ్యమైన 68 శాతం భూమి ఏ క్షణంలోనైనా అనావృష్టికి గురికావచ్చు, 15 శాతం ప్రాంతంలో ఉన్నట్టుండి రాళ్ళవర్షం కురవచ్చు, 12 శాతం ప్రాంతంలో మెరుపు వరదలు సంభవించవచ్చు. ఈ విపత్తులు ఏటా పెరగడమే తప్పే తగ్గే అవకాశం లేదట! శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధిలో మానవుడి బుద్ధి ఎంతో చురుగ్గా పని పనిచేయడం ఎంతైనా శ్లాఘనీయమేబీ అభివృద్ధిని ప్రజలకు మరింత సుఖమయ జీవన యోగ్యంగా మలచే దిశగా శరవేగంతో కదలడమూ అభినందనీయమేబీ కానీ, దానిని అంటిపెట్టుకుని వచ్చే సమస్యల నివారణలో మాత్రం అతని అడుగు చురుగ్గా పడటం లేదు. దాంతో అభివృద్ధి అస్తవ్యస్తానికీ, అభద్రతకూ చిరునామా అవుతోంది. దేశంలోని మహా నగరాలలో రోడ్ల పరిస్థితే ఇందుకు మరో ఉదాహరణ. ఆయా నగరాలలో జనాభా పెరుగుదలా, కొత్త జనావాసాల విస్తరణా, రాకపోకల అవసరాలూ, వాహనాల పెంపూ విమాన వేగాన్ని అందుకున్నాయిబీ కానీ, ఆ దామాషాలో రోడ్ల నిర్వహణా, ఇతర వసతుల కల్పనలో ప్రభుత్వాల ప్రణాళికలు ఎడ్లబండి వేగంతో నడుస్తున్నాయి. అనేక నగరాలలో రాకపోకల రద్దీ ఎంతటి సమస్యాత్మక స్థాయికి చేరిందంటే, జనం గంటల తరబడి కాలాన్ని ట్రాఫిక్ జామ్ లోనే గడపవలసి వస్తోంది, ఎంతో విలువైన ఉత్పాదక సమయం రోడ్లపాలైపోతోంది.
రకరకాల జీవనోపాధి పనుల మీద తిరిగే జనాలను అది మానసికంగా విపరీతమైన ఒత్తిడికి గురిచేసి ఆర్థిక సమస్యలతోపాటు ఆరోగ్య సమస్యలనూ తెచ్చిపెడుతోంది. ఈ ఏడాది తొలి అయిదారు మాసాల్లోనే దేశవ్యాప్తంగా నగరాల రోడ్లపై సంభవించిన దుర్ఘటన మరణాలు వేలసంఖ్యను దాటిపోయాయి. అయినాసరే, పౌరరవాణా సదుపాయాల అభివృద్ధీ వగైరాలు కాగితాల దశను దాటి కార్యరూపం ధరించడానికి ఏళ్లూపూళ్లూ పట్టిపోతోంది. మొత్తంమీద కవి చెప్పినట్టు గ్రహరాశుల నధిగమించి ఘనతారల పథము తొక్కగలిగిన మహనీయుడే తన లోకాన్ని సర్వతోభద్రంగా మార్చుకోవడంలో విఫలమవుతున్నాడు. మనిషి జైత్రయాత్రలో ఎక్కడో అడుగు తడబడి అపజయపు దారి పడుతోంది. తనను దయనీయుడిగా రూపుకట్టే ఆ తడబాటును సరిదిద్దుకుని మహనీయుడన్న ఖ్యాతి నిలుపుకోవడం మనిషి తక్షణావసరం



# పేదల పక్షాన ఎన్డీయే ప్రభుత్వం

**జీఎస్టీ తగ్గింపు పేదలకు ఒక వరం**

**ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ హరీష్ బాలయోగి**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** కేంద్ర, రాష్ట్రాలలో ఎన్డీయే ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి తెలిపారు.జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పేదలతో పాటు అన్ని వర్గాలకు వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ మేరకు నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీకు ఎమ్ పి హరీష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.జీఎస్టీ " 2.%వా% నెక్స్ట్ జెన్ " తో రాష్ట్ర ప్రజలకు 8 వేల కోట్ల ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.నేటి నుండి జీఎస్టీ సంస్కరణలు అమలులోకి వస్తాయని నిత్యావసర వస్తువుల ధరలపై 18 శాతం నుండి 5 శాతం చేయడం వల్ల వివిధ వర్గాల వారికి ఖర్చుల భారం తగ్గుతుందన్నారు. పేదరికం లేని సమాజం,జనాభా నిర్వహణ,మానవ వనరుల అభివృద్ధి,నైపుణ్యం, ఉపాధి,నీటి భద్రత,రైతు సంక్షేమం,లాజిస్టిక్స్ అభివృద్ధి,ఇంధన వినియోగంలో ఖర్చు తగ్గింపు,చేతి వృత్తుల అభివృద్ధి,స్వచ్ఛాంధ్ర,డీప్ టెక్ సాంకేతికత వినియోగం వంటి సూత్రాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు దోహదపడతాయని ఎంపీ హరీష్ తెలిపారు.

# రామకృష్ణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వైసీపీ నాయకులు



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారం గ్రామం దంగేటి వారిపాలెంకు చెందిన సీనియర్ వైకాపా నాయకులు మట్టపర్తి రామకృష్ణ గుండె శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి పొందుతున్నారు . సోమవారం పి. గన్నవరం నియోజవర్గం వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ కొ.ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు రామకృష్ణ నివాస గ్రామంలో వైకాపా నాయకులతో కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ , గ్రామ శాఖ రాయుడు మిరయ్య ,ఎం.ఎం శేట్టి , కట్ట వెంకటసుబ్రహ్మణ్యం , రాయుడు షణ్ముఖ , రాయుడు విర వెంకట సత్యనారాయణ ,రాయుడు చంటి , మట్టపర్తి పండు ,దొంగ హరి ,పిల్లి శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

## బొడసకుర్రు లో స్వస్త్ నారి సశక్త్ పరివార్...

**హాజరైన సర్పంచ్ విజయలక్ష్మి.**



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో గల బోడసకుర్రు పాలెం ఏరియా ఎంపీపీ స్కూల్ నందు సోమవారం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమం గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా గోడిలంక డాక్టర్ స్పందన మాట్లాడుతూ స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమం నిర్వహించి, గ్రామంలో పేద ప్రజలు ఈ సేవలు వినియోగించుకోవలసింది గా ప్రభుత్వం ప్రవేశపెట్టింది అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు చింతం శ్రీనివాస్, అడపా శ్రీను, అయిల వెంకట నాగేశ్వరరావు, రొక్కాల నాగేశ్వరరావు, దొమ్మేటి రాధాకృష్ణ, అరవ చంటి, పంచాయితీ కార్యదర్శి బి.ఆదిశంకరం, డాక్టర్ స్పందన, సూపెర్వైజార్స్ సాపే సత్యనారాయణ, పద్మ, ఎం.ఎల్.హెచ్.పి లు రాపాక సౌమ్య, నెల్లి విజయకుమారి, భారతి, హెల్త్ అసిస్టెంట్ వి.సత్యనారాయణ, ఏ.ఎన్.ఎంలు ఉమా భవాని, బేబీ దుర్గా, అంగన్వాడీ టీచర్లు కె.ఝాన్సి లక్ష్మి, పి.కృష్ణవేణి, వై.దుర్గా భవాని, కె.భవాని ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఓజీ తొలి టికెట్‌కి 60 వేలు, దసరా ఉత్సవాలకు విరాళం

**సనాతన ధర్మ పరిరక్షణ వైపు అమలాపురం పవన్ అభిమానులు**




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమాపై అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ నెలకొంది. అమలాపురం లలిత థియేటర్‌లో సోమవారం బెనిఫిట్ షో తొలి టికెట్ కోసం నిర్వహించిన వేలంపాట హోరాహోరీగా సాగింది. వేలంపాటను పవన్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా, బీజేపీ నేత మోకా వెంకట సుబ్బారావు, జనసేన నాయకుడు గుర్రం కృష్ణ (జీకే) మధ్య పోటీ జోరందుకుంది. చివరికి తొలి టికెట్‌ను జీకే రూ.60 వేలకు దక్కించుకున్నారు. ఈ మొత్తానికి అభిమాన సంఘం మరో రూ.10 వేలు జోడించి మొత్తం రూ.70 వేల రూపాయలు ను దసరా ఉత్సవ కమిటీలైన కొంకాపల్లి, మహిపాల వీధి, గండు వీధి, రవణం వీధి, రవణం మల్లయ్య వీధి, నల్లా వీధి, శ్రీరామపురం, ఉత్సవ కమిటీలకు విరాళంగా ఇవ్వనున్నట్లు అభిమాన సంఘ అధ్యక్షుడు, హ్యాండీక్రాఫ్ట్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్.డి.యస్. ప్రసాద్ తెలిపారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా దసరా ఉత్సవాలకు మద్దతు ఇస్తున్నాం" అని ఆయన అన్నారు.కార్యక్రమంలో మెగా అభిమాన సంఘ నేతలు నల్లా చిట్టిబాబు, నల్లా నాయుడు, థియేటర్ మేనేజర్ త్రినాథ్, దేవస్థానం చైర్మన్ కంచిపల్లి అబ్బులు, అభిమానులు నల్లా యువ నాయుడు, పనస మనోజ్, దాసిరెడ్డి పవన్, మోటూరి కిరణ్, సత్తి చిన్నా, శ్రీకాంత్, తేజ, హరి, యస్.యస్.వి, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**ఆలమూరు (విశ్వం వాయిస్ న్యూస్):** మండల పరిధిలో గల అన్ని గ్రామాలలో శ్రీదేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం నుండి మొదలైన ఉత్సవాలు 11 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో శ్రీ కనకదుర్గ అమ్మవారు 11 రూపాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మొదట రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుండి మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించండి



**ఆలమూరు (విశ్వం వాయిస్ న్యూస్ ):** మండల పరిధిలోమడికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వద్ద స్వస్థనారీ స్వశక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా చొప్పెల్ల పీహెచ్సి వైద్యురాలు ఎన్ లక్ష్మి స్నేహ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలమూరు ఏఎంసి చైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి, మడికి టిడిపి అధ్యక్షుడు దొండపాటి సుబ్బరాజు పాల్గొని మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని మహిళ ఆరోగ్యంగా ఉంటే వారి కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా సమాజం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలు (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న వీరు మాట్లాడుతూ స్త్రీల ఆరోగ్యం కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. మహిళలు తమ పిల్లలు, కుటుంబంపై పెట్టే శ్రద్ధ తమ ఆరోగ్యం పట్ల చూపరన్నారు. స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. అలాగే వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన రక్తపరీక్షలు, మందులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ విజయవంతం అయ్యే విధంగా ఇంటింటికి వెళ్ళి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అక్కడ ఉన్న పేషంట్‌లు, ఆశా వర్కర్‌లు, అంగన్ వాడీ కార్యకర్తలతో వారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి కృష్ణ, ఈదల రమేష్, కొత్తపల్లి నగేష్, మల్యాల రాజేష్,కర్రీ గంగరాజు, చొప్పెల్ల పీహెచ్సీ సూపర్వైజర్ శివప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ బి వరలక్ష్మి, కె మెర్సి ఫ్లోరెన్స్, సిహెచ్ మంగతాయారు, సిహెచ్ భాను కుమారి, పి సత్యవతి పి రమణ,, డి శ్రీలక్ష్మి, ఎం బేబీ శ్రీదేవి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ యంత్రాంగానికి అవసరమైన మౌళిక సదుపాయాల పై దృష్టి

**జిల్లా ఎస్ పి రాహుల్ మీనా**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** జిల్లా పోలీస్ యంత్రాంగానికి అవసరమైన మౌళిక సదుపాయాల పై దృష్టి సారించిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తగా ఏర్పడ్డ జిల్లా అయినందున జిల్లా పోలీసు యంత్రంగానికి కావలసిన మౌళిక సదుపాయాలను మరింత ఎర్పర్చుకోవలసి యున్నది. ఈక్రమంలో జిల్లా ఎస్పి వారు భాద్యతలు స్వీకరించిన స్వల్పకాలంలోనే జిల్లా పోలీసు డిపార్ట్మెంట్ కు అవసరమయ్యే మౌళిక సదుపాయాల కల్పనకు తీసుకోవలసిన చర్యల పై దృష్టి సారించి, జిల్లా పోలీసు డిపార్ట్మెంట్ కు సంబంధించిన స్తలాన్ని, నిర్మాణ పనులని స్వయంగా పరిశీలించినారు.

## ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దు...

**7వ వార్డ్ లో స్వస్థ నారీ స్వశక్తి అభియాన్ పరివార్...**



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్ రమ్య లక్ష్మీ అన్నారు.మండపేట 7వ వార్డ్ బాపూజీ స్కూల్ ప్రాంగణంలో సోమవారం స్వస్థ నారీ స్వశక్తి అభియాన్ పరివార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య లక్ష్మి గర్భిణీ స్త్రీలకు అన్ని వైద్య పరీక్షలు చేసి, తల్లీబిడ్డల ఆరోగ్యం కాపాడుకోవడానికి ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా గర్భిణీలు ఐరన్, కాల్షియం టాబ్లెట్లు సమయానికి తీసుకోవాల న్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలుచేయించుకోవాలన్నారు. పోషకాహారం తీసుకోవడం చాలా అవసరమనీ పేర్కొన్నారు.శిశువు పుట్టిన తరువాత తప్పనిసరిగా తల్లిపాలను ఇవ్వాలన్నారు. అది శిశువుకు మొదటి రక్షణ కవచంగా తెలియజేశారు. అనంతరం ఏడవ వార్డ్ టీడీపీ ఇంచార్జ్ చాపల వీరబాబు మాట్లాడుతూ నేటి తరం ఆహార అలవాట్ల దృష్ట్యా ఆరోగ్యాన్ని మనం క్రమం తప్పకుండా సంరక్షించుకోవాలని మనం ఆరోగ్యంగా ఉంటే అదే మనకు వెలకట్టలేని ఆస్తి అని అన్నారు.ఈ సందర్భంగా బొబ్బ రామకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ రమ్య లక్ష్మి గర్భిణీ స్త్రీలకు మందులు, పండ్లు, మెడికల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సవరపు సతీష్ , 8వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ పెందుర్తి ప్రదీప్ కుమార్ ,హెల్త్ సూపర్వైజర్ ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, డ్వాక్రా ఆర్పీలు, ముమ్మిడివరపు నారాయణరావు,గంధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీ ఆఫీస్ బిల్డింగ్ నిర్మాణాన్ని పరిశీలించి న ఎస్పీ రాహుల్ మీనా..



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ఆర్ డి ఒ ఆఫీస్ వెనుక పోలీస్ డిపార్ట్మెంట్ సైట్ లో నూతనం గా సి ఎస్ ఆర్ ఫండ్స్ నుండి నిర్మిస్తున్న డిఎస్పీ ఆఫీస్ బిల్డింగ్ ను నూతన ఎస్పీ రాహుల్ మీనా పరిశీలించారు. బిల్డింగ్ నాణ్యత తో విశాలం గా నిర్మిస్తున్నామని పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎక్సక్యూటివ్ ఇంజనీర్ అన్యం రాంబాబు వివరించారు. రెండు మాసాల్లో పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి అవుతుందని వివరించారు.ఎస్పీ తో డిఎస్పీ ప్రసాద్ ఇప్పటి వరకూ 30 లక్షలు ఖర్చు చేశామని వివరించారు. సీఐ వీరబాబు,ఏ ఈ సంపన్న లు పాల్గొన్నారు.

## ఆధార్ ప్రత్యేక క్యాంపులు

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆధార్ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. .23 మరియు 25 తారీకు న బొబ్బిల్లంక సచివాలయం నందు, 24 న మిర్తిపాడు గ్రామ సచివాలయము నందు, 26 తారీకున ముగ్గళ్ళ గ్రామ సచివాలయము నందు ఈ స్పెషల్ క్యాంపులను ఏర్పాటు చేసారు. మండల ప్రజలు ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సమందిత అధికారులు తెలియుజేయడమైనది.

## ఎల్ఐసి ఏజెంట్లు కేక్ కట్ చేసి సంబరాలు



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లామండల కేంద్రమైన రావులపాలెంలో ఎల్ఐసి బ్రాంచ్ నందు సంబరాలు జరుపుకున్న ఎల్ఐసి ఏజెంట్లు కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి ప్రీమియంపై జిఎస్టి తగ్గించడంతో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న రావులపాలెం ఎల్ఐసి ఏజెంట్లు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయానికి ఎల్ఐసి ఏజెంట్లు అందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిఎస్టి తగ్గడం వలన ఏజెంట్స్అందరికీ మంచి వ్యాపారం జరిగి కస్టమర్స్ కి మరిన్ని మంచి సేవలు అందించి రావులపాలెం బ్రాంచ్ ముందు వరుసలో ఉంటుందని తెలియజేశారు.

## జిఎస్‌టి తీసివేయడం పై కృతజ్ఞతలు తెలిపిన ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజషన్ అఫ్ ఇండియా




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** సోమవారం యూనియన్ డివిజనల్ కమిటీ వారి పిలుపు మేరకు ఏ ఓ ఐ (ఏజెంట్స్ ఆర్గనైజషన్ అఫ్ ఇండియా )యూనియన్ అమలాపురం అధ్యక్షులు సానబోయిన వీరభద్రరావు అధ్యక్షతన బీమా పాలసీలపై జి ఎస్ టి తీసివేయడంపై భారత ప్రధాన మంత్రి కి ఆర్థిక మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ గల్లీ నుంచి ఢిల్లీ వరకు అనేక విధాల ఉద్యమాలు చేసిన(ఏ ఒ ఐ )యూనియన్ సెంట్రల్ కమిటీ వారికి జోనల్ కమిటీ వారికి డివిజన్ కమిటీ వారికి బ్రాంచ్ నాయకులకు ఏజెంట్ మిత్రులందరికీ అభినందనలు తెలియజేయడం జరిగింది అనంతరం జి ఎస్ టి డిమాండ్ ను తొలగింపు పై ఆనంద ఉత్సవాలతో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి , అసిస్టెంట్ బ్రాంచ్ మధు బాబు , మేనేజర్ క్లాస్ 1 ఆఫీసర్స్ శేషగిరి , చక్రవర్తి ,డి ఓ రమేష్ బాబు , ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి ఆర్ కె అర్జున్ ఎస్ శ్రీహరి , ఎల్ ఐ సి, ఎస్ సి,ఎస్ టి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ శ్యాంబాబు ఏ ఓ ఐ యూనియన్ సెక్రటరీ గుమ్మలూరు వినాయకరావు, ట్రెజరర్ దోమ్మేటి శివ స్వామి,ఆర్గనైజింగ్ సెక్రటరీ అయినవిల్లి నాగేంద్ర కుమార్, నాగ బత్తుల సత్యనారాయణ, ఎల్ వి వి లక్ష్మి ,ఏ వి వి సత్యనారాయణ, ఎమ్ డి ఎస్ గౌడ్,కె వీరాస్వామి,కె శ్రీనివాస్, బి గోవింద శెట్టి, కె మధు, డి వెంకటేశ్వర రావు, ఎమ్ శ్రీనివాస్, కె మురళి,అనేకమంది ఏజెంట్ మిత్రులు, పాలసీదారులు పాల్గొనడం జరిగింది

## వైభవంగా ప్రారంభమైన శ్రీ శ్రీ శ్రీ విజయ కనకదుర్గ నవరాత్రి ఉత్సవాలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం మండలం ఈదరపల్లి గ్రామం భూషణరావు కాలనీ విజయ కనకదుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ మహోత్సవాలలో భాగంగా బాగంగా మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా మొదటిరోజు అడబాల శ్రీనివాస్, రామ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్ర డ్రైవర్లను గుర్తించి డ్రైవర్ వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చెయ్యాలి




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి.ర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా అమలాపురం మండలం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, రాష్ట్ర డ్రైవర్లను గుర్తించి డ్రైవర్ వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని.జయహో రథసారథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వాసు యేలేటి పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీసుకు గ్రీవెన్స్ నందు వినతి పత్రాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కోనసీమ జిల్లా. ఇంచార్జ్ మంద రామకృష్ణ ఆధ్వర్యంలో కోనసీమ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రత్నాజీ,ఆకుల దొరబాబు,పి.లక్ష్మణరావు, కోనసీమ జిల్లా తోటి డ్రైవర్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా శబరిమలలో బంగారు లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్ఠ

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లాలోని అన్నవరం రత్నగిరిపై వెలసిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం, సామర్లకోట శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం, పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి దేవాలయం, కాకినాడలోని శ్రీ భావనారాయణ స్వామి ఆలయం, పెద్దాపురం పాండవులమెట్ట శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం, ఈ గ్రామ ముఖ్య దేవత అమరగిరి సత్తెమ్మ తల్లి ఆలయం, మరిడమ్మ తల్లి దేవాలయం వంటి ప్రముఖ ఆలయాల పరంపర సరసన చేరిన ప్రత్తిపాడు నియోజకవర్గం మెట్ట ప్రాంతం శంఖవరం మండలం పెదమల్లాపురం పంచాయతీ శివారు సిద్ధివారిపాలెం గ్రామంలోని ఆంధ్రా శబరిమల అయ్యప్పస్వామి ఆలయం కూడా అత్యంత భక్తజన రంజక నిత్య దర్శన ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. జిల్లాలో అద్వితీయ భగవంతుడు అన్నవరం రత్నగిరి శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయం తర్వాత ఆంధ్రా శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం అత్యంత ద్వితీయ విఖ్యాత ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ఆలయంలో నిత్యం నిర్వహించే ప్రతీ ఆధ్యాత్మిక కార్యక్రమమూ ఆద్యంతమూ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతోంది. ఈ ఆధ్యాత్మిక కేంద్రం చరిత్రలో మకుటాయమానంగా నిలిచిపోయేలా మరో వినూత్న ప్రతిష్ఠకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ఆంధ్రా శబరిమల అయ్యప్పస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, భూపతి బిరుదాంకితులు, గురుస్వామి కుసుమంచి శ్రీసత్య శ్రీనివాసరావు అంకురార్పణ చేసారు. ప్రస్తుత సమాజ ఆర్థిక ఇబ్బందుల పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లక్ష్మీదేవి





కటాక్షంతో వారి కష్టాలు, నష్టాలు తొలగి వాటి స్థానంలో సంపద, సుఖం, శాంతి తద్వారా సమాజ శ్రేయస్సు కలగాలనే ఉన్నత సంకల్పంతో నూతనంగా లక్ష్మీదేవి విగ్రహ పీఠాన్ని సోమవారం అత్యంత వైభవంగా ప్రతిష్టించారు. ఒక బంగారు లక్ష్మీదేవి విగ్రహంతో పాటు 108 వెండి లక్ష్మీదేవి విగ్రహాల సముదాయం ఈ పీఠం ప్రత్యేకత. ఈ పీఠం ప్రతిష్ట, ప్రారంభోత్సవ శుభ కార్యాన్ని దేవస్థాన గురుస్వామి, ఆలయ చైర్మన్ కుసుమంచి శ్రీ సత్య శ్రీనివాసరావు స్వయంగా నిర్వహించి, తానే పర్యవేక్షించారు. ఈ పీఠం ప్రారంభ ఉత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, కలశ స్థాపన కార్యక్రమాలు భక్తులకు ఆనంద భక్తి పారవశ్యాన్ని కలిగించాయి. దర్శించుకున్న భక్తులు అందరికీ లక్ష్మీదేవిని పసుపు, కుంకుమ, ముత్యాలు, వజ్రాలతోనూ పూజించే అవకాశాన్ని కల్పించారు. ఈ అరుదైన అవకాశం ఇప్పటి వరకూ ఇదే ప్రథమం. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి శ్రీసత్య శ్రీనివాసరావు స్వామి ఆధ్యాత్మిక ప్రవచనం చెప్పారు. ఆంధ్రా శబరిమల ఆలయం ఇప్పటికే వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచింది. ఇప్పుడు కొత్తగా ప్రారంభమైన బంగారు, వెండి లక్ష్మీదేవి ఆలయం దీని ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని, స్థానిక ప్రజల విశ్వాసాన్ని, ఆరాధనను మరింతగా బల పరుస్తుందని భావిస్తున్నాను అన్నారు. ఈ కొత్త పీఠం వల్ల అయ్యప్ప ఆశీస్సులతో పాటు లక్ష్మీదేవి అశీస్సులు కుడా భక్తులు ఆశీస్సులు పొంది ఆర్థికంగా భక్తులు అందరూ ఎదగాలని చైర్మన్ శ్రీ సత్య శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఈ ఆలయం ప్రారంభం కావడంతో శంఖవరం ప్రాంతం ఆధ్యాత్మిక పర్యాటకానికి మరింత ముఖ్యమైన కేంద్రంగా మారుతుందని భక్తులు, స్థానికులూ అభిప్రాయ పడుతూ ఆంధ్రా శబరిమల శ్రీ అయ్యప్పస్వామి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ఆంధ్రా శబరిమల అయ్యప్పస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, భూపతి బిరుదాంకితులు, గురుస్వామి కుసుమంచి శ్రీ సత్య శ్రీనివాసరావుని అభినందనలతో ముంచెత్తుతున్నారు.


# సంకల్పానికి మించిన బలం లేదు


......పరిపూర్ణానంద స్వామీజీ.. ......ఘనంగా ప్రారంభమైన శ్రీ పీఠంలోని 3వ మహాశక్తి యాగం

......1000 కోట్ల కుంకుమార్చన పూర్తి చేయాలని ఆశయం

.......100 కోట్ల కుంకుమార్చన మొదటి రోజు కార్యక్రమానికి భారీ స్పందన....







**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్** అమ్మ అంటే ఎవరికి ఇష్టం ఉండదు. సకల సృష్టికి మూలకారణం ఆ తల్లి. ఎన్ని కష్టాలు ఎదురైనా మనం సంకల్పం గొప్పవై ఉండాలి. అందుకే సంకల్పానికి మించిన బలం లేదు "మహాశక్తి యాగం" లో భాగంగా ప్రతీ రోజూ అమ్మవారి ధ్యానంతో భక్తులు పూజలు చేయాలని శ్రీ పరిపూర్ణానంద స్వామి వారు అన్నారు. కాకినాడ శ్రీ పీఠంలో జరుగుతున్న "మహాశక్తి యాగం" కార్యక్రమం సోమవారం ఎంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున హాజరైన మహిళలు కుంకుమార్చనలో శ్రద్ధగా పాల్గొన్నారు. మొదటి రోజు శ్రీపీఠంలో వేంచేసియున్న ఐశ్వర్యంబికా అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. అన్న సూక్త, హెూమంలను వేద పండితులు మంత్రోచ్ఛరణల నడుమ నిర్వహించారు. తొలి రోజు సుమారు 15 వేల మందికిపైనే మహిళా భక్తులు హాజరయి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని శ్రీ పీఠంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా భారీ ఏర్పాట్లు నడుమ మహా శక్తి యాగం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11 రోజుల పాటు జరగనున్న మహాశక్తి యాగంలో భాగంగా ఏడు రోజుల్లోనే 100 కోట్ల కుంకుమార్చన పూర్తికానుందని తెలిపారు. 1000 కోట్ల కుంకుమార్చన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఈ భూమ్మీద ఇప్పటివరకు జరగని కార్యక్రమం ఇక్కడ జరుగుతుంది అన్నారు. ఒకే దీక్ష వస్త్రంతో, ఒకే ఆలోచనతో, ఈ దేశంలో ఏ రాష్ట్రం చేసుకోని భాగ్యం కాకినాడ చేసుకుంది. అదే మహాశక్తి యాగం. ఇది ఒక్కసారి కాదు, ఒక రోజు కాదు, కానీ ఎన్నిసార్లు జరిగిన ఒకే మనస్తత్వంతో ఒకే దీక్షా వస్త్రంతో, ఒకే మంత్రంతో, ఒకే ఆలోచనతో, ఒకే సంకల్పంతో మనందరం 1000 కోట్ల కుంకుమార్చన పూర్తి కావాలని కోరుకుంటున్నాం. ఆ శక్తిని మనకు ఇవ్వాలని అమ్మవారిని పూజించాలి. ఈ ప్రాంగణం ఎర్ర చీరలు, కాసాయ వస్త్రంతో అమ్మవారి నామంతో కదం తొక్కుతుంది అన్నారు. మహాశక్తి యాగం అంటే అన్ని యాగాలలా యాగం అనుకున్నాను. మొట్టమొదటిసారి కొద్దిగా అర్థం అయింది. రెండోసారి చాలా వరకు అర్థమైంది. మూడోసారి అందరూ అర్థం చేసుకునేలా మీరు తయారయ్యారు అని అన్నారు. ఆశ్రమం కట్టడం అన్నది కాదు నా లక్ష్యం. ఈ భూమి మీద మహా శక్తితో కూడుకున్న క్షేత్రం కావాలని నిరంతరం తపస్సు చేస్తున్నాను. ఈ సృష్టిలో జరగని పని ఒకటి చేసి పోవాలి. కోటి మందికి భోజనం పెట్టాలి. వెయ్యి కోట్ల కుంకుమార్చన చేయాలి అని సంకల్పిస్తున్నాను అన్నారు. నేరుగా పూజలో పాల్గొనలేని వాళ్లు లక్షల మంది ఆన్ లైన్ లో పాల్గొంటున్నారన్నారు.

36 వేల మంది రిజిస్ట్రేషన్లు చేయించుకున్న సరే అందరూ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనవచ్చునని తెలిపారు. అర్చన చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరికీ స్వయంగా కంకణాన్ని తానే ఇస్తాను అన్నారు. మా అమ్మగారి సంకల్పంతో వీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ 11 రోజులు అంకుటిత దీక్షతో అమ్మవారిని పూజించడానికి మంచి అవకాశం వచ్చింది అన్నారు. 3,200 మంది సేవకులు ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషి చేస్తున్నారన్నారు. మంచి సంకల్పంతో కృషి చేస్తే మీరు కోరుకున్నది జరుగుతుందని అన్నారు. కుంకుమార్చన ఒక తపస్సులో చేయాలని, ఎన్ని కష్టాలు పడినా జీవితంలో సంకల్పానికి మించిన బలం లేదన్నారు. ఈనెల 29వ తేదీన జరిగే "త్రికోటి మహా సరస్వతీ పూజ" వేల మంది విద్యార్థులతో ఉచితంగా చేయించేందుకు విస్తృత ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**అమ్మ అంటే ఎవరికీ ఇష్టం ఉండదు.**

అమ్మ అనే శబ్దము ఈ సృష్టిలో మాట్లాడలేని మూగజీవి కూడా అమ్మ అంటుంది. కాబట్టి అలాంటి అండపిండాలకి సకల సృష్టికి హరి హర బ్రహ్మాదులకి కూడా మూల కారణమైనది ఆ తల్లి. అలాంటి అమ్మవారిని మనం ఇక్కడ ఆహ్వానం చేసి ఆవాహన చేసుకుని స్థాపించుకున్న తర్వాత నేను ఆవిడని కోరింది ఒకటే 1000 కోట్ల కుంకుమార్చన చేయాలని ఒక సంకల్పం చేసానని స్వామి వారు అన్నారు. ఈ భూమ్మీద ఇప్పటి వరకూ జరగలేదు. ఇక్కడకు ఎందుకు నేను వచ్చానో, ఎందుకు ఈ కాకినాడ నాకు ఉండడానికి ఆశ్రయం ఇచ్చిందో తెలీదు కానీ నా లక్ష్యం ఒక్కటే. ఈ భూమి మీద ఒక మహా దివ్యమైనటువంటి ఒక మహా శక్తితో కూడుకున్న క్షేత్రం కావాలనే నిరంతర తపస్సు లోపల ఒక నన్ను తరుముతూ ఉండేటువంటి ఒక సంకల్పం. ఒక కోటి మందికి భోజనం పెట్టాలి. 1000 కోట్ల కుంకుమార్చన చేయాలి. ఇది నాకు ఇచ్చినప్పుడు ఇది ఒక సవిటి నేల మాత్రమే. ఈరోజు మంత్రమయమైనటువంటి నేల అయిపోయింది. ఇందులో ప్రతి ఇసకరేణువు శ్రీమాతా శ్రీ మహారాగ్ని శ్రీమత్ సింహాసనేశ్వరి ఇంతకంటే నా జన్మకు ధన్యం ఏం కావాలి. ఎవరైనా ఒక వంద కోట్లు ఇస్తే నేనేమయినా పట్టుకుపోతానా, నేను పట్టుకుపోను, మీరు పట్టుకుపోరు మీకంటే సరే వెనకాల భార్య పిల్లలు భర్త ఉంటారు వాళ్ళకి ఏదో మీరు సంపాదించిన ఆస్తో ఏదో ఇవ్వాలని ఉంటుంది నాకు ఏముంది ఇవ్వడానికి. నా టార్గెట్ సంపాదించడం, కూడబెట్టడం, లోపల పెట్టడం కాదు అమ్మవారికి ఒక అద్భుతమైనటువంటి క్షేత్రం. భారతదేశంలో లేని ఒక క్షేత్రం చేయాలనుకున్నా అమ్మవారు అది చేయించింది. ప్రపంచంలో ఇప్పటిదాకా భూమి మీద జరగని 1000 కోట్ల కుంకుమార్చన చేయాలని సంకల్పించాను. మూడోసారి మీ అందరినీ చెయ్యి పట్టి నడిపించుకొని తీసుకొచ్చి ఇక్కడ కూర్చోబెట్టింది.

**అంతా అమ్మే**

ప్రతి స్త్రీ మూర్తి మనం పుట్టేటప్పుడు భర్తతో రాలేదు. వెళ్లేటప్పుడు భర్తతో వెళ్ళం. పుట్టేటప్పుడు భార్యతో రాలేదు. వెళ్ళేటప్పుడు భార్యతో వెళ్ళం. కానీ పుట్టేటప్పుడు అమ్మతో వచ్చాము. వెళ్లేటప్పుడు అమ్మ దగ్గరికి వెళ్తాం. మనం అమ్మని విడిచిపెట్టక్కర్లేదు అని నా ఒక్క మాటతో భర్త ఉన్నవాళ్ళు, భర్త లేని వాళ్ళు, పెళ్లి అయినవాళ్ళు పెళ్లి కాని వాళ్ళు, అందరూ కూడా ఒక్క మాట పట్టుకొని ఈరోజు ప్రత్యేకించి తెలుగు రాష్ట్రాల్లో అమ్మవారిని ఆరాధించడం మొదలు పెట్టారంటే నాకు ఎంత ఆనందం. ఒక్క మాటకి కొన్ని లక్షలమంది ఇళ్లల్లో పూజలు చేసుకుంటున్నారు.

**అంకుటిత దీక్షతో ప్రార్థన చేయాలి**

ఈ 11 రోజులు అకుంటిత దీక్షతో అమ్మవారిని ప్రార్థించాలని స్వామి వారు పిలుపునిచ్చారు. ఇది ఒక గొప్ప అవకాశం. మనకు శ్రీపీఠం కాకినాడలో ఇంత మంచి వేదిక దొరికింది. ఇక్కడ ప్రతి అణువులో అమ్మవారు కనపడుతుంది. ఇందులో ప్రతి స్తంభంలో, ప్రతి అణువులో, ప్రతి మనిషిలో, మట్టిలో, ఆవుల్లో, తాటాకులు యాగశాలలో ఇలా ఎక్కడ చూసినా మంత్రమే వినబడుతోంది. మనం తినే అన్నం కూడా మంత్రమే అన్నారు. అమ్మవారి యొక్క నామాన్ని ఉచ్చరిస్తూ రావాలని పిలుపునిచ్చారు. ఈ 11 రోజులు ఎంత తక్కువ మాట్లాడగలిగితే అంత మీ యొక్క వాక్యాన్ని తగ్గిస్తే మీ వాక్కుకి శక్తి వస్తుంది. 11 రోజులు మీరు ఆ శక్తిని కూడగట్టుకొని ఏదైనా ఒక మంచి సంకల్పం అనుకొని ఆ శక్తిని దానికి ప్రేరేపణ చేయండి ఆ సంకల్పం బలమైపోయి అది నెరవేరుతూ ఉంటుంది అన్నారు. ఎక్కువ మాట్లాడకుండా మితంగా మాట్లాడాలి. అది గొప్ప సాధన. దాన్ని వాక్ తపస్సు అంటారు. మాట్లాడే మాటల్లో తప్పు మాట కానీ, ఒక బూతు కానీ, ఒక తిట్టు కానీ లేకుండా అమ్మవారినే స్మరిస్తూ ఉండాలి అన్నారు.

**సంవత్సరంలో మూడు నవరాత్రులు**

చైత్రమాసంలో వచ్చేది వసంత నవరాత్రులు ఇలా సంవత్సరంలో మూడు నవరాత్రులు వస్తాయి. ఈ మూడు కూడా మూడు మహాశక్తుల యొక్క ఆవిర్భావం. వసంత నవరాత్రులో సరస్వతీ శక్తి అంటే జ్ఞానాన్ని ఇచ్చే శక్తి. వారాహి నవరాత్రులో గుప్త నవరాత్రులు. అప్పుడు వర్షాలు పడతాయి. వర్షం అంటే లక్ష్మీదేవి. వర్షం పడితేనే ఈ సృష్టి. వర్షం లేకపోతే మొత్తం ఎండిపోతుంది. సృష్టి ఏదైతే ఉందో అదిలక్ష్మి. అదిలక్ష్మి సంపదకి సంకేతమైనటువంటి నవరాత్రులు ఇది ఉండే ఇది సకలాన్ని చుట్టబెట్టగలిగే మహాశక్తిని ఆవిర్భవింపచేసుకునేటువంటి మహాశక్తి. నవరాత్రులు మొదటిది చైత్రమాసంలో జరిగే వసంత నవరాత్రి అది సరస్వతీ దేవి యొక్క జ్ఞానాన్ని ఆవిష్కరించుకునే శక్తి. అప్పుడు మనం సంకల్పం తీసుకుని 11 రోజులు దీక్ష చేసి శ్రీపీఠంలో జరిగే ఆ వసంత నవరాత్రిలో పాల్గొని కుంకుమార్చన చేసుకుని మీరు హాయిగా ఉంటే అప్పుడు మీ సంకల్పం నెరవేరుతుంది అని స్వామి వారు అన్నారు.

మనం గనుక దృఢంగా ఉంటే మన సంకల్పం మనల్ని ఏ స్థాయికైనా తీసుకెళ్ళిపోతుంది. సంకల్పంకి మించి గొప్పది ఏది లేదు. ఇన్ని వేల మంది మహాశక్తి యాగం పేరు చెప్పి 5 లక్షల మంది ఈ ప్రాంగణంలో భోం చేస్తున్నారు అంటే నా డబ్బు కాదు. నా సంకల్పం మాత్రమే. మహాశక్తి యాగం సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసులు ట్రాఫిక్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మహాశక్తి యాగం అత్యంత వైభవంగా జరుగుతున్న తరుణంలో వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వాహనాల దారి మళ్లింపు ప్రక్రియ నుంచి మొదలుకొని భక్తులు వచ్చి తిరిగి క్షేమంగా వెళ్లే వరకు ట్రాఫిక్ నియమ, నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. దాదాపు 100 మంది పోలీసు సిబ్బందితోపాటు శ్రీపీఠం వాలంటీర్ల సహాయ, సహకారాలతో పగడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ జరుగుతోంది. శ్రీ లలిత సంగీత కచేరి, కేరళ డప్పు కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహాశక్తి యాగానికి వచ్చిన వారందరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్న ప్రసాద ఏర్పాట్లు స్వయంగా స్వామీజీ పర్యవేక్షణలో జరిగాయి.

## అన్నయ్య సినీరంగ ప్రస్థానానికి నేటి తో 47 ఏళ్లు....



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** కొణిదెల శివ శంకర వర ప్రసాద్.. చిరంజీవిగా మారి నేటికి 47 ఏళ్లు. సరిగ్గా 47 ఏళ్ల క్రితం.. ఇదే రోజు 'ప్రాణం ఖరీదు' సినిమా విడుదలైంది. చిరంజీవిని వెండి తెరకు పరిచయం చేసిన చిత్రమది. ఆ తరవాత చిరంజీవి అంచలంచెలుగా ఎదిగి%8%' సుప్రీం హీరోగా, మెగాస్టార్ గా ఎదిగిన వైనం అందరికీ చిరపరిచితమే. ఒక్కో అడుగూ వేసుకొంటూ.. ఒక్కో మెట్టూ ఎక్కుతూ.. ఒక్కో ఇటుకా పేర్చుకొంటూ%8%' ఇప్పుడు ఏకంగా ఓ సామ్రాజ్యాన్ని స్థాపించారు మెగాస్టార్. ఇండస్ట్రీ రికార్డులు ఎలా కొట్టాలో, వాటిని ఎలా తిరిగరాయాలో చిరంజీవికి తెలిసినంతగా ఇంకెవ్వరికీ తెలీదేమో..? నటనలో, స్టైల్ లో, డాన్స్ లో, ఎంటర్టైన్‌మెంట్ పంచడంలో.. చిరు ఓ ప్రత్యేకమైన దారి ఏర్పాటు చేసుకొన్నారు. ఆ దారే%8%' చాలామంది హీరోలకు రహదారిగా మారి.. స్ఫూర్తిని పంచింది. మాస్ హీరో ఎలా ఉండాలో, ఎలా ఉంటాడో వెండి తెరకు చూపించిన స్టార్ చిరంజీవి. నేల, బెంచి, బాల్కనీ.. ఈ కేటగిరీలన్నీ ఏకం చేసి.. అందర్నీ అభిమానులుగా మార్చుకొన్న స్టార్ చిరంజీవి. అందుకే 47 ఏళ్ల ఈ ప్రస్థానం ఇంకా దిగ్విజయంగా సాగుతూనే ఉంది. ఈ ప్రయాణంలో 155 చిత్రాల్ని పూర్తి చేసుకొన్నారు. రాబోయే మూడేళ్లలో కనీసం మరో 5 సినిమాలైనా చేయగలరు. మెగాస్టార్ 50 ఏళ్ల పండగను.. ఇండస్ట్రీ అంతా ఘనంగా జరుపుకోవాల్సిన అవసరం ఉంది. ఆ తరుణం కోసం మెగాఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తన నటనా ప్రస్థానంలో 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తన అభిమానులకు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు చిరంజీవి. ప్రేక్షకుల ఆశీస్సుల వల్లే%8%' ఈ ప్రయాణం సాధ్యమైందని, తనకొచ్చిన అవార్డులు, రివార్డులూ, పేరు ప్రఖ్యాతులూ.. ఇవన్నీ అభిమానుల ఆశీర్వాదబలం వల్లే అని, ఇక ముందు కూడా ఈ అభిమానం, ప్రేమ ఇలానే కొనసాగాలని ట్వీట్ చేశారు చిరంజీవి.

## కోకనాడ చాంబర్ అధ్యక్షుడిగా గాదం మహేష్...



**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** 157 ఏళ్ల చారిత్రాత్మక గల ది కోకనాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా గాదం చంద్రశేఖర్ (మహేష్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కమర్షియల్ రోడ్లో ఉన్న కోకనాడ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఈ ఎన్నిక జరిగింది. మొత్తం తొమ్మిది మంది డైరెక్టర్లతో పాటు మరో ముగ్గురు సలహాదారులతో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఉపాధ్యక్షుడిగా ఏవి రంగారావు, డైరెక్టర్లుగా ఏకే విశ్వనాథం, సి నరసింహారావు, పీవీ రావు, ఎంఎస్ కుమార్, దంటు భాస్కర్, శ్రీరామ్ భగవతి, కెవిఎస్ సీతారాం సలహాదారులుగా పూర్వ ఛాంబర్ అధ్యక్షుడు వివి రాఘవులు (బాబు), ఎం సత్యనారాయణ, ఏవీ చలంలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చాంబర్ అధ్యక్షుడిగా ఎన్నికైన గాదం మహేష్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన కాకినాడ ఛాంబర్కు అధ్యక్షుడుగా అవడం తనకు ఎంతగానో ఆనందంగా ఉందన్నారు. గతంలో చైర్మన్గా పనిచేసిన వాళ్ల గౌరవాన్ని, ఛాంబర్ ప్రతిష్టను పెంచడమే లక్ష్యంగా నూతన కార్యవర్గంతో కలిసి పనిచేస్తానని చెప్పారు. ఛాంబర్లో ఉన్న అన్ని సంఘాలను కలుపుకొని సమన్వయంతో ఛాంబర్ ప్రతిష్టను నిలుపుతానని మహేష్ చెప్పారు. అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్, ఉపాధ్యక్షుడు రంగారావులతో పాటు డైరెక్టర్లను పలువురు అభినందించి పుష్పగుచ్చాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## మంగళవారం నుంచి తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ టోర్నమెంట్

**హైదరాబాద్ :** ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం నుండి 26 వ తేదీ వరకు తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ టోర్నమెంట్ జరగనుంది. హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ లో ఎన్ఎస్ఎల్ లక్సీ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ టోర్నమెంట్ ట్రోఫీని హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు బి వి కె రాజు ,ఖఉఎ అఖా అమన్దీప్ జోహ్లా క్రీడాకారులతో కలిసి లాంచ్ చేశారు . ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన గోల్ఫ్ క్రీడాకారులకు కోటి రూపాయల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు అమన్ దీప్ తెలిపారు . ఈ టోర్నమెంట్ లో ఒలంపిక్స్ లో పాల్గొన్న క్రీడాకారులతో పాటు జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు .

## 100 కోట్ల భూమి అక్రమ రిజిస్ట్రేషన్

**రంగా రెడ్డి :** అబ్దుల్లాపూర్ మెట్టు లో 100 కోట్ల విలువైన లక్ష గజాల భూమి అక్రమ రిజిస్ట్రేషన్ అయినట్లు సమాచారం.. స్థానిక బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, బ్యాంకు ఉద్యోగి సహా పలువురి పేర్ల పై అక్రమ రిజిస్ట్రేషన్ అయినట్లు సమయాచారం. నకిలీ ఆర్డీవో ప్రొసీడింగ్ ద్వారా అబ్దుల్లాపూర్ మెట్టు సబ్ రిజిస్టర్ ఆఫీసుల్లో రిజిస్ట్రేషన్ జరిగినట్లు గుర్తించారు. బాటసింగారం రెవెన్యూ పరిధి 376 లో 223 ఎకరాల్లో శ్రీమిత్ర డెవలపర్స్ భారీ వెంచర్ నిర్మాణం జరిగింది. శ్రీమిత్ర డెవలపర్స్ ప్రజా ప్రయోజనార్థం వదిలివేసిన లక్ష గజాల భూమిని స్థానిక లీడర్లు మింగేసారు. నకిలీ ఆర్డీవో ప్రొసీడింగ్ తో శ్రీమిత్ర డెవలపర్స్ డైరెక్టర్ దశరథ రామయ్య ద్వారా

# నాదేవుడు పవన్ కల్యాణ్‌కు పాదాభివందనాలు

రాజకీయ పునర్జన్మ ఇచ్చారు.. నగరంలో జనసేనను నూరుశాతం బలోపేతం చేస్తా..
మేయరు పదవి పవన్ నిర్ణయం.. ఓజీ ఓపెనింగ్స్ నభూతో నభవిష్యత్
మంత్రులు నాదెండ్ల, కందుల, పార్టీ నేత హరిప్రసాద్ కు కృతజ్ఞతలు.. పాత్రికేయుల సమావేశంలో సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్చార్జిగా మరోసారి నియమించి రాజకీయ పునర్జన్మ ఇచ్చిన తన దేవుడు,ఆరాధ్య దైవం,పార్టీ అధినేత పవన కల్యాణ్ కు కృతజ్ఞతలు పాదాభివందనాలు చెబుతున్నానని సిటీ ఇన్చార్జిగా పునర్నియామం జరిగిన అనుశ్రీ (అత్తి) సత్యనారాయణ వ్యాఖ్యానించారు.తమ ఇలవేల్పు కనకదుర్గాదేవి అని,తన దేవుడు పవన్ కల్యాణ్ ఆరాధ్య దైవం అమ్మవారిని అందుకే శ్రీ దేవీ నవరాత్రుల మహోత్సవాలు ప్రారంభమైన నేటి నుంచి తిరిగి రాజకీయ బాధ్యతలు చేపడుతున్నానని చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రిలో తనమీద, పార్టీమీద నమ్మకంతో మరోసారి ఇన్చార్జిగా అవకాశం ఇచ్చారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.గతంలో పార్టీ పరంగా వ్యక్తిగతంగా తెలిసిగాని,తెలియక గాని తాను పొరపాటు చేస్తే క్షమించి ఆదరించాలని ఆయన కోరారు.తన పునర్నియామకం విషయంలో ,రాజకీయంగా అన్ని విధాలుగా సహకరించిన మంత్రులు నాదెండ్ల మనోమర్, కందుల దుర్గేష్,పార్టీ నేత హరిప్రసాద్ కు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.సస్పండ్ అయిన నాటినుంచి,తనకష్టాల్లో కూడా తన వెన్నంటి ఉన్న వారందరికి,సహచర జనసైనికులు నాయకులు వీరమహిళలకు అనుశ్రీ సత్యనారాయణ కృతజ్ఞతలు తలిపారు. రాజమండ్రి సిటీలో జనసేన బలం ఏమిటనేది 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఓట్ల రూపంలో నిరూపించామని,2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపించి మరోసారి జనసేన ప్రభంజనం చాటి చెప్పామని ఆయన అన్నారు.ఇకపై సిటీలో జనసేనను నూరుశారం బలోపేతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కూటమిలో బాధ్యతగా ఉంటామని,ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తామని అనుశ్రీ చెప్పారు. కార్పొరేషన్ ఎన్నికల్లో మేయరు పదవి విషయంలో పవన్ కల్యాణ్ నిర్ణయం శిరోధార్యమని ఆయన అన్నారు. నామినేటెడ్ పదవులు పార్టీ చెప్పిన వారికి ఇవ్వాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ను కోరుతానని ఆయన చెప్పారు. పవన్ హీరోగా నటించిన ఓజీ సినిమా ఓపెనింగ్స్ నభూతో నభవిష్యత్ అని ఆయన అన్నారు.విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# కనకదుర్గ అమ్మవారి ఆలయాలను సందర్శించిన కుడుపూడి సత్తిబాబు

చైర్మన్ సత్తిబాబుకు విజయ దుర్గ ఫ్రెండ్ సర్కిల్స్ ఆధ్వర్యంలో సాదర స్వాగతం
తొలి రోజు ఇనుమడించిన దసరా ఉత్సవాల శోభ.. జైభవానీ గీతాల మధ్య పులకించిన భవాని భక్తులు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** నగరంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఏపీ శెట్టి బలిజ సంక్షేమం,అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు నగరంలో పలు అమ్మ వారి ఆలయాలను సందర్శించి కుని విశేష పూజలు నిర్వహించారు.ఈ నేపథ్యం లో నిర్వాహకులకు భక్తుల కు దసరా శుభాకాంక్షలు తెలిపారు.నగరంలోని 18వ వార్డు,అలాగే 19వ వార్డు పరిధిలోని ఆల్కట్ గార్డెన్స్ ప్రాంతంలో కొలువై ఉన్న కనక దుర్గ అమ్మవారి ఆలయాలను సందర్శించి, భవాని భక్తులకు వార్డు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 18 వ



వార్డులో జరిగిన కార్యక్రమంలో పాలిక సురేష్,గుత్తుల రమణ, పాలిక విజయ కుమార్, గుత్తుల ప్రసాద్,అలంకార్ శ్రీను,గుత్తిర్తి పాండురంగ, శివ తదితరులు పాల్గొన్నారు. కాగా 19 వార్డులో ప్రసాద్, కక్కల సాయి, బాడిద మేను కుమార్,బొంతు కొండయ్య,కక్కల సాయి, తదితరులు పాల్గొన్నారు. కాగా శానిటోరియం సమీపంలోని భవాని పురంలో సత్తి బాబు కనక దుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే లాలా చెరువు సెంటర్లో కొలువు దీర్చిన అమ్మ వారి ఆదాయాన్ని కుడుపూడి సత్తిబాబు సందర్శించారు. ఈ కార్యక్రమాలలో వీరమళ్ళ సత్తిబాబు,కోన సుబ్రహ్మణ్యం, చింతపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు ఊరట జీఎస్టీ తగ్గింపు
# మోడీ చిత్రపటానికి పాలాభిషేకంతో కృతజ్ఞతలు

**కొత్తపేట,విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వలన కొనుగోలు ధరలలో సామాన్య ప్రజలకు ఊరట కలిగిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ మోడీ చిత్రపటానికి కొత్తపేట కూటమి నాయకులు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ముఖ్యదిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ పరిపాలనలో దేశం ప్రగతి పథంలో కొనసాగుతుందని ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని బండారు శ్రీనివాస్ అన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోటీ పడుతూ మన దేశం ముందుకు వెళుతుందంటే దానికి మోడీయే కారణమని ఆయన



అన్నారు.రక్షణ వ్యవస్థను పటిష్ఠ పరిచారు.ఆర్టికల్ 379 రద్దు చేసి కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి కల్పించారు.ముస్లిం సాంప్రదాయాల్లో త్రిబుల్ తలాక్ విధానానికి స్వస్తి పలికారు.తన స్వీయ పరిపాలనలో ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకొని దేశ ప్రగతికి పాటుపడుతున్నారనిన్నారు.అయోధ్య రామ మందిరం నిర్మాణం చేపట్టి హిందువుల చిరకాల వాంఛ నెరవేర్చారు. హిందువుల అభిమానాన్ని చూరగొన్నరని అన్నారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లిన కారణంగా వారు హాజరు కాలేకపోయారని బిజెపి నాయకులు పాలూరి సత్యానందరావు తెలియ జేశారు.జివిస్టి తగ్గింపు అమలు చేసిన మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్ కనకేశ్వరరావు, పాలూరి జయప్రకాష్, కంఠం శెట్టి శ్రీనివాస్, గుబ్బల మూర్తి, విల్లా మారుతి, కంఠంశెట్టి చంటి, చిక్కం శివాజీ, అయినవిల్లి సత్తిబాబు, కోటిపల్లి దామోదరం, పెనుమల్ల అన్నవరం, అన్యం మునీష్, యండూరి పవన్, బూసి, విష్ణు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ నగర నూతన కమిటీ నియామకం

ఇది కష్టానికి...సమర్ధతకు దక్కిన గౌరవం
ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
కమిటీ సభ్యులను సత్కరించిన కూటమి పెద్దలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాజమహేంద్రవరం సిటీ నూతన కమిటీ నియామకం జరిగింది. ఈ మేరకు అందుకు సంబంధించిన ఉత్తర్వులు పార్టీ అధిష్టానం నుంచి నగర టీడీపీ కార్యాలయానికి రాగా మన రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పార్టీ కార్యాలయంలో వెల్లడిరచడం జరిగింది. నగర టీడీపీ అధ్యక్షుడిగా మజ్జి రాంబాబు, జనరల్ సెక్రటరీ బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకీ రామయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులు కంటిపూడి శ్రీనివాస్, కరగాని వేణు, మొకమాటి సత్యనారాయణ, కార్యదర్శులు కడలి రామకృష్ణ, ద్వారా పార్వతి సుందరి, మహ్మద్ అస్లం, కోశాధికారి శెట్టి జగదీష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది పార్టీ కోసం కష్టపడిన వారికి దక్కిన గౌరవమన్నారు. త్వరలోనే భారీ జనసందోహంతో ప్రమాణస్వీకార చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సంస్థాగతంగా తెలుగుదేశం పార్టీలోని కమిటీలు వేసుకోవడం ఆనవాయితీగా



జరిగే ప్రక్రియలో భాగమన్నారు. కమిటీ సభ్యులుగా నియమించాలని తాను ఏదో పేరు ఇచ్చేస్తే వారిని ఆమోదించేసే పరిస్థితిలో తెలుగుదేశం పార్టీ లేదన్నారు. అందరి ఆమోదంతో ఒక కమిటీని ఏర్పాటు చేసి వారి పేర్లను అధిష్టానానికి పంపిన తరువాత వారి నియామకం కోసం ఐవిఆర్ఎస్ కాల్స్ చేయడం జరిగిందన్నారు. అందరి ఆమోదంతోనే ఈ కమిటీ నియామకం జరిగిందని వెల్లడిరచారు. కాగా నూతన కమిటీ సభ్యులను నగర టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శాలువాలతో సత్కరించారు. నూతన కమిటీ సభ్యులు పార్టీ అధినాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే తమకు పదవు వచ్చేందుకు అనునిత్యం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుకు నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిక్కి నాగేంద్ర, యిన్నమూరి దీపు,నక్కా దేవివరప్రసాద్,కోసూరి చండిప్రియ,దాస్యం ప్రసాద్, కొల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించాలని రోడ్డెక్కిన పారిశుద్ధ్య కార్మికులు

విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసనలు...




**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదు అనే సంధాన ఉంది కొవ్వూరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి. రాష్ట్రమంతటా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఒకటి రెండు తేదీలలో జీతాల చెల్లింపులు జరిగినప్పటికీ కొవ్వూరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లింపులు చేయకపోవడంతో సోమవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు రోడ్ ఎక్కారు. విధులను బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం నందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సంఘం నాయకులు రవీంద్ర మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఒక నెల జీతాలు చెల్లించకపోతే రోడ్డుమీద పడవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఇంటి అద్దెలు, పిల్లల స్కూలు ఫీజులు, ఫైనాన్స్ లు, కరెంట్ బిల్లులు, ఇలా ఎన్నో ఆర్థిక ఒత్తిడిలకు గురవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు. గత నెల ఒకటో తేదీన చెల్లించవలసిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల జీతాలు ఇప్పటికీ చెల్లించకపోవడంతో దుర్భరమైన పరిస్థితిని అనుభవించాల్సి వస్తుందని రాష్ట్రమంతటా పారిశుద్ధ్య కార్మికులకు ఒకటి రెండు తేదీలలో జీతాలు చెల్లించినప్పటికీ కొవ్వూరు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లింపులో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. తక్షణమే జీతాలు చెల్లింపు చేయాలని పారిశుద్ధ్య కార్మికుల జీవితాలను రోడ్డున పడకుండా కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## "మీ కోసం పిజిఆర్ఎస్" వేదికలో
## 9 అర్జీలు స్వీకరించిన ఆర్డీవో రాణి సుస్మిత




**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** మీకోసం లో నమోదు అయిన అర్జీలని నిర్దేశ గడువు లోగా అర్జీదారుల సమస్యలు త్వరితముగా పరిష్కరించాలనీ కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత తెలియ చేశారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను డివిజన్ పరిధిలోని అధికారులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాణి సుస్మిత మాట్లాడుతూ, మీకోసం పి జి ఆర్ ఎస్ ద్వారా 9 అర్జీలు వచ్చాయని తెలిపారు. ప్రజలకు అత్యంత చేరువగా సుపరిపాలన అందించడానికి వివిధ స్థాయిలలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్జీల పరిష్కారంలో ఏదైనా జాప్యం అయితే సంబంధిత జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించి, క్షేత్రస్థాయిలో సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలు చూపి, అర్జీలు మరలా ఫిర్యాదు చెయ్యకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లేకుండా చూడాలన్నారు.

**మీకోసం వచ్చిన కొన్ని అర్జీలు:**

కొవ్వూరు పట్టణానికి చెందిన బొంత గంగారత్నం, వితంతు పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. కొవ్వూరు మండలం పసివేదల గ్రామానికి చెందిన దాసరి ప్రభాకర్, మా ఇంటి పక్కన ఉన్న మోహన్ అనే వ్యక్తి సౌండ్ బాక్స్ లో శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తున్నారని, సౌండ్ బాక్స్‌లతో అర్జీ సమర్పించారు. భూసమస్యలు, రీ సర్వే తదితర అంశాలపై అర్జీలు స్వీకరించడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన బర్రే ఆనంద్ కుమార్

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లాకు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన చేకూరి కీర్తి ని "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)"ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బర్రే ఆనంద్ కుమార్ గౌరవ పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. డైరెక్ట్ ఐఏఎస్ అధికారి జిల్లా కలెక్టర్ గా రావడం సంతోషించవలసిన విషయమని,అవినీతి రహితంగా జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే విధంగా జిల్లా కలెక్టర్ తోడ్పడతారని ఆశిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోగుల అర్జున్, కాకి శాంతి స్వరూప్, పెంటపాటి రామకృష్ణ పాల్గొన్నారు.



## దేవిచౌక్ అమ్మవారికి పురందేశ్వరి పూజలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక దేవీచౌక్ లో శ్రీశ్రీశ్రీ బాల త్రిపుర సుందరీ దేవి 92వ దేవీ నవరాత్రి మహోత్సవాల ప్రారంభం సందర్భంగా అమ్మవారిని రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి దర్శించుకుని పూజలు చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు.దేశ ప్రజల సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ జిఎస్టీ సరళీకృతం చేయడం,ఆర్థికంగా దేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెడుతున్నారని,ఆ అమ్మ ఆశీస్సులు ఆయనకు మెండుగా ఉండాలని పూజలు చేశారు.దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా దేవీ చౌక్ ఉత్సవ కమిటీ ఆమెను ఘనంగా స్వాగతించారు. అత్యంత వైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తున్న శ్రీదేవి ఉత్సవ కమిటీని ఆమె అభినందించారు. ఆమె వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు,పార్టీ నాయకులు క్షత్రియ బాలసుబ్రమణ్యం సింగ్,వీరవీరాంజనేయులు , తగరం సురేష్,కాలేపు సత్య సాయిరాం,యానాపు ఏసు,కిరణ్ కుమార్, హీరాచంద్ జైన్ తదితరులు ఉన్నారు.



## పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్...



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న పట్టణానికి చెందిన మందపల్లి డానియేల్‌ను రూరల్ సీఐ పీ.దొరరాజు అరెస్టు చేశారు. సోమవారం రూరల్ సీఐ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. సీఐ దొరరాజు మాట్లాడుతూ డానియేల్‌పై గతంలో నమోదైన కేసుకు సంబంధించి పరారీలో ఉండగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ఏవిఆర్ బి. ప్రసాద్ సూచనలతో, రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ పర్యవేక్షణలో నిందితుడిని పట్టుకున్నామని తెలిపారు. మండపేట బైపాస్ రోడ్డులోని స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ సమీపంలో ఉండగా, అతడిని అదుపులోకి తీసుకుని కోర్టుకు తరలించినట్టు తెలిపారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన కోరారు. గంజాయి నిర్మూలనకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాయవరం ఎస్సై డి.సురేష్ బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం ను కలిసిన ఎమ్మెల్యే వేగుళ్ళ,లీలాకృష్ణలు...

అసంతృప్తిగా ఉన్న రోడ్లను, డ్రైన్ లను పూర్తి చేయాలని కోరారు



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** మండపేట నియోజకవర్గంలో ఆసంతృప్తిగా ఉన్న రోడ్లు,పంచాయితీ రాజ్ సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని కోరుతూ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలా కృష్ణ సోమవారం అమరావతిలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కలసి వినతి పత్రం అందజేశారు. దీనిపై పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిచారని ఎమ్మెల్యే వేగుళ్ళ తెలిపారు...

## రావులపాలెం పోలీసు స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్ పి రాహుల్ మీనా



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** రావులపాలెం పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా , జిల్లా పై పట్టు సాదిస్తూ పలు పర్యటనలు చేస్తూ సోమవారం రావులపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పి.ఈ సంద్ధర్భంగా స్టేషన్ సిబ్బంది పనితీరు తెలుసుకొని, ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా, మానవతా దృక్పథంతో వ్యవహరించి, చట్టపరిధిలో వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. శాంతి భద్రతలపై, ట్రాఫిక్ నిర్వహణపై సూచనలను అందించడం జరిగింది.దసరా సందర్భంగా జరగబోవు ఉత్సవాలు, ఊరేగింపులలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగు చర్యలు చేపట్టాలని, చెడు నడతగల వారిపై నిఘా ఉంచాలని సూచనలను ఇవ్వడం జరిగింది.

## హిమాన్ను శుక్లా: గ్రీవెన్స్ డేలో "కామన్ మ్యాన్ కలెక్టర్"



**నెల్లూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** "అధికారుల గది తలుపు ముందు పడిపోయిన ఓ వృద్ధురాలిని చూసి కలెక్టర్‌గానే కాదు, మనిషిగా స్పందించారు హిమాన్ను శుక్లా." %-% ఈ వాక్యం నేడు నెల్లూరులో ప్రతి ఒక్కరి నోటి మాట అయింది. నేటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో తిక్కన భవనానికి వచ్చిన ఓ 80 ఏళ్ల వృద్ధురాలు, అలసటతో వాకిలి దగ్గర కుప్పకూలింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా అక్కడికి పరుగెత్తుకుంటూ వచ్చారు. ఆమె దగ్గర కూర్చుని, ఆమె చేతిలోని అర్జీని స్వయంగా తీసుకుని శ్రద్ధగా చదివారు. తప్పకుండా సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఆ దృశ్యాన్ని చూసి పక్కనే వున్న జాయింట్ కలెక్టర్ సి.సి. శ్రావణ్, నెల్లూరు డివిజన్ ఆర్డీవో అనూష, ఇతర అధికారులు ఆశ్చర్యపోయారు. ఇది కలెక్టర్ విధి నిర్వాహణకు మించిన , నిజమైన మానవత్వం అని అక్కడున్న ప్రతి ఒక్కరూ భావించారు. హిమాన్ను శుక్లా ఈ స్పందనకు "హాట్స్ ఆఫ్ టు ది కలెక్టర్" అంటూ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆయన చర్య ద్వారా "శంకరన్ లాంటి ప్రజాహిత కలెక్టర్లు ఈ రోజుల్లో కూడా ఉన్నారనే నిదర్శనం" అని పలువురు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవలే జిల్లా కలెక్టర్లను జాగ్రత్తగా ఎంపిక చేశారు. అందులో భాగంగా నెల్లూరుకు నియమించబడిన హిమాన్ను శుక్లా, బాధ్యతలు స్వీకరించిన మొదటి గ్రీవెన్స్ డే లోనే తన మానవీయ ధోరణితో "కామన్ మ్యాన్ కలెక్టర్" గా నిలిచారు.

## ప్రపంచవ్యాప్తంగా సేవలు అందిస్తున్న రోటరీ ఫౌండేషన్

**... డాక్టర్ రావు**




**కాకినాడసిటీ:విశ్వం వాయిస్ న్యూస్** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సీనియర్ సభ్యులు లంక సాయిబాబు రోటరీ ఫౌండేషన్ కు 100 డాలర్ ల విరాళం తాలూకు చెక్కును ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్ వి ఎస్ రావు చేతుల మీదుగా క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ అందజేశారు .డాక్టర్ ఎస్ వి ఎస్ రావు మాట్లాడుతూ రోటరీ ఫౌండేషన్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా సేవలను అందిస్తోందని చెప్పారు .ప్రతి సభ్యుడు 100 డాలర్ల చొప్పున రోటరీ ఫౌండేషన్కు విరాళం అందించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోటరీ క్లబ్బుల ద్వారా సమాజానికి శాశ్వత ప్రాజెక్టు లను నిర్మించి కార్యక్రమాలను నిర్వహిస్తున్నా రని చెప్పారు. రోటరీ ఫౌండేషన్ కు వెయ్యి డాలర్లు అందజేసిన సభ్యునికి పిహెచ్ఎఫ్ అనే ప్రత్యేక సభ్యత్వం కలిగిన పిన్ను తో పాటు సర్టిఫికెట్ కూడా అంతర్జాతీయ రోటరీ సంస్థ నుండి అందజేయపడుతుందని డాక్టర్ రావు వివరించారు. ఫౌండేషన్ సేకరించిన నిధుల ద్వారా పోలియో మహమ్మారిని ప్రపంచవ్యాప్తంగా నిర్మూలించిన ఘనత రోటరీకే దక్కుతుందని చెప్పారు .అయితే రెండు దేశాలలో పోలియో లక్షణాలు ఇటీవల కనిపించడం ద్వారా వాటిని కూడా సమూలంగా నిర్మూలించాలన్న దృఢ సంకల్పంతో రొటేరియన్లు ప్రతి ఏటా పోలియో వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని డాక్టర్ రావు గుర్తు చేశారు .రోటరీ ఫౌండేషన్కు ప్రతి ఒక్కరూ విరాళాన్ని అందచేయవచ్చని ఈ విషయాన్ని రొటేరియన్లు గుర్తించాల్సిందిగా సూచించారు. మిత్రుల ద్వారా కూడా ఫౌండేషన్కు విరాళాలను సమకూర్చాల్సిందిగా కోరారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ లో చాలామంది సభ్యులు పీహెచ్ఎఫ్ సభ్యత్వం పొందటం గర్వకారణంగా ఉందని డాక్టర్ రావు చెప్పారు.

రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ క్లబ్బులోని సభ్యులు ప్రతి ఒక్కరూ వంద డాలర్ల చొప్పున విరాళాన్ని అందించాల్సిందిగా కోరారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ డిడక్షన్ వ్యాన్ నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న మహిళలను క్యాన్సర్ బారిన పడకుండా రక్షించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ ప్రాజెక్టుకు చైర్మన్గా డాక్టర్ రామకృష్ణ వ్యవహరిస్తున్నారు అని చెప్పారు. ఫౌండేషన్ ద్వారా లభించిన మ్యాచింగ్ గ్రాంట్ తో ఈ క్యాన్సర్ డిడక్షన్ వ్యాన్ ను సమకూర్చామని వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా, కోశాధికారి ఉదయ చక్రవర్తి, అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి , శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత జి శ్యామ్ బ్లడ్ బ్యాంకు కమిటీ చైర్మన్ డాక్టర్ నవీన్ ముత్త, కార్యదర్శి మాచారెడ్డి, ఆర్ ఎ సి కమిటీ చైర్మన్ చిరంజీవి రెడ్డి ,చోడిశెట్టి పద్దరాజు, లంక సాయిబాబు, భూపేంద్ర, మాజేటి పవన్ ,ధర్మారెడ్డి ,బదిరెడ్డి వెంకన్న, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు

## గొల్లపాలెం టు కుయ్యేరు రోడ్డు ప్రారంభమెప్పుడు?

పాత టెండర్ల రద్దు చేస్తేనే నిర్మాణానికి మోక్షం కలిగేనా?...

మంత్రిగారు ఇప్పటికైనా పట్టించుకుంటారా?...




**కాకినాడకలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** కాజులూరు మండలం గొల్లపాలెం నుండి కుయ్యేరు వెళ్లే రహదారి గత ప్రభుత్వం హయాం నుండి పాడైపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఈ రహదారిపై దృష్టి సారించకపోవడం మంత్రి పరిపాలనా దక్షత స్పష్టమవుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఇదే నియోజకవర్గానికి మంత్రిగా ఉన్న వేణు ఈ రహదారిని పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక అనుకోకుండా తిరిగి మరలా ఇదే నియోజకవర్గానికి సుభాష్ మంత్రిగా అవకాశం దక్కింది. ఏలేశ్వరం రోడ్డుపై 27-6-25 తేదీ ఏఎస్ఆర్ జిల్లా గ్రీవెన్స్ లో ఏలేశ్వరం రోడ్డుపై ఫిర్యాదు చేయుట జరిగింది.ఎల్ ఆర్.నెం. 1105/చేందుబ్ ఎన్ డీ బి/ఫేస్ 1 /ఏ ఈ ఈ (టీ)2020 ది 20.5. 2025 కాంట్రాక్టర్ కి నోటీసు ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు.ఈ రోడ్డు నిర్మాణం జరగాలంటే స్వయంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి బాధ్యత తీసుకుంటే గాని ఈ రహదారి తో పాటు జి వేమవరం టు గొర్రిపూడి , కరప నుండి ఇంద్రపాలెం, పెద్దాపురం డివిజన్లో ఏలేశ్వరం టు జెడ్ అన్నవరం జంక్షన్, రాజుపాలెం రోడ్డు, రాజమండ్రి డివిజన్లో 4 రోడ్లు మొత్తం 9 రోడ్లు 2019 రేట్ల ప్రకారం సుమారు 160 కోట్లుగా యూనిట్ టెండర్ ఇవ్వటం జరిగింది. ఇందులో సుమారు 14 కోట్ల రూపాయల పనులు 2020-21 సంవత్సరంలో పనిచేసారు. కానీ నేటి వరకు పనిచేసిన కాంట్రాక్టరుకు బిల్లులు రాకపోవడం వలన పనిచేయడానికి ముందుకు రాకపోవడంతో గ్రామాలకు వెళ్లడానికి రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజల బాగు కోరే ఎమ్మెల్యేలు తుని, శంఖవరం, జగ్గంపేట కాకినాడ రూరల్, రామచంద్రపురం నియోజకవర్గం మంత్రి సుభాష్ ఈ సమస్యను సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకెళ్లి సత్వరం పరిష్కారం జరిపి గత పాలకులు చేసిన తప్పిదాన్ని మరల కూటమి ప్రభుత్వం చేయకుండా చర్యలు తీసుకోవాలని కాకినాడ రూరల్ మండలం తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకటరాము కాకినాడ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి...



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న శాశ్వత, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ అంబటి రాజారత్నం ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలలో భాగంగా సోమవారం విద్యుత్తు ఉద్యోగులు జిల్లా కేంద్రం అమలాపురంలో నిరసన చేపట్టారు. ఏపీ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నల్ల వంతెన నుంచి కలెక్టరేట్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద ప్లకార్డులు పట్టుకొని తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అంబటి రాజారత్నం, అంబేద్కర్ కోనసీమ జిల్లా జేఏసీ చైర్మన్ మట్టపర్తి వెంకటరమణ, జేఏసీ నాయకులు పిఎస్ఎస్ వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ కొంతకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 15 నుంచి 22 వరకు వివిధ రూపాల్లో నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. గడచిన కొన్నేళ్లుగా విద్యుత్ శాఖ సిబ్బందికి పెన్షన్, వేతన సవరణలు, భద్రతా నిబంధనలు, ప్రమోషన్లలో సమానత్వం వంటి అంశాల్లో ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయకపోవడం, సిబ్బందికి కనీస సదుపాయాలు కల్పించకపోవడం వల్ల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించడం, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. 2014, 2018, 2023లో తీసుకున్న సర్వీస్ రూల్స్ ప్రకారం బకాయిల చెల్లింపులు, సిబ్బంది భద్రతా పాత నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రమోషన్లలో సమానత్వం, వేతన సవరణలు, 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో కనీస సిబ్బంది నియామకం, వేతన సవరణలు, భత్యాలు వెంటనే అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఐక్యంగా పాల్గొని తమ హక్కులను సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు వేగుళ్ళ వీర్రాజు, అడపా వెంకట్, వీ యూ రాజ్ కుమార్, వారా అప్పారావు, విద్యుత్ ఉద్యోగులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## రావి చెట్టు సెంటర్లో శ్రీ దేవి నవరాత్రి మహోత్సవాలు...



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** మండపేట మున్సిపల్ లైబ్రరీ వద్ద రావి చెట్టు సెంటర్లో శ్రీ దేవి అమ్మవారిని ప్రతిష్ఠించారు. ఇక్కడ నవరాత్రి ఉత్సవాలను 18 సంవత్సరాలకు పైగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో తొలి రోజు దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా ఇక్కడ ప్రజలు విశ్వసిస్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకల్లో ప్రతి రోజు భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మ కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మొదలైన దసరా ఉత్సవాలు

ఈతకోట గ్రామంలోని శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో

ప్రారంభమైన శ్రీదేవి శరన్నవరాత్రులు

ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో

అమ్మవార్లకు నిర్వహించిన ప్రత్యేక పూజలు



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** .దుర్గమ్మ ఆలయంలో మొదలైన దసరా మహోత్సవాలు. మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి చెంతనే కొత్త సెంటర్ నందు కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో సోమవారం నుండి దసరా మహోత్సవాలు మొదలయ్యాయి దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అర్చకులు ఖండవిల్లి నారాయణచార్యులు (నాని) ఉదయం కలశస్థాపనతో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలను అత్యంత ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా అర్చకులు నాని ఆలయ కమిటీ చైర్మన్ వెలిగట్ల రామకృష్ణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి నవరాత్రులు సందర్భంగా అక్టోబర్ 2 విజయదశమి వరుకు దసరా మహోత్సవాలు ఘనంగా జరుగుతాయన్నారు మొదట రోజున మహిళలు కుంకుమ పూజలు ఆచరించా రన్నారు ప్రతీ రోజు అమ్మవారికి ప్రత్యేకంగా కుంకుమ పూజలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు భక్తులందరు పాల్గొని దర్శించుకుని అమ్మవార్ల అనుగ్రహం పొందాలన్నారు అమ్మవారి మాలధారణలతో దీక్షలు చేస్తున్న భవానీలు ఉపవాసాలతో దర్శించుకున్నారు.గ్రామ పెద్దలు భక్తులు ప్రజాప్రతినిధులు. అధికారులు అమ్మవార్లను దర్శించుకుని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. దేవి నవరాత్రుల సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా సర్వ సుందరంగా తీర్చిదిద్దారు దేవత మూర్తుల రూపాలతో ఏర్పాటు చేసిన మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులు రాత్రి వేళల్లో భక్తులను ఎంతగా ఆకట్టుకుంటున్నాయి ఆలయ దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాటు చేశారు

# ఎ.డి.ఆర్.సి. డైరెక్టర్ శివను సన్మానించిన జ్యోతుల శ్రీనివాసు




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడికి నుంచి తెలుగు దేశం పార్టీ అనుబంధ సంస్థ రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షుడుగా సేవలను అందిస్తూనే తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు ఛ మెంట్ కార్పోరేషన్ సభ్యులుగా నియమితులైన వెన్నా ఈశ్వరుడు (శివ)ను జనసేన పార్టీ కార్యదర్శి, సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాసు సోమవారం అభినందించారు. కత్తిపూడిలోని శివ స్వగృహంలో తన పార్టీ కార్యకర్తలతో కలిసిన శ్రీనివాసు శుభాకాంక్షలు తెలిపారు. వెన్నా శివకు పూలమాల వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహకరించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ వెన్నా శివ తెలుగుదేశం పార్టీలో 30 ఏళ్లుగా కొనసాగుతూ పార్టీకి, కార్యకర్తలకు, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిస్వార్థంగా అనేక రకాలుగా ఎనలేని సేవలను అందిస్తూ వస్తున్నారని జ్యోతుల శ్రీనివాసు ప్రశంసించారు. ఆ సేవలను పార్టీ గుర్తించినందునే ఆయనకు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ డైరెక్టరుగా నియమించారని పేర్కొన్నారు. ఇదేవిధంగా వెన్నా శివ అంచెలంచెలుగా ఎదిగి స్వయంకృషితో మరింత ఎన్నో ఉన్నత పదవులను అలంకరించాలని జ్యోతుల శ్రీనివాసు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామానికి చెందిన శాఖ సురేష్, జ్యోతుల వాసు, కందా శీనివాస్, కాపారపు వెంకటరమణ, మంతెన గణేష్, సఖినాల లచ్చబాబు తదితరులు ఉన్నారు.

# న్యాయవాదుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

**న్యాయవాదుల డెత్ బెన్ఫిట్ ఫండ్ రూ.10లక్షలు కుటుంబానికి ఇవ్వాలి...**

**జూనియర్ న్యాయవాదులకు రూ.10వేలు చొప్పున 5 ఏళ్ళు ఇవ్వాలి....**

**న్యాయవాదులు అందరికీ రూ.10లక్షలు ఆరోగ్య బీమా కార్డులు ఇవ్వాలి...**





**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** న్యాయవాదుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.ఏ) ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. కాకినాడ బార్ అసోసియేషన్ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు ఐ.ఎల్.ఏ. నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రంను సమర్పించారు.నిరసన కార్యక్రమంలో కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డెత్ బెన్ఫిట్ ఫండ్ కుంబాలకు రూ.10లక్షలు ఇవ్వాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఇండియన్స్ లాయర్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.ఏ) ఉమ్మడిజిల్లా అధ్యక్షులు టి.ఫృధ్వీరాజ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం, స్టేట్‌బార్ కౌన్సిల్ విఫలమయ్యాయని ఆరోపించారు. అదే విధంగా అర్హులైన న్యాయవాదులకు రూ.10లక్షలు ఆరోగ్య బీమా కార్డులు మంజూరు చేయాలని, జూనియర్ న్యాయవాదులకు రూ.10వేలు చొప్పున ఐదేళ్ళపాటు స్టై ఫండ్ తక్షణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఐ.ఎల్.ఏ. జిల్లా ఉపాధ్యక్షులు కోలా శ్రీహరిరావు మాట్లాడుతూ ప్రభుత్వం నోటరీ న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని, మ్యాచింగ్ గ్రాంటును విడుదల చేయాలని కోరారు. ఐఎల్ఏ జిల్లా మహిళా కన్వీనర్ డాక్టర్ వై.వసంతకుమారి మాట్లాడుతూ న్యాయశాఖ ఉద్యోగాలలో మహిళలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెక్కపల్లి వీరభద్రరావు, ఐ.ఎల్.ఏ. జిల్లా నాయకులు పిల్లి శ్రీనివాస్ గౌడ్, మంగా వెంకట శివరామకృష్ణ, జె.వి.రమణ, ఎం.సరోజిని, బండి నరేంద్ర, నాగభూషణం, పంతగడ అప్పారావు, బి.వి.రమణ, చక్రవర్తి,అశోక్, అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు

# పెదమల్లాపురం గిరిజన మండలం ఏర్పాటు చెయ్యండి

**అసెంబ్లీలో గళం వినిపించిన ఎమ్మెల్యే సత్య ప్రభ**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని 58 గిరిజన గ్రామాలనూ కలపి ఒక ప్రత్యేక గిరిజన మండలం ఏర్పాటు చెయ్యండని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభలో సోమవారం కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోరుతూ పలు ప్రతిపాదనలు చేయగా అందులో గిరిజన ప్రాంతాల పలు సమస్యలు ప్రధానంగా ఆమె ప్రస్తావించారు. గిరిజనుల పక్షాన ఆమె మాట్లాడుతూ... ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని 58 గిరిజన గ్రామాలనూ ఐటీడీఏ పరిధిలో చేర్చాలి. వీటిని అన్నింటినీ కలపి పెదమల్లాపురం కేంద్రంగా ఒక కొత్త గిరిజన మండలాన్ని ఏర్పాటు చేయాలి. ఈ 58 గిరిజన గ్రామాలూ పూర్తిగా ఇటు మైదాన ప్రాంతానికి, అటు గిరిజన ప్రాతానికీ చెందక గిరిజన ఉప ప్రణాళికా ప్రాంతం, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్ మెంట్ ఏజెన్సీ - ఐటీడీఏ), గిరిజన సహకార సంస్థ (గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్ - జిసిసి) ల సదుపాయాలు, గుత్త పెట్టుబడిదారీ సంస్థల సామాజిక బాధ్యత నిధులు (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటి ఫండ్స్ - సిఎస్ఆర్ ఫండ్స్), స్వచ్ఛంద సంస్థల (నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ ఎన్.జీ.ఓ) సహకారం వంటి అనేక అవకాశాలు గిరిజనులకు అందడం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పరిస్థితుల వలన విద్య, వైద్య సౌకర్యాలు, త్రాగు, సాగు నీరు, రహదారులు, కుల ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సదుపాయాలు, మౌలిక వసతులు అందక గిరిజనులు సామాజికంగా, ఆర్ధికంగా, రాజకీయంగా వెనుకబడి పోతున్నారని ఆమె తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో తప్పుడు తీర్మానాలు చేయించి, అమాయక గిరిజనుల హక్కులను హరించారని, ఆ కాలంలో రహదారులు, త్రాగు నీరు, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్యం, రైతాంగం, చెక్‌డ్యాములు, జిసిసి కార్పొరేషన్ వంటి అంశాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆమె అసెంబ్లీ సాక్షిగా విమర్శించారు. అయితే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గిరిజన గ్రామాల్లో రహదారులు, మౌలిక వసతులు, సమస్యల పరిష్కారం ఒక్కొక్కటిగా ప్రారంభం అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం విద్య, వైద్య సౌకర్యాలను వికేంద్రీకరణ చేసి ప్రతి గిరిజన గ్రామానికి అందుబాటులో ఉంచాలి. పూర్వం రద్దు చేసిన పెదమల్లాపురం గిరిజన సహకార సంస్థ ఉప కార్యాలయాన్ని పునరుద్ధరించి, గిరిజనులకు అటవీ ఉత్పత్తుల విక్రయ సౌకర్యాన్ని కల్పించాలి. చెక్ డ్యాములు, సాగునీటి ప్రాజెక్టులను పునరుద్ధరించాలి. గిరిజనులకు ట్రైకార్ లోన్స్, వ్యవసాయ పరికరాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాలని ఎమ్మెల్యే సత్యప్రభ కోరారు. గిరిజనులు అమాయకులు. కష్టపడే వారు. వారిని సంరక్షించడం, అభివృద్ధి దిశగా నడిపించడం మనందరి బాధ్యత. అందువల్ల మా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని 58 గిరిజన గ్రామాలనూ ఐటీడీఏ పరిధిలో చేర్చాలని ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని బలంగా కోరుతున్నాను" అని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ తన వాణీని వినిపించారు.

# కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టి వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు

**ప్రధానమంత్రి మోడీ గారు కేంద్ర ప్రభుత్వం చేసిన మరో మోసం**

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సంగిశెట్టి జగదీశ్వరరావు**

**హైదరాబాద్ :** జీఎస్టీ వల్ల దేశానికి ఏదో ఒరగబెట్టినాము, పేద ప్రజలకు న్యాయం చేసినామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గొప్పలు చెప్పుకోవడం వింతగా ఉందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సంగిశెట్టి జగదీశ్వరరావు పేర్కొన్నారు. 2017 లో వన్ నేషన్ వన్ టాక్స్ అని నినాదంతో వచ్చి, ఐదు స్లాబుల ద్వారా బ్రిటిష్ వారు ఏ విధంగానైతే ఉప్పుపై టాక్స్ వేసి ప్రజల నడ్డి విరిచినారు. అదేవిధంగా మోడీ గారు కూడా పేద ప్రజలు వాడే నిత్యవసర వస్తువుల పైన, ఉప్పు పైన కూడా జిఎస్టి టాక్స్ వేసి బ్రిటిష్ వారిని తలదన్నే విధంగా పేద ప్రజలను దగా చేసాడని ఇమర్శించారు. ఈరోజు వస్తువుల పైన ఏడు నుండి 16% వరకు టాక్స్ తగ్గించినారంటే 2017 నుండి 2025 వరకు 8 సంవత్సరాలు పాటు ప్రజలపై భారం మోసి దోపిడీ చేసిందని ఎవరని నేను ప్రశ్నిస్తున్నాను. దానికి నిదర్శన మన్నారు. 2017 లో 90 వేల కోట్ల టాక్స్ వసూలు ఉన్న జీఎస్టీ 2025 సంవత్సరం వచ్చేవరకు లక్ష డెబ్భై తొమ్మిది వేల కోట్ల రూపాయలు వసూలు చేసినారంటే ఎంత దోపిడీ జరిగిందో ప్రజల ఆలోచించాలన్నారు.ఉంటే సుమారు పది లక్షల కోట్లు పేద మధ్యతరగతి ప్రజల నుండి జీఎస్టీ రూపంలో వసూలు చేసి ప్రజల వెన్నుపూస విరిసినాడు మోడీ కాని ఈరోజు తగ్గించిన టాక్స్ కూడా పేద ప్రజల పైన పెద్దగా ఉపయోగం ఏమి ఉండదు సంవత్సరానికి 48 000 కోట్ల రూపాయలు టాక్స్ తగ్గినట్టు అంచనాలు ప్రభుత్వం చెబుతోంది. కానీ ఇది మొత్తం జిహెచ్డీ వసూల్లో సంవత్సరానికి 22 లక్షల కోట్ల రూపాయల లో చాలా చిన్న భాగ మని పేర్కొన్నారు. పెట్రోల్ డీజిల్ పై ప్రతి సంవత్సరం రెండు లక్షల 50 వేల కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారం వేస్తుంది. ఇప్పటివరకు మోడీ ప్రభుత్వం పెట్రోల్ పై వేసిన టాక్ను ప్రజల నుండి పేద ప్రజలు, మధ్యతరగతి ప్రజల నుండి వసూలు 27 లక్షల కోట్ల రూపాయలు. ఇప్పుడు జీఎస్టీ టాక్స్ తగ్గడం వల్ల పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డది అని చెప్పి జబ్బలు చేరుచుకుంటున్నారు. ఇది ఒకవేళ ప్రజలకు ఉపయోగపడ్డా సంవత్సరానికి 48 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం చెప్పే అంచనా. కానీ మోడీ ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ ఈరోజు రష్యా నుండి తెప్పిస్తున్నారని దాంట్లో 40% డిస్కౌంట్ వస్తున్నది ప్రజలకు డిస్కౌంట్ ఇవ్వకుండా బ్రిటిష్ వారి కంటే దుర్మార్గంగా పేద ప్రజలపై టాక్స్ వసూలు చేస్తున్నారు. పెట్రోల్ పై 27 లక్షల కోట్ల రూపాయలు వసూలు చేసిన టాక్స్ పై వచ్చిన డబ్బులు ప్రజలకు ఉపయోగపడ్డాయి అంటే మోడీ గారి దృష్టిలో ప్రజలు అంటే కార్పొరేట్ సెక్టర్లు, పెద్ద ఇండస్ట్రీస్ లు , వాళ్లకు మాత్రం 17 లక్షల కోట్ల రూపాయల లోన్లు మాఫీ చేయడం జరిగింది. మిగతా మధ్యతరగతికి ఎంఎస్ఎంఈ లకు పేద ప్రజలు హౌస్ లోన్స్ పైన, వెహికల్స్ లోన్స్ పైన, మిగతా లోన్ల పైన ఒక్క పైసా కూడా తగ్గించకుండా ఇటు పేద, మధ్యతరగతి, ప్రజలని రైతులని ,విద్యార్థులని, మహిళలను ,అందరిపై భారం మోపుతూ గొప్ప ప్రధానమంత్రి దేశంలో పరిపాలిస్తున్నాడని గొప్పలు చెప్పుకో వడం తప్ప ప్రజలు చేసింది ఏమీ లేదు. జీఎస్టీ తీసుకురా వడం వల్ల దేశంలో ఫెడరల్ వ్యవస్థను కూడా మోడీ ప్రభు త్వం దెబ్బతీసింది.భారతదేశంలో 2017లో అమలు చేసిన వస్తువులు మరియు సేవల పన్ను (జీఎస్టీ) కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రాల మధ్య ఫెడరల్ వ్యవస్థకు గణనీయమైన ప్రభావం చూపింది. ఇది పన్ను విధానాల్లో కేంద్రీకరణను పెంచి, రాష్ట్రాల ఆర్థిక స్వాయత్తాన్ని తగ్గించింది, ఫలితంగా కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో అసమతుల్యత ఏర్పడింది.జీఎస్టీ ముందు, రాష్ట్రాలు వాల్యూ యాడెడ్ ట్యాక్స్ (వ్యాట్), ఎక్సైజ్ డ్యూటీలు వంటి పరోక్ష పన్నులపై పూర్తి నియంత్రణ కలిగి ఉండేవి రాజ్యాంగం ఏడవ అనుసూచి లిస్ట్-ఎఎ ప్రకారం. కానీ జీఎస్టీతో ఈ అధికారాలు కేంద్రీకృతమై, రాష్ట్రాలు స్వతంత్రంగా పన్ను రేట్లు, మినహాయింపులు నిర్ణయించలేకపో తున్నాయి. ఇది రాష్ట్రాల ఆర్థిక విధానాల్లో స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్పులు చేయడానికి అడ్డంకిగా మారింది.జీఎస్టీ కౌన్సిల్ కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షతలో నిర్ణయాలు తీసుకుంటుంది, ఇక్కడ కేంద్రానికి 1/3 ఓటు బలం ఉండగా, రాష్ట్రాలకు 2/3. త్రైస్వర్గిక మెజారిటీ అవసరం కారణంగా కేంద్రం, రాష్ట్రాలను ప్రభావితం చేయగలదు. ఇది సహకార ఫెడరలిజాన్ని బలహీనపరచి, కేంద్ర ఆధిపత్యాన్ని పెంచింది.రాష్ట్రాలకు 14% వార్షిక పెరుగుదల హామీతో 5 సంవత్సరాలు భర్తీకరణ ఇచ్చారు, కానీ 2022 తర్వాత ఇది ముగిసిందన్నారు.. కోవిడ్ సమయంలో భర్తీకరణలో ఆలస్యము సుమారు రూ. 2.35 లక్షల కోట్ల నష్టం రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీశాయి. ఇప్పుడు రాష్ట్రాలు కేంద్ర బదిలీలపై మరింత ఆధారపడటం లేదా పెట్రోల్, డీజిల్ వంటి మినహాయింపులపై ఆధారపడటం పెరిగింది, ఇది ధరల అసమానతలకు దారితీస్తోంది.తెలంగాణకు జీఎస్టీ నష్టాల వల్ల జరిగిన అన్యాయం మరియు వెల్ఫేర్ స్కీమ్‌లపై ప్రభావం పడుతుంది.2025లో జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ కారణంగా తెలంగాణ రాష్ట్రం భారీ ఆదాయ నష్టానికి గురైంది. కేంద్ర ప్రభుత్వం 5%, 12%, 18%, 28% స్లాబ్‌లను 5% 18% మరియు 40%కి మాత్రమే కుదించడం, నిత్యావసరాలు, ఔషధాలు, ఆటోమొబైల్స్, సిమెంట్ వంటి వస్తువులపై పన్ను తగ్గింపులు ఇవ్వడం వల్ల రాష్ట్ర ఊు వసూళ్లలో 15% పతనం అవుతుంది.ఇది రాష్ట్ర ఆర్థికాలను దెబ్బతీసి, వెల్ఫేర్ స్కీమ్‌లు, ఆరోగ్యం, విద్యా, అభివృద్ధి వంటి కీలక రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఊు కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని బలంగా ప్రస్తావించారు.

**ఆదాయ నష్టాల వివరాలు**

2024-25లో మొత్తం నష్టం: ?7,000 కోట్ల వరకు. ఇది రాష్ట్ర ఊు ఆదాయంలో 15%కి సమానం.సగటు పన్ను రేటు పతనం: 14.4% నుండి 9.5%కి తగ్గడం వల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా ?6,000-10,000 కోట్ల నష్టం అంచనా వేసినారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రతిపక్ష రాష్ట్రాలలో ముఖ్యంగా శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న వెల్ఫేర్ స్కీములో ప్రజలకు చేరకుండా ఉండడానికి ఇది కుట్రలో భాగమే.ఒకవేళ నరేంద్ర మోడీ గారికి చిత్తశుద్ధి ఉంటే ప్రజల పైన ప్రేమ ఉండి భారం పడకుండా ఉండాలంటే, పెట్రోల్ పై వసూలు చేసే టాక్స్ ల నుండి కార్పొరేట్లకు 17 లక్షల కోట్ల రూపాయలు ఏ విధంగా అయితే మాఫీ చేసినాడో పెట్రోల్, డీజిల్ ని జిఎస్టి లోకి తీసుకొని రావడము లేదా పెట్రోల్ డీజిల్ పై వచ్చిన టాక్స్ లలో రాష్ట్రాలకు 50 శాతం కేటాయించడం చేస్తే ఆయన దేశభక్తి పైన ప్రజల పైనున్న ప్రేమ తెలియజేస్తుందని విమర్శించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి...


**......జిల్లా ఎస్పీ బిందు మాధవ్**



**కాకినాడ క్రైమ్:విశ్వం వాయిస్ న్యూస్** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమమునకు 51 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేసుకున్నారు ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు జరిసేశారు జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు.

## అంగీకార్ -2025 గోడపత్రిక ఆవిష్కరణ...

**....జిల్లా జాయింట్ కలెక్టర్**




**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** ప్రధానమంత్రి ఆవాస్ యోజన - అర్బన్(పీఎంఏవై) లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించే నిమిత్తం అంగీకార-2025 కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా జేసీ రాహుల్ మీనా.. హౌసింగ్ అధికారులతో కలిసి అంగీకార-2025 గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగీకార -2025 కార్యక్రమం జిల్లాలో ఈ నెల 04 నుంచి అక్టోబర్ 31 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పీఎంఏవై-అర్బన్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న ప్రయోజనాలు, పీఎం సూర్య ఘర్, నిర్మణ పనులు పూర్తైన ఇండ్లకు గృహ ప్రవేశాలు చేసి ప్రారంభించడం వంటి ఇతర సదుపాయాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం జరుగుతుందని జేసీ తెలిపారు. .కార్యక్రమంలో డీఆర్వో వెంకటరావు వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ.సత్యనారాయణ ఇతర హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దసరా ఉత్సవాలు....





**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** శ్రీ బాల త్రిపుర సుందరి అమ్మవారు ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారు విల్లంబులు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.కాకినాడ సూర్యారావుపేట వేంచేసిన్న శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు విల్లంబులు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి బాబ్జి, ఆలయ ఈవో వీర్రాజు చౌదరి, తెలుగుదేశం నాయకులు మోహన్ వర్మ తదితరులు అమ్మవారి తొలిదర్శనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా 11 రోజులు అమ్మవారి వివిధ రూపాల్లో దర్శనం జరుగుతుందన్నారు చండీ హెూమం, పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. దాతల సహకారంతో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పూర్తి సహకారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నేమాని సత్యనారాయణ, మల్లాడి రాజు, నాని, పాలిక సూర్య, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# మీరు రోజూ వాడే వంట నూనెలకు బదులుగా ఆవనూనెను ఉపయోగించండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..!



ఆవాలను మనం నిత్యం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. కూరలకు పోపు పెట్టేందుకు ఆవాలను వాడుతారు. ఇవి వేయడం వల్ల కూరలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆవాలను ఊరగాయ పచ్చళ్ల తయారీలోనూ ఉపయోగిస్తారు. అయితే ఆవాల నుంచి తీసే నూనెను కూడా కొందరు ఉపయోగిస్తుంటారు. ఆవ నూనెను కేవలం భారతీయులు మాత్రమే కాకుండా ఆసియా, ఐరోపా వంటి కొన్ని దేశాలకు చెందిన ప్రజలు కూడా ఎక్కువగానే ఉపయోగిస్తుంటారు. ఆవ నూనె ఘాటైన వాసనను కలిగి ఉంటుంది. కనుక దీన్ని ఉపయోగించేందుకు చాలా మంది అంతగా ఇష్టపడరు. కానీ ఆవనూనె మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఆవ నూనెలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమెగా 3, ఒమెగా 6 కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు రాకుండా అడ్డుకుంటాయి. ఆవనూనెలో ఆల్ఫా లినోలినిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని వాపులను తగ్గిస్తుంది.

**చర్మ సమస్యలకు..**

ఆవనూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇందులో అలైల్ ఐసోథియోసయనేట్ అనే సమ్మేళనం ఉంటుంది. దీని వల్లే ఆవనూనె ఘాటైన వాసనను కలిగి ఉంటుంది. ఈ సమ్మేళనం ఉండడం వల్ల ఆవనూనె యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక ఆవనూనెను రాస్తుంటే చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. గజ్జి, తామర వంటి చర్మ సమస్యల నుంచి బయట పడవచ్చు. ఆవనూనెలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఇతర సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. కనుక ఇవి శరీరంలోని వాపులను, నొప్పులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి బయట పడవచ్చు. ఆవనూనెను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థలో రసాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేస్తాయి. దీని వల్ల అజీర్తి తగ్గుతుంది. ఆకలి పెరుగుతుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. దీంతో పోషకాహార లోపం తగ్గుతుంది.

**శిరోజాల సంరక్షణకు..**

ఆవనూనెను మసాజ్ చేసేందుకు కూడా ఉపయోగిస్తారు. అనేక రకాల మసాజ్ థెరపీలలో ఆవనూనెను వాడుతారు. దీన్ని శరీరానికి రాసి మర్దనా చేయడం వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మానికి సహజసిద్ధంగా తేమ లభిస్తుంది. ఆవనూనెను శిరోజాలకు సైతం రాయవచ్చు. ఇది జుట్టును, కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆవనూనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి జుట్టు కుదుళ్లను సంరక్షిస్తాయి. జుట్టు కుదుళ్ల వద్ద ఉండే దురదను తగ్గిస్తాయి. దీంతోపాటు చుండ్రు సమస్య నుంచి బయట పడవచ్చు. ఆవనూనెను తరచూ ఉపయోగిస్తుంటే శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

**ఎలా వాడాలి..?**

ఆవనూనెను వంట చేసేందుకు ఉపయోగించవచ్చు. దీన్ని పలు రకాల కూరల్లో, ఊరగాయల తయారీలో వాడుతారు. వేపుళ్లకు కూడా ఉపయోగిస్తారు. కానీ ఆవనూనెతో వేపుళ్లు చేయకూడదు. ఆవనూనెను ఊరగాయల తయారీకి ఉపయోగించడం వల్ల ఎక్కువ కాలం పాటు నిల్వ ఉంటాయి. పప్పు లాంటి కూరలను చేసినప్పుడు ఆవనూనెను వేస్తే ఎంతో రుచిగా ఉంటాయి. ఆవనూనెను శరీరానికి బాగా పట్టించి మసాజ్ చేయాలి. గంట సేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా వారంలో కనీసం 1 లేదా 2 సార్లు చేస్తుంటే శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఆవనూనెను నేరుగా తీసుకోలేరు. కానీ కూరల్లో లేదా సలాడ్స్ పై చల్లి తీసుకోవచ్చు. ఒక టేబుల్ స్పూన్ ఆవనూనెను తీసుకుంటే 124 క్యాలరీల శక్తి లభిస్తుంది. 14 గ్రాముల కొవ్వులు, విటమిన్ ఇ వంటి పోషకాలు లభిస్తాయి. ఆవనూనెను ఇలా ఉపయోగిస్తుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# బీట్ రూట్ ఆకులను కూడా తినవచ్చు



బీట్‌రూట్‌ను తినడం వల్ల ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. బీట్ రూట్ మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తుంది. బీట్ రూట్‌ను నేరుగా తినవచ్చు లేదా జ్యూస్ రూపంలో అయినా తీసుకోవచ్చు. బీట్ రూట్‌తో కొందరు వంటలు కూడా చేస్తుంటారు. అయితే కేవలం బీట్ రూట్ మాత్రమే కాదు, దీని ఆకులు కూడా మనకు ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. బీట్ రూట్‌ను కొన్ని సార్లు మనం ఆకులతో సహా చూసి ఉంటాం. కానీ చాలా మందికి తెలియక ఆకులను తీసేస్తుంటారు. అయితే ఈ ఆకుల్లోనూ ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. బీట్ రూట్ ఆకులను కూడా మనం తినవచ్చు. వీటినే బీట్ గ్రీన్స్ అని కూడా పిలుస్తారు. ఇవి అనేక పోషక విలువలను కలిగి ఉంటాయి. బీట్ రూట్ ఆకులను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**పోషకాలు అధికం..**

బీట్ రూట్ ఆకుల్లో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం జరగకుండా చూస్తుంది. విటమిన్ కె వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వీటిల్లో ఉండే విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. బీట్ రూట్ లాగే వాటి ఆకుల్లోనూ ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తహీనత తగ్గేలా చేస్తుంది. ఈ ఆకుల్లో ఉండే క్యాల్షియం ఎముకలను ఆరోగ్యంగా మారుస్తుంది. బీట్ రూట్ ఆకుల్లోని మెగ్నిషియం కండరాలకు, నాడులకు బలాన్ని అందిస్తుంది. దీని వల్ల కండరాలు ప్రశాంతంగా మారుతాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. బీట్ రూట్ ఆకుల్లో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**కళ్లు, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

బీట్ రూట్ ఆకుల్లోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. బీట్ రూట్ ఆకులను తినడం వల్ల లుటీన్, జియాజాంతిన్ అనే పోషకాలు లభిస్తాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కళ్లలో శుక్లాలు ఏర్పడకుండా చూస్తాయి. దీని వల్ల వృద్ధాప్యంలోనూ కళ్లకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. బీట్ రూట్ ఆకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫైబర్ వల్ల మలబద్దకం తగ్గుతుంది. పొట్ట నిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**.జాగ్రత్తలు తప్పనిసరి..**

బీట్ రూట్ ఆకులను నేరుగా తినవచ్చు లేదా వండుకుని కూడా తినవచ్చు. ఇవి కాస్త మట్టి రుచి, వాసనను కలిగి ఉంటాయి. కానీ ఈ ఆకులు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. బీట్ రూట్ ఆకులను వండేముందు లేదా నేరుగా తినేముందు శుభ్రంగా కడగాల్సి ఉంటుంది. బీట్ రూట్ ఆకుల రుచి కాస్త పాలకూరను పోలి ఉంటుందని చెప్పవచ్చు. బీట్ రూట్ ఆకులను ఇతర కూరగాయలతో కలిపి కూడా వండుకోవచ్చు. సలాడ్స్‌లోనూ వేసి తినవచ్చు. సూప్‌లు, స్మూతీల వంటి వాటిలోనూ వేసి తీసుకోవచ్చు. బీట్ రూట్ ఆకులను 100 గ్రాములు తింటే కేవలం 22 క్యాలరీలే లభిస్తాయి. పిండి పదార్థాలు 4.3 గ్రాములు, ఫైబర్ 3.7 గ్రాములు, ప్రోటీన్లు 2.2 గ్రాములు ఉంటాయి. అలాగే విటమిన్లు కె, ఎ, సిలతోపాటు క్యాల్షియం, ఐరన్, మెగ్నిషియం, పొటాషియం కూడా అధిక మొత్తాల్లో ఉంటాయి. ఇక బీట్ రూట్ ఆకుల్లో ఆగ్జలేట్స్ అధికంగా ఉంటాయి కనుక కిడ్నీ స్టోన్లు, గాల్ బ్లాడర్ స్టోన్లు ఉన్నవారు ఈ ఆకులను తినకూడదు. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ బీట్ రూట్ ఆకులను తింటుటే అనేక లాభాలను పొందవచ్చు.



## కిస్మిస్ లను వేసి మరిగించిన పాలను రోజూ తాగండి..

# ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి..!

మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో పాలు ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తాయి. పాలలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. కనుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. పాలను తాగడం ఎంతో పురాతన కాలం నుంచి వస్తున్న ఆహారపు అలవాటు. పాలలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కనుకనే చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ పాలను తాగాలని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతుంటారు. అయితే పాలలో చక్కెర కలపకుండా కొన్ని కిస్మిస్‌లను వేసి బాగా మరిగించి అనంతరం ఆ పాలను తాగాల్సి ఉంటుంది. ఇలా పాలలో కిస్మిస్‌లను వేసి మరిగించి తాగడం వల్ల ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కిస్మిస్ పాలను తాగితే అనేక వ్యాధులు నయం అవుతాయని వారు అంటున్నారు.

**రక్తహీనతకు చెక్..**

కిస్మిస్‌లలో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల కిస్మిస్‌లను పాలలో వేసి మరిగించి తాగితే ఐరన్ ను పొందవచ్చు. ఇది హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీని వల్ల ఐరన్ లోపం తగ్గుతుంది. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. కిస్మిస్‌లను పాలలో వేసి మరిగించి రాత్రి పూట తాగితే మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. శరీరంలో ట్రిప్టోఫాన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది నిద్రను ప్రేరేపించే హార్మోన్. కనుక రాత్రి పూట కిస్మిస్ పాలను తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అయి నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. నాడీ మండల వ్యవస్థ ప్రశాంతంగా మారుతుంది. మరుసటి రోజు ఉదయం నిద్ర లేచే సరికి చురుగ్గా ఉత్సాహంగా ఉంటారు. రోజంతా శక్తిస్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు.

**మలబద్దకం ఉండదు..**

పాలలో కిస్మిస్‌లను వేసి మరిగించి తాగితే ఫైబర్ అధికంగా లభిస్తుంది. ఇది మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పాలలో క్యాల్షియం అధికంగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అందువల్ల పాలను ఇలా తాగితే ఎముకలు, దంతాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిస్మిస్‌లలోనూ అధిక మొత్తంలో క్యాల్షియం ఉంటుంది. దీంతోపాటు బోరాన్ కూడా లభిస్తుంది. అందువల్ల కిస్మిస్‌లను పాలలో వేసి మరిగించి తాగితే పెద్ద మొత్తంలో క్యాల్షియంను పొందవచ్చు. దీంతోపాటు బోరాన్ కూడా లభిస్తుంది కనుక ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

**ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి..**

కిస్మిస్ పాలను తాగడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ అధికంగా లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతోపాటు విటమిన్లు, మినరల్స్‌ను కూడా మనం పొందవచ్చు. ఇవన్నీ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లు తగ్గిపోతాయి. కిస్మిస్‌లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. కిస్మిస్‌లలో ఉండే ఫైబర్ మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఇలా కిస్మిస్‌లను వేసి మరిగించిన పాలను తాగుతుంటే అనేక లాభాలను పొందవచ్చు.

బిజినెస్ వాయిస్

## స్నో కింగ్డమ్‌లో దసరా దాండియా సంబురాలు



హైదరాబాద్ : దాండియా ఆటలు, బతుకమ్మ సంబురాలు ఒకే సారి చెయ్యలనుకుంటున్నారా అది కూడా మంచు సోయాగాల్లో ఆడి పాడి సరదాగా గడపాలనుకుంటున్నారా.. అయితే ఈ దసరాకి హైదరాబాద్ రావల్సిందే. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటే విదంగా స్నో కింగ్డమ్ సిద్ధమైంది. కొండాపూర్ శరత్ సిటీ మాల్ స్నో కింగ్డమ్ మంచు సోయాగాల్లో పిల్లలకు సరికొత్త థ్రిల్ అందించేలా ఏర్పాటు చేసింది. స్నో దాండియా పేరుతో హైదరాబాద్ వాసులకు 11 రోజులు పాటు మంచులో ఆటా- పాటలతో స్నో కింగ్డమ్ అలరిస్తుంది. దుర్గాదేవిని పూజిస్తూ దాండియా నృత్యాలు చేయడం గుజరాతీ, రాజస్థానీల ఆచారం. దసరా నవరాత్రుల సమయంలో ఎక్కువగా దాండియా ఆటలే కనిపిస్తాయి. అలాంటి దాండియా మంచులో చేస్తే ఎలా ఉంటుంది? అలాంటి ఉత్సాహాన్ని హైదరాబాద్ వాసులకు అందించేందకు స్నో కింగ్డమ్ సిద్ధమైంది. ఈ నవరాత్రులల్లో తొమ్మిది రోజులు.. దాండియా ఆట పాటలతో పాటు బతుకమ్మ సంబరాలతో సరికొత్త సోయగాలతో స్నో కింగ్డమ్ అలరించనుంది. దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న దసరా ఉత్సవాలుకు దేశ వ్యాప్తంగా సంస్కతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తు ఈ వేడుకలు నిర్వహిస్తుంది. కొండాపూర్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్లో ఈ బతుకమ్మ దాండియా వేడుకలను స్నో కింగ్డమ్ ఏర్పాటు చేసింది. ఇందులో మంచు ప్యాలెస్‌లు, మంచుతో కప్పిన పర్వతాలు, బ్లాక్ సీల్స్, ఓక్ చెట్లు, ఇగ్లూలు, ధ్రువపు ఎలుగుబంట్లు చూపరులను కట్టిపడేస్తున్నాయి. 32 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ స్నోకింగ్డమ్ ఏర్పాటు చేశారు. పెద్దలకు రూ.750, పిల్లలకు రూ.650 రూపాయలుగా టికెట్ ధర నిర్ణయించారు. మంచులో ఆడుకోవడం, టోబో గానింగ్, స్నో స్లైడింగ్, స్నో రాక్ క్లైంబింగ్, స్నో డ్యాన్స్ వంటి కార్యక్రమాలు ఉన్నాయి. దసరా పండుగ పురస్కరించుకొని ఇప్పుడు దాండియాను సైతం జోడించారు. అలాగే మంచులో ఆడుకోవడానికి అవసరవయ్యే సూట్ కూడా వాళ్లే ఇస్తున్నారు. మొత్తంగా మంచులో ఎంజాయ్ చేయడానికి దాండియా ఆడటానికి ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేకుండా..మన హైదరాబాద్ లోనే ఏర్పాటైన ఈ స్నోకిండ్ డమ్ మీకు మంచి వినోదాన్ని పంచుతుంది. దాండియా కేవలం అందరూ కలిసి ఆనందించడానికి ఆడుకొనే ఆటలు మాత్రమే కావని..ఇది ఆరోగ్యపరంగా, ఫిట్ నెస్ పరంగా ఎన్నో ప్రయోజానాలు ఉన్నాయని స్నోకింగ్ డమ్ మేనేజింగ్ డైరెక్టర్ పువ్వాడి హారిక తెలిపారు. దాండియా డ్యాన్ ఒత్తిడిని తగ్గిస్తుందని..ఈ దసరా నవరాత్రుల్లో 11 రోజులు..దాండియా ఆడి అలసిపోయి ప్రశాంతంగా నిద్రపోతారన్నారు. డాండియా ఒత్తిడి, ఆందోళన కూడా దూరం చేస్తుందంటున్నారు. అలాగే ఎంతో సరదాగా సాగే ఈ ఆట బత్తిడిని దూరం చేయడంతొ పాటు మానసికొల్లాసాన్ని కూడా అందిస్తుందని హారిక అన్నారు.

# పతనమైన స్టాక్ మార్కెట్లు..!

# కుప్పకూలిన ఐటీ స్టాక్స్!



భారతీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. ట్రంప్ కొత్త వీసా విధానం నేపథ్యంలో మార్కెట్లు పతనమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బీ వీసా వన్ టైమ్ ఫీజును సుమారు రూ.88లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. దాంతో ఐటీ దిగ్గజాల స్టాక్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 82,151.07 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఏ దశలోనూ మళ్లీ మార్కెట్లు కోలుకోలేదు. ముఖ్యంగా ఐటీ షేర్లు భారీగా పతనమయ్యాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%ujూ%), ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, కోఫోర్జ్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు భారీగా పడిపోయాయి. ఇంట్రాడేలో 82,583.16 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,997.29 పాయింట్ల వరకు పతనమైంది. చివరకు 466.26 పాయింట్లు పతనమై.. 82,159.97 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 124.70 పాయింట్లు తగ్గి 25,202.35 వద్ద ముగిసింది. దాదాపు 1,715 షేర్లు లాభపడగా.. 2,467 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం పడిపోయాయి. ఐటీ ఇండెక్స్ 2.7 శాతం, ఫార్మా 1.2 శాతం పతనం కాగా.. పవర్ ఇండెక్స్ 1.6 శాతం, చమురు, గ్యాస్ ఇండెక్స్ 0.4 శాతం, మెటల్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగాయి. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన షేర్లలో టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, సిప్లా ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. ట్రంప్ పాలసీ విధానంతో అనిశ్చితి నెలకొన్నది. హెచ్1బీ వీసా విధానం కీలకం. భారతీయ ఐటీ కంపెనీలకు యూఎస్ చాలా కీలకం. ఈ కంపెనీలు తమ ఆదాయంలో ఎక్కువ భాగం యూఎస్ మార్కెట్ నుంచే వస్తుంది. కంపెనీలు తమ ఉద్యోగులను యూఎస్ మార్కెట్‌లో ఆన్ సైట్‌లో చేసేందుకు పంపుతుంటాయి. దీనికి హెచ్1బీ వీసాలు అవసరం. ట్రంప్ ఈ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలే ఈ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. అయితే, కొత్త హెచ్1బీ దరఖాస్తుదారులకు మాత్రమే కొత్త ఫీజు వర్తిస్తుందని.. ఇప్పటికే ఉన్న వీసాదారులకు కాదని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. యూఎస్‌లోకి తిరిగి ప్రవేశించేందుకు అదనపు ఫీజులు ఉండవని.. ఇది ఐటీ కంపెనీలకు నష్టాలను పరిమితం చేస్తుంది. కానీ కంపెనీలు ఈ భారాన్ని క్లయింట్లకు బదిలీ చేయగలవా? అనేది అనిశ్చితి ఉన్నది. అయితే, శుక్రవారం భారత మార్కెట్లు ముగిసిన వెంటనే ట్రంప్ కొత్త వీసా విధానాన్ని ప్రకటించారు. ఆ తర్వాత సోమవారం మార్కెట్లు ప్రారంభం కాగానే ఐటీ స్టాక్ భారీగా పతనమయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. ఊహించినట్లుగానే ఐటీ స్టాక్స్ భారీగా పడిపోయాయి.

# రూ.200 లోపు రీచార్జ్.. రోజుకు 2 జీబీ డేటా

ప్రభుత్వ టెలికం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ కస్టమర్లను ఆకర్షించేందుకు కొత్త కొత్త, చౌకౌన ప్రీపెయిడ్ ప్లాన్లను ప్రవేశపెడుతూనే ఉంది. ఇటీవల అపరిమిత కాలింగ్, రోజువారీ డేటా, ఇతర ప్రయోజనాలతో రూ .199 రీఛార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది.

**రూ .199 రీఛార్జ్ ప్లాన్ ప్రయోజనాలు**

రూ.199 ప్రీపెయిడ్ ప్లాన్‌లో అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 2 జీబీ హై స్పీడ్ డేటా, 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. అదనంగా టెలికాం ఆపరేటర్ రీఛార్జ్ పై 2% తగ్గింపును కూడా అందిస్తోంది. ఆసక్తి ఉన్న వినియోగదారులు బీఎస్ఎన్ఎల్ వెబ్‌సైట్, సెల్ఫ్ కేర్ యాప్ ద్వారా మాత్రమే రీఛార్జ్ చేసుకోవచ్చు. ఇవి కాకుండా, బీఎస్ఎన్ఎల్ బడ్జెట్ ఫ్రెండ్లీ వినియోగదారుల కోసం కేవలం రూ .107 నుండి ప్రారంభమయ్యే ప్రీపెయిడ్ ప్లాన్లను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ 35 రోజుల వాలిడిటీతో వస్తుంది. ఇందులో 3 జీబీ హైస్పీడ్ డేటా, 200 ఫ్రీ వాయిస్ మినిట్స్ (లోకల్, ఎస్టీడీ, రోమింగ్) లభిస్తాయి. అదనంగా, రూ .141 ప్యాక్ కూడా ఉంది. ఇది 30 రోజుల పాటు రోజుకు 1.5 జీబీ, అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 200 ఎస్ఎంఎస్ లను అందిస్తుంది.



# పాక్‌ను చిత్తు చేసిన భారత్..

## గౌతం గంభీర్ పోస్ట్ వైరల్

దాయాది పాకిస్తాన్‌కు టీమిండియా మరోసారి తమ స్థాయి ఏమిటో చూపించింది. దూకుడైన ఆటతో 'చిరకాల ప్రత్యర్థి'కి చెక్‌పెట్టి .. పొట్టి ఫార్మాట్లో మరోసారి ఆధిపత్యాన్ని చాటుకుంది. కాగా ఆసియా కప్-2025 టోర్నీలో భాగంగా లీగ్ దశలో ఏడు వికెట్ల తేడాతో పాక్‌ను ఓడించిన భారత్.. తాజాగా కీలకమైన సూపర్-4 దశలోనూ సత్తా చాటింది. దుబాయ్ వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ సేన.. సల్మాన్ ఆఘా బృందాన్ని ఆరు వికెట్ల తేడాతో ఓడించింది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన భారత్.. పాక్‌ను నిర్ణీత 20 ఓవర్లలో 171 పరుగులకు కట్టడిచేయగలిగింది.

**అభిషేక్- గిల్ ధనాధన్**

ఇక లక్ష్య ఛేదనలో టీమిండియా మరోసారి తన మార్కును చూపించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ శుబ్‌మన్ గిల్ అద్భుత రీతిలో ఆకట్టుకున్నాడు. అభిషేక్ 39 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లు బాది 74 పరుగులు చేయగా.. గిల్ 28 బంతుల్లో 47 పరుగులు సాధించాడు. వీరికి తోడుగా తిలక్ వర్మ (19 బంతుల్లో 30) ధనాధన్ బ్యాటింగ్‌తో అలరించాడు. ఈ క్రమంలో 18.5 ఓవర్లలో నాలుగు వికెట్లు మాత్రమే నష్టపోయి టీమిండియా లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో టీ20 ఫార్మాట్లో పదిహేనుసార్ల ముఖాముఖి పోరులో టీమిండియా పాక్‌పై పన్నెండోసారి గెలుపు జెండా ఎగురవేసింది.



**దిగ్గజాలు లేకుండానే**

ఈసారి ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వంటి దిగ్గజాలు లేకుండానే యువ భారత జట్టు పాక్‌ను ఓడించడం విశేషం. ఈ నేపథ్యంలో టీమిండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్ జట్టు ప్రదర్శన పట్ల సంతోషం వ్యక్తం చేశాడు.

**ఫియర్‌లెస్..**

ఇన్‌స్టా స్టోరీలో "ఫియర్‌లెస్.. ఫియర్‌లెస్.. ఫియర్‌లెస్" అంటూ అభిషేక్ శర్మ, శుబ్‌మన్ గిల్‌లతో పాటు టీమిండియా ఫొటోను గంభీర్ షేర్ చేశాడు. తమకు భయం లేదు.. తిరుగు లేదు అన్నట్లుగా గంభీర్ ప్రత్యర్థి జట్లకు పరోక్షంగా హెచ్చరిక జారీ చేశాడు. ముఖ్యంగా మైదానంలో అతి చేసిన దాయాది పాక్‌కు తనదైన శైలిలో ఇలా కౌంటర్ వేశాడు.

## రెచ్చగొట్టే సంకేతాలు చేసిన హారీస్ రౌఫ్..

## పాక్ బౌలర్ ప్రవర్తనపై విమర్శలు



**దుబాయ్ :** ఆసియాకప్‌లో దాయాది పాకిస్థాన్ జట్టుపై ఇండియా పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. సూపర్ ఫోర్ మ్యాచ్‌లో ఆదివారం ఇండియా చాలా ఈజీగా విక్టరీ కొట్టేసింది. కానీ ఆ గేమ్‌లో పాకిస్థాన్ బౌలర్ హరీస్ రౌఫ్ అనుచితంగా వ్యవహరించాడు. తన ప్రవర్తనతో అతను విమర్శల పాలవుతున్నాడు. బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో.. గ్యాలరీలోని ప్రేక్షకులు కోహ్లీ.. కోహ్లీ అంటూ అరిచారు. ఆస్ట్రేలియాలో జరిగిన టీ20 వరల్డ్‌కప్‌లో జరిగిన సంఘటనను గుర్తు చేసే రీతిలో స్టాండ్స్‌లో ఉన్న ప్రేక్షకులు కేకలు పెట్టారు. అయితే ఆ సయమంలో హరీస్ రౌఫ్ అర్థం కాని రీతిలో కొన్ని సంకేతాలు ఇచ్చాడు. విమానం కూలుతున్నట్లుగా అతను తన చేతులతో సిగ్నల్స్ ఇచ్చాడు. చేతి వేళ్లతో 6-0 అని చూపించాడు. ఆ తర్వాత విమానం కూలుతున్నట్లు సంకేతం ఇచ్చాడు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత యుద్ధ విమానాలను కూల్చామన్న సంకేతాన్ని రౌఫ్ ఇచ్చినట్లు కొందరు విమర్శకులు అంటున్నారు. దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో శిక్షణ చేస్తున్న సమయంలో కూడా పాక్ ఆటగాళ్లు 6-0 సంకేతం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రాక్టీస్‌లో భాగంగా పాక్ క్రికెటర్లు ఫుట్‌బాల్ ఆడుతున్న సమయంలో ఓ బృందం 6-0తో ముందంజలో ఉన్నది. ఆ సమయంలో పాక్ ఆటగాళ్లు 6-0, 6-0 అంటూ అరవడం మొదలుపెట్టారు. భారతీయ జర్నలిస్టుల సమక్షంలో పాక్ క్రికెటర్లు కేకలు పెట్టినట్లు తెలుస్తోంది. ఏదో ఉద్దేశంతోనే పాక్ ఆటగాళ్లు అలా అరిచినట్లు కొందరు పసికట్టారు.

క్రీడా వాయిస్

## రైఫిల్ ఫైరింగ్ సెలబ్రేషన్..

## ఐ డోంట్ కేర్ అంటున్న పాక్ బ్యాటర్



దుబాయ్: పాకిస్థాన్ బ్యాటర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ ఆదివారం భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేసిన విషయం తెలిసిందే. ఆ బ్యాటర్ తన పవర్‌ఫుల్ స్ట్రోక్స్‌తో కాసేపు అలరించాడు. 45 బంతుల్లోనే అతను 58 రన్స్ చేశాడు. ఆల్‌రౌండర్ శివం దూబే బౌలింగ్‌లో అతను ఔటయ్యాడు. అయితే పాక్ జట్టుకు మంచి ఫౌండేషన్ ఇచ్చిన ఫర్హాన్.. హాఫ్ సెంచరీ స్కోరు చేయగానే సంబరాలు జరుపుకున్నాడు. బ్యాట్‌ను రైఫిల్‌లా ఎక్కిపెట్టి.. ఫైరింగ్ చేస్తూ తన హాఫ్ సెంచరీ ఫీట్‌ను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఏకే47 గన్‌తో ఫైరింగ్ చేస్తున్నట్లు ఎంజాయ్ చేశాడు. దీనిపై విమర్శలు వస్తున్నాయి. క్రికెట్‌లో ఫైరింగ్ సెలబ్రేషన్ ఏందని కొందరు నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. రైఫిల్ ఫైరింగ్ సెలబ్రేషన్‌పై కామెంట్ చేశాడు ఫర్హాన్. శ్రీలంకతో రేపు సూపర్ 4 మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో ఇవాళ జరిగిన మీడియా సమావేశంలో ఫర్హాన్ పాల్గొన్నాడు. గన్ ఫైరింగ్ సెలబ్రేషన్ గురించి ఎవరు ఏమి అనుకున్నా పట్టించుకోనన్నాడు. తనకు నచ్చినట్లు సెలబ్రేట్ చేసుకున్నట్లు చెప్పాడు. ఎవరేమనుకున్నా ఐ డోంట్ కేర్ అన్నాడు. ఒకవేళ మీరు సిక్సర్ల గురించి మాట్లాడితే, భవిష్యత్తులో అలాంటివి ఇంకా చూస్తారన్నాడు. సెలబేషన్ మాత్రం ఆ టైంలో అలా జరిగిపోయిందన్నాడు. 50 స్కోర్ చేస్తే సెలబ్రేట్ చేసుకోను అని, కానీ ఆ క్షణంలో తన మెదడులో ఆలోచన వచ్చిందని, అందుకే ఆ ఫైరింగ్ సెలబ్రేషన్ చేసుకున్నట్లు చెప్పాడు. తన సంబరాల గురించి ప్రజలు ఎలా మాట్లాడుకుంటారో చెప్పలేనని, కానీ మిగితా సందర్భాల్లో చాలా దూకుడుగా క్రికెట్ ఆడాలన్నాడు. ఇండియాతో ఆడినప్పుడే కాదు, ప్రతి సందర్భంలోనూ దూకుడుగానే ఆడాలన్నాడు. ఇటీవల తమ జట్టు పవర్‌ప్లేలో ఎక్కువగా వికెట్లను కోల్పోయిందని, ఆ సమస్యను పరిష్కరించుకోవాలన్నాడు. మొదటి ఆరు ఓవర్లలోనే వీలైనన్ని పరుగులు చేయాలన్నాడు. పవర్‌ప్లే ఓవర్లను ఉపయోగించుకోవడం లేదని, వికెట్లను చేజార్చుకుంటున్నామన్నాడు.



## 'నటుడిగా ప్రాణం పోసిన సినిమా': మెగాస్టార్ చిరంజీవి ట్వీట్

సినీ రంగంలో స్టార్ అనే హోదా చాలామందికి వస్తుంది. కానీ ఆ గుర్తింపును కెరీర్ మొత్తం కొనసాగించాలంటే అందరికీ సాధ్యం కాకపోవచ్చు. ఇక ఇండస్ట్రీలో మెగాస్టార్ అనిపించుకునే అదృష్టం కొందరికే ఉంటుంది. మన తెలుగు సినీరంగంలో అలాంటి ఘనత సొంతం చేసుకున్న హీరో ఆయనొక్కరే. మన టాలీవుడ్‌లో ఇప్పటికీ.. ఎప్పటికీ ఆయనే మెగాస్టార్. ఆయనే మన కొణిదెల శివ శంకర వరప్రసాద్ అలియాస్ చిరంజీవి. చిరంజీవి తన కెరీర్ మొదలుపెట్టి 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఎమోషనల్ పోస్ట్ చేశారు. 22 సెప్టెంబర్ 1978న ప్రాణం ఖరీదు ?అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యానని ట్వీట్ చేశారు. ఈ చిత్రం ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి మీ ముందు మెగాస్టార్‌గా నిలబెట్టిందన్నారు. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటానని పోస్ట్ చేశారు. చిరంజీవి తన ట్వీట్‌లో రాస్తూ..'22 సెప్టెంబర్ 1978 'కొణిదెల శివ శంకర వరప్రసాద్' అనబడే నేను.. ప్రాణం ఖరీదు.. చిత్రం ద్వారా 'చిరంజీవిగా' మీకు పరిచయం అయ్యి నేటితో 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ చిత్రం ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా , ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే... అందుకు కారణం నిస్వార్ధమైన మీ ప్రేమే కారణం. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవమర్యాదలు నావీ కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎల్లప్పటికీ ఇలాగే కొనసాగాలి అని కోరుకుంటూ... కృతజ్ఞతలతో మీ చిరంజీవి' అంటూ పోస్ట్ చేశారు. ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది.

## ప్రేమలో ఉన్నందుకు తగిన శాస్తి.. హీరోయిన్ ఆవేదన




రామ్ గోపాల్ వర్మ తీసిన 'వంగవీటి' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన నైనా గంగూలీ.. తర్వాత కూడా ఆర్జీవీ తీసిన 'డేంజరస్' అనే మూవీలో నటించింది. వీటితో పాటు జోహార్, మళ్లీ మొదలైంది, తగ్గేదే లే తదితర చిత్రాలతోనూ అలరించింది. గతేడాది ఈమె కన్నడలోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. అయితే తన బాయ్ ఫ్రెండ్ తనని వేధిస్తున్నాడని చెప్పి ఇన్ స్టాలో ఈమె పోస్ట్ పెట్టింది. అయితే ఎవరు ఏంటి అనేది మాత్రం బయటపెట్టలేదు. 'నా వ్యక్తిగత విషయాలు కొన్ని మీకు చెప్పే టైమ్ వచ్చింది. గత మూడేళ్లుగా నేను ఎక్కడా పనిచేయలేదు. దానికి ఓ కారణముంది. కానీ ఇప్పుడు అదెందుకో చెప్పేందుకు మీ ముందుకొచ్చాను. కోల్‌కతాకి చెందిన కొరియోగ్రాఫర్‌తో గత కొన్నేళ్ల నుంచి నేను రిలేషన్‌లో ఉన్నాను. కానీ ప్రేమలో ఉన్నందుకు నాకు తగిన శాస్తి జరిగింది. ప్రతిరోజూ శారీరకంగా, మానసికంగా టార్చర్ అనుభవిస్తున్నాను. ఆర్థిక ఇబ్బందులు కూడా చుట్టుముట్టాయి. అతడి ప్రియుడు త్వరలోనే బయటపెడతాను' అని నైనా గంగూలీ ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. కోల్‌కతాలో పుట్టిన నైనా.. మోడలింగ్ చేసింది. అలా రాంగోపాల్ వర్మ దృష్టిలో పడింది. హీరోయిన్‌గా పలు సినిమాలు చేసింది. మరి రిలేషన్?లో ఉండటం వల్ల మూవీస్ చేయకపోవడం, ప్రియుడు వేధింపులు చూస్తుంటే విషయం ఏదో పెద్దగానే ఉన్నట్లు కనిపిస్తుంది. మరి ఆ కొరియోగ్రాఫర్ ఎవరో ఏంటో నైనా చెప్తే అసలు విషయం ఏంటనేది క్లారిటీ రావొచ్చు.




## 'బ్రహ్మానందం' పాపులర్ డైలాగ్‌తో సాంగ్




ప్రియదర్శి నిహారిక ఎన్ఎమ్ కలిసి నటిస్తోన్న కొత్త చిత్రం 'మిత్ర మండలి'. కామెడీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు విజయేందర్ తెరకెక్కించారు. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాంగ్‌ను విడుదల చేశారు. 'జంబర్ గింబర్ లాలా' లిరిక్స్‌తో ఉన్న ఈ సాంగ్ అందరినీ మెప్పించేలా ఉంది. శ్రీనువైట్ల తెరకెక్కించిన 'వెంకీ' సినిమాలో గజాలా పాత్రలో బ్రహ్మానందం తన కామెడీతో అదరగొట్టారు. ఆ మూవీలో 'జంబర్ గింబర్ లాలా' అంటూ బ్రహ్మీ పాడే సాంగ్ ఇప్పటికీ సోషల్‌మీడియాలో తెగ వైరలవుతోంది. తాజాగా ఇదే లైన్‌తో ఏకంగా సాంగ్ లో వాడారు. హీరో ప్రియదర్శి, 'మ్యాడ్' ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం మిత్ర మండలి. ఆర్.ఆర్. ధ్రువన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే వ్యవహరిస్తున్నారు. 'మిత్ర మండలి' అనేది స్నేహం ప్రధానంగా నడిచే కథ. ఇది ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని అందించనుంది. అక్టోబర్ 16న ఈ చిత్రం విడుదల కానుంది.




## పవన్ కల్యాణ్ "ఓజీ" తుపాను మొదలైంది..

### ఫైనల్ ట్రైలర్‌తో మాస్ హంగామా !

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిన్న (సెప్టెంబర్ 21) జరిగిన ఓజీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ అభిమానులకు మరచిపోలేని తీపి జ్ఞాపకాన్ని అందించింది. ఈ ఈవెంట్‌లో ట్రైలర్ రిలీజ్ చేయాలని మేకర్స్ భావించిన పూర్తి వర్క్ కాకపోవడం వలన పోస్ట్ చేయాలని అనుకున్నారు. కాని పవన్ కళ్యాణ్ సూచన మేరకు అప్పటి వరకూ రెడీ అయిన ట్రైలర్‌ను అక్కడే విడుదల చేయడం జరిగింది. ఇక కొద్ది సేపటి క్రితం ఫైనల్ వెర్షన్ "ఓజీ" థియేట్రికల్ ట్రైలర్ విడుదలైంది. ఇది విడుదలవ్వగానే సోషల్ మీడియాను, సినిమా వర్గాలను పూర్తిగా షేక్ చేస్తోంది. దర్శకుడు సుజీత్ ఫుల్ మేకోవర్, తమన్ అదిరే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పవన్ కళ్యాణ్ పవర్‌ఫుల్ డైలాగ్స్, విలన్ లుక్స్ ఈ ట్రైలర్‌ను కొత్త రేంజ్‌కి తీసుకెళ్లాయి. ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ అవతారం, స్టైల్ , తమన్ మ్యూజిక్ , రిచ్ విజువల్స్ , క్లాస్ టు మాస్ పాకేజింగ్, చివర్లో పవన్ చెప్పిన "నా కొడకల్లారా..!" పంచ్ డైలాగ్ పూనకాలు తెప్పిస్తున్నాయి. ఈ డైలాగ్ విన్నవెంటనే అభిమానుల్లో గూస్‌బంప్స్ పుట్టించడంతో పాటు, ట్రైలర్‌కు ఊహించని రేంజ్‌లో బజ్ తీసుకొచ్చింది. గతంలో "లాస్ట్ పంచ్ మనదైతే వచ్చే కిక్కే వేరప్ప" లాంటి డైలాగ్ ఎంత హైప్ తీసుకువచ్చిందో, ఇదీ అదే స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.ఏపీ డిప్యూటీ సీఎం పదవి చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి ఈ స్థాయి మాస్ యాంగిల్ రావడం అభిమానుల్లో సంబరాలు తెచ్చిపెట్టింది. రాజకీయంగా బిజీగా ఉన్నప్పటికీ, పవన్ తన అభిమానుల కోసం, "ఓజీ" చిత్రాన్ని పట్టుదలగా తీసుకొని పూర్తి చేశాడు. సినిమా పై ఆయన ఉన్న డెడికేషన్ ట్రైలర్‌తో తెలిసిపోతుంది.

ప్రస్తుతం "ఓజీ" ట్రైలర్ ట్రెండింగ్‌లో టాప్‌లో ఉంది. ట్విట్టర్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ప్రతి ప్లాట్‌ఫామ్‌లోనూ "ఓజీ" ట్రైలర్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలామంది ఫ్యాన్స్, సినీ విశ్లేషకులు ఒకే మాట అంటున్నారు .."ఇది తొలిరోజే ?100 కోట్లు రాబట్టే సినిమా!" అని కామెంట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 25న, విజయదశమి కానుకగా "ఓజీ" గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది. విడుదలకు ముందే ఈ స్థాయిలో హైప్ ఉండడం సినీ ఇండస్ట్రీకి ఒక పెద్ద విషయమే. "గెట్ రెడీ%" పవన్ కళ్యాణ్ 'ఓజీ'తో తెరపై మాస్ తుఫాన్‌ను ఎవరూ ఆపలేరు అంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com